ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
4-1-2023 బుధవారం సంపుటి : 28 సంచిక : 335, పేజీలు : 12 వెల : 6.50



8న రాష్ట్రానికి అమిత్‌షా రాక 2లో

27 మందికి ప్రవాస భారతీయ సమ్మాన్ 5లో

# సభలు, ర్యాలీలతో రోడ్డెక్క వద్దు..

## తాజా పరిణామాలతో రాష్ట్రప్రభుత్వం గట్టి ఆంక్షలు

## అత్యవసరమైతే షరతులతో అనుమతి

**విజయవాడ, జనవరి3 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల రీత్యా సీఎం జగన్ ఆదేశాలను అనుసరించి ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో రహదారులపై బహిరంగ సభలు, ర్యాలీలను నిర్వహించకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇకపై జాతీయ, రాష్ట్ర, మున్సిపల్, పంచాయతీరాజ్ రహదారులపైన, మార్జిన్లలో సభలు, ర్యాలీలకు అనుమతించేంది లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అత్యంత అరుదైన సందర్భాల్లో జిల్లా ఎస్పీలు, పోలీసు కమిషనర్లు కచ్చితమైన షరతులతో అనుమతి ఇవ్వొచ్చునని మినహాయించింది. ఈ మేరకు హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 1861 పోలీసు చట్టం ప్రకారం హోం శాఖ ముఖ్య కార్యదర్శి హరీశ్‌కుమార్ గుప్తా పేరిట ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. రోడ్లపై బహిరంగ సభలు, ర్యాలీలతో ప్రజలకు అసౌకర్యం కలిగిస్తుండటంతోపాటు, వాటి నిర్వహణలో లోటు పాట్లు, నిర్వాహకుల నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుంది. దీంతో పోలీసు శాఖ 30 పోలీసు యాక్ట్‌ను అమలు చేస్తూ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో జాతీయ, రాష్ట్ర, మున్సిపల్, పంచాయతీరాజ్, రహదారులు పూర్తిగా ప్రజల రాకపోకలు, సరుకు రవాణా కోసమే ఉపయోగించాలని స్పష్టం చేసింది. గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో ≫2

# అటు పింఛన్లు, ఇటు కార్డులు


రూ.10వేలు పెన్షన్ ఇచ్చే రాష్ట్రం మనదే..

64లక్షల కుటుంబాలకు ఇస్తున్నాం..

పేదల కోసం ఎన్నోరకాల కార్డులు

కుల,మతాలకు అతీతంగా లబ్ధి

## పింఛను కానుక పెంపు వారోత్సవాలలో సిఎం జగన్



మంగళవారం రాజమహేంద్రవరంలో పింఛన్ల చెక్కును పంపిణీ చేస్తున్న ముఖ్యమంత్రి జగన్

**కాకినాడ బ్యూరో, జనవరి 3 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అర్హత ఉన్న పేదవారందరికి ప్రతీనెల ఒకటవ తారీఖున పించన్‌లు అందించడం జరుగుతుందని, ప్రభుత్వం అందించే ఏ పధకానికైనా అర్హత ఒక్కటే ప్రామాణికంగా తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైయస్ఆర్ ఫించన్ కానుక పెంపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఫించన్లు పెంపు వారోత్సవాల ప్రారంభోత్సవంకు మంగళవారం ఉదయం 11.10 గంటలకు రాజమహేంద్రవరం చేరుకున్న సి.ఎం జగన్‌కు జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర మంత్రులు, రాజ్యసభ, పార్లమెంటు సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, జిల్లా స్థాయి అధికారులు, కార్పోరేషన్‌ల చైర్మన్‌లతో కొద్దిసేపు మాట్లాడారు. అనంతరం ఆయన పింఛన్ కానుక పెంపు వారోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ దేవుడి దయతో పేదలకిచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి రాజమండ్రిలో చక్కటి కార్యక్రమానికి శ్రీకారంచుట్టామన్నారు. ఒకటో తారీఖు పింఛన్ ఇచ్చేందుకు వారోత్సవాలు జరుపుకుంటున్నామని అం ≫2



## శాస్త్రీయ విజ్ఞానంలో భారత్ ముందంజ

### టాప్‌టెన్‌లో ఉన్నాం: ప్రధాని

**న్యూఢిల్లీ, జనవరి 3:** విజ్ఞాన శాస్త్రానికి సంబంధించి అత్యుత్తమ దేశాల జాబితాలో భారత దేశం కూడా ఉందని ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. టాప్‌టెన్ దేశాల్లో భారత్‌కూడా ఒకటి అని ప్రధాని అన్నారు. మంగళవారం 108వ ఇండియన్‌సైన్స్‌కాంగ్రెస్‌ను ప్రధాని వర్చువల్ విధానంలోప్రారంబించి ప్రసంగించారు. మహారాష్ట్రలోని సంత్ తెకాదోజీ మహరాజ్ నాగ్‌పూర్ యూనివర్సిటీలో ఈ సదస్సు జరుగుతోంది. ఈ సదస్సులో ప్రధాని వర్చువల్‌గా మాట్లాడుతూ విజ్ఞానశాస్త్రంలో భారత్‌ను ఆత్మనిర్భర్‌గా మార్చాలని పిలుపునిచ్చారు. ప్రయోగశాలలనుంచి వినియోగంలోకి ఫలితాలు వచ్చినపుడే సైన్స్‌ప్రయత్నాలు మంచి ఫలితాలిస్తాయన్నారు. విజ్ఞానశాస్త్రంలో ప్రపంచంలోని టాప్‌పది దేశాల్లో భారత్ ఒకటిగా చేరడం మనకు ఎంతోగర్వకారణం అన్నారు. 21వ శతాబ్దంలో డేటా, టెక్నాలజీలే భారత దేశ విజ్ఞానశాస్త్రాలను కొత్తశిఖరాలకు తీసుకెళ్లగలవన్నారు. సమాజంలో మహిళల భాగస్వామ్యం పెరగడం సైన్స్ పురోగతికి నిదర్శనమని చెప్పారు. స్టార్టప్‌ల విషయంలో ≫2

# చంద్రబాబుపై సుమోటో కేసు పెట్టాలి

## గుంటూరు తొక్కిసలాట ఘటన మానవ ప్రేరేపితమే

## రాష్ట్రంలో ఉనికి కోల్పోతున్న టిడిపి

## గుంటూరు జిజిహెచ్‌లో మంత్రుల ధ్వజం



గుంటూరు జిజిహెచ్‌లో మాట్లాడుతున్న మంత్రులు రజనీ,అంబటి, మేరుగ

**గుంటూరు మెడికల్, జనవరి 3, ప్రభాతవార్త :** 'గుంటూరు సిటీ తొక్కిసలాట' ఘటనలో బాధ్యుడైన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుపై సుమోటోగా కేసు నమోదు చేయాలని రాష్ట్ర మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజని, మెరుగ నాగార్జున సంయుక్తంగా పేర్కొన్నారు. వికాస్‌నగర్‌లో జరిగిన కానుకల పంపిణీ కార్యక్రమంలో గాయపడిన బాధితులను, కుటుంబ సభ్యులను రాష్ట్రమంత్రులు అంబటి రాంబాబు, మేరుగ నాగార్జున, విడుదల రజని పరామర్శించి మృతుల కుటుంబాలకు రూ. 2లక్షలు, గాయపడిన 19మందికి ఒక్కో కుటుంబానికి రూ. 50వేలు వంతున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో గుంటూరులో జరిగిన సంఘటన చూసి దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. అంతకు ముందు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్న పుష్కర ప్రమాదంలో 29మందిని పొట్టపెట్టుకున్నారు. మొన్న కందుకూరులో 9మంది, గుంటూరులో ముగ్గురు ప్రాణాలు గాల్లో కలసిపోయాయి. వరుసగా చంద్రబాబు హాయంలో జరుగుతున్న సంఘటనలు చూసి ఇప్పటికైనా కొన్నేళ్ళపాటు చంద్రన్న విరామం ప్రకటించాలని ఆయన సూచించారు. గుంటూరులో జరిగిన ప్రమాదం కేవలం మానవ ప్రేరేపితమని ఆయన ఆరోపించారు. తగు జాగ్రత్తలు తీసుకొని ఉంటే ఇలాంటి ప్రమాదాలు జరిగి ఉండేవి కాదని ఆయన అన్నారు. రాష్ట్రంలో బహిరంగ సభలు పెట్టి ప్రజలను బలిచేయోద్దని ఆయన కోరారు. మంత్రి మెరుగ నాగార్జున మాట్లాడుతూ గుంటూరులో జరిగిన ఘటనలో చంద్రబాబు పాత్ర లేదని నిరూపిస్తే మంత్రి పదవికి, శాసనసభ్యాత్వానికి, రాజకీయాల నుంచి తప్పుకుంటానన్నారు. మాజీ ముఖ్యమంత్రి సభకు పదివేల మంది వస్తున్నారని అనుమతి తీసుకుంటే సభలో చేసింది ఏమిటి దుప్పట్లు, కందిపప్పులు పంచిపెట్టి పేదప్రజల ప్రాణాలను తీస్తారా అని ఆయన ప్రశ్నించారు. ఇలా ఎంతమందిని పొట్టన పెట్టుకుంటారని ప్రశ్నించారు. పేద ప్రజలు చనిపోవడానికి ప్రేరేపించే విధంగా చంద్రబాబు చేశాడని దీన్ని సుమోటాగా తీసుకొని కేసు నమోదు చేసి అరెస్టుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి విడదల రజని మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కు ప్రచారయావతో ప్రజలను మభ్యపెట్టి సభకు తరలించి ముగ్గురి ప్రాణాలను బలి తీసుకున్నాడని ధ్వజమెత్తారు. గుంటూరులో జరిగిన సభ చంద్రన్న కానుకగా అధికారికంగా ప్రకటించారు. చంద్రబాబు మాత్రం ప్రైవేట్ కార్యక్రమమని ఎలా చెబుతారని ఆమె ప్రశ్నించారు. చంద్రబాబు సభలకు ప్రజలు రావడం లేదన్న నేపంతో కానుకల పేరిట సభలను పెట్టి ప్రజల ప్రాణాలను తీస్తున్నారు.

ప్రజల్లో టిడిపిపై ఉనికి కోల్పోతుందన్నారు. వికాస్‌నగర్‌లో జరిగిన ఘటనపై ముగ్గురు చనిపోగా 19మందికి పైగా గాయపడ్డారన్నారు. గాయపడిన వారికి వైద్యసేవలు అందించే విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదన్నారు. పూర్తిగా వైద్యం అందిన తర్వాత వారిని ఇంటికి పంపిస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, చీఫ్ విప్ దొక్కా మాణిక్య వరప్రసాద్, ఎమ్మెల్యే మద్దాళ గిరిధర్, నగరమేయర్ కావటి మనోహర్ నాయుడు, మార్కెట్‌యార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, డిప్యూటీ మేయర్ సజల, వైసీపీ కేంద్రమండలి సభ్యులు తాడిశెట్టి మురళీమోహన్, జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటగిరి ఇన్‌చార్జిగా

# నేదురుమల్లి రామ్‌కుమార్

## ఎమ్మెల్యే ఆనంకు ఊహించని షాక్

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** గత కొంతకాలంగా పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్న వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డికి అధిష్టానం ఊహించని షాక్ ఇచ్చింది. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఆయన ఉండగానే నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి నియోజకవర్గం సమన్వయకర్తగా నియమించింది. పలుమార్లు ఆనం పార్టీ నిర్ణయాలకు, ప్రభుత్వ పనితీరును విమర్శిస్తూ వస్తున్నారు. దీనితో ఆయనపై చర్యలు ఉంటాయని గత వారం రోజులుగా చర్చ జరుగుతోంది. ఈ తరుణంలో మంగళవారం ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందస్తుకు వెళితే ఇక అందరూ ఇంటికి వెళ్లాల్సిందేనని తీవ్రమైన స్థాయిలో విమర్శ చేశారు. మరోపక్క నిధులు లేక అభివృద్ధి కుంటుపడిందని, ప్రజలకు ఏ విధంగా సమాధానం ఇవ్వాలో అర్థం కావడం లేదని కూడా ఆయన పదేపదే ప్రసంగాలు చేశారు. దీనితో అధిష్టానం ఆయనను తప్పించి వెంకటగిరి నేదురుమల్లి వర్గాన్ని ప్రత్యామ్నాయంగా తయారుచేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. నెల్లూరు జిల్లాలో ఆది నుంచి నేదురుమల్లి, ఆనం వర్గాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది. ఆనం రామనారాయణరెడ్డి వెంకటగిరి నుంచి పోటీ చేసినప్పటి నుంచి ఈ వివాదం మరింత ముదిరింది. ప్రస్తుతం ఆనంను పక్కన పెట్టి వైసీపీ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి సమన్వయకర్తగా నియమించడంతో ఆ వర్గం సంబరాలు చేసుకుంటోంది. తొలి, మలి దశ మంత్రివర్గ ఏర్పాట్లు సందర్భం నుంచి తనకు స్థానం దక్కలేదనే నిరాశతో ఆయన ఉన్నారు. ఈ సందర్భాల్లో ఆనం రామనారాయణరెడ్డి జగన్ ప్రభుత్వంపై పరోక్షంగానో, ప్రత్యక్షంగానో విమర్శలకు దిగుతున్నారు. అసెంబ్లీ సమావేశాల్లోను ఆయన ఒకింత అధికార పార్టీ సభ్యుల్లో ఆశ్చర్యం కలిగించే రీతిలో మాట్లాడిన సందర్భాలున్నాయి. ఈ మధ్య కాలంలో ఆయన బాలాయపల్లి మండల కేంద్రంలో వైఎస్సార్ పింఛను కానుకను ప్రారంభించారు. ఈ సందర్భంలో ఆయన ఉన్నట్లు ఉండి గ్రామ సచివాలయ వ్యవస్థపై విరుచుకుని పడ్డట్లుగా మాట్లాడారు. సచివాలయాలకు భవనాలు లేవు, గ్రామ వాలంటీర్లకు జీతాలు రావు, వారు కూర్చోడానికి భవనాలు లేవంటూ మండిపడ్డారు. వాళ్ళు ఎక్కడ కూర్చొని పనిచేయాలో తెలియడం లేదంటూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసారు. ఇవి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారాయి. అద్దె భవనాల్లోనో, పాడుబడ్డ పాఠశాలల్లోనో, అంగన్‌వాడీ కేంద్రాల్లోను సచివాలయాలు పెట్టుకుంటున్నారన్నారు. వీటికి నిధులు మంజూరు చేసినా భవనాలు పూర్తి కావడం లేదంటూ ఆరోపించారు. సచివాలయాలు దుస్థితి వర్షం పడితే కురుస్తున్నాయన్నారు. కంప్యూటర్లు, ఇతర రికార్డులు తడిచిపోతున్నాయని విమర్శలు చేసారు. భవనాలు ఉంటేనే సచివాలయ ఉద్యోగులు ప్రజలకు సేవలు అందించగలుగుతారని ఆయన వ్యాఖ్యానించారు. మౌలిక వసతులు లేనిదే ఏ అధికారి పనిచేయలేడు. ఉన్నత చదువులు చదివి దిక్కులేక ఉద్యోగులు రావడంలేదు. వారి చదువుకున్న చదువులకు ప్రైవేటు రంగంలో ఎక్కువ జీతాలు వస్తాయంటూ తీవ్రంగా ≫2



## 31 నుంచి పార్లమెంటు

### ఫిబ్రవరి 1నే కేంద్ర బడ్జెట్

**న్యూఢిల్లీ, జనవరి 3:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31 నుంచి ప్రారంభమవుతాయని కేంద్ర ప్రభుత్వవర్గాలు తెలిపాయి. తొలిరోజు పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో జరిగే సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభలను ఉద్దేశించి ప్రారంభోపాన్యాసం చేస్తారు. ఆ తర్వాత పార్లమెంట్‌లో ఆర్థిక సర్వేను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతుంది. ఫిబ్రవరి 1న ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ 2022..23 వార్షిక బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెడ్తారు. బడ్జెట్ సమావేశాలు రెండు విడతలుగా జరగనున్నాయి. తొలి విడత సమావేశాలు జనవరి 31 నుంచి ప్రారంభమై ఫిబ్రవరి 10న ముగియనున్నాయి. ఆ తర్వాత కొన్ని రోజుల విరామం అనంతరం రెండో విడత సమావేశాలు మార్చి 6 నుంచి ప్రారంభమై ఏప్రిల్ 6న ముగియనున్నాయి.

మొదటి విడత సమావేశాల్లో రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంతోపాటు బడ్జెట్‌పైన ఉభయసభల్లోనూ చర్చ జరుగుతుంది. రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ప్రధాని మోడీ, బడ్జెట్‌పై జరిగిన చర్చకు ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ సమాధానమిస్తారు. రెండో విడత సమావేశాల్లో వివిధ మంత్రిత్వశాఖలకు కేటాయించిన పద్దులపై చర్చ జరుగు ≫2



పోలవరంపై తెలంగాణ అభ్యంతరాలు, సమస్యలు

# పరిష్కారమైనట్లే

## గోదావరి నదీ యాజమాన్యబోర్డు సమావేశం

## అనంతరం మీడియాతో ఎపి ఇఎన్‌సి నారాయణరెడ్డి

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** గోదావరిలో నీటి లభ్యత, రాష్ట్రాల వాటాల విషయంలో గోదావరి నదీ యాజమాన్యబోర్డు సమావేశంలో ఏపీ తరుపున స్పష్టమైన వాదన విన్పించామని రాష్ట్ర ఈఎన్‌సీ నారాయణ రెడ్డి తెలిపారు. పోలవరంపై తెలంగాణా అభ్యంతరాలు, సమస్యలు పరిష్కారం అయినట్లేనన్నారు. గోదావరి నదీ యాజమాన్యబోర్డు సమావేశంలో హైదారాబాద్‌లో మంగళవారం జరిగింది. గోదావరిలో నీటి లభ్యత, రాష్ట్రాలకు రావాల్సిన జలాల వాట తదితరంశాలపై ఈ సమావేశంలో ఏపీ గట్టి వాదన చేసింది. తెలంగాణా ప్రాజెక్టులపై అభ్యంతరాలు ఉన్నా పట్టించుకోవడం లేదని అధికారులు సమావేశంలో బోర్డు దృష్టికి తీసుకుని వచ్చారు. వివిధ పథకాల విషయంలో తెలంగాణా అనుసరిస్తున్న విధానాలప అభ్యంతరం వ్యక్తం చేసారు. దీంతో నీటి లభ్యతపై కేంద్ర జలసంఘంతో శాస్త్రీయ అధ్యయనం చేయించాలని గోదావరి నదీ యాజమాన్యబోర్డు నిర్ణయించింది. ఈ విషయాలను ఏపీ రాష్ట్ర ఈఎన్‌సీ నారాయణ రెడ్డి మీడియాకు వివరిస్తూ తెలంగాణాలో నీటి లభ్యత ఉండగా గూడెంలో అదనపు ఎత్తిపోతల పథకం ఎందుకని సమావేశంలో అడిగామని తెలిపారు టెలిమెట్రీ ఐదు చోట్లే ఏర్పాటు చేయాలని తెలరగాణా వాధించిందని అయితే మనం ఎక్కువ చోట్లే ఏర్పాటు చేయాలని తాము కోరామని వివరించారు.

పోలవరంపై చర్చకు గోదావరి బోర్డు సరైన వేదిక కాదని చెప్పామని ఆయన వెల్లడించారు. పోలవరంపై తెలంగాణా అభ్యంతరాలను ఇప్పటికే చర్చించామన్నారు.

## ఎన్నారై ఉయ్యూరు శ్రీనివాస్

# రిమాండ్ తిరస్కరణ

## అరెస్టు చేసిన కొద్దిసేపటికే విడుదల



విడుదల అనంతరం మీడియాతో మాట్లాడుతున్న శ్రీనివాస్

**గుంటూరు లీగల్, జనవరి 3, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీపై అభిమానంతో అమెరికా నుండి వచ్చి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన సభానంతరం జరిగిన ఉచిత కానుకల పంపిణీలో అపశృతి చోటుచేసుకున్న అంశంపై అరెస్టయిన ఎన్నారై ఉయ్యూరు శ్రీనివాస్ రిమాండ్‌ను తిరస్కరిస్తూ గుంటూరు మొబైల్ కోర్టు ఇన్‌చార్జ్ న్యాయమూర్తి, ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి స్పందన సోమవారం అర్ధరాత్రి ఆదేశించారు. ఉయ్యూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనతా వస్త్రాలు, చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటలో స్థానిక ఏటి ఆగ్రహారం 4వలైనుకు చెందిన గోపిదేశి రమాదేవి(50), నగరంపాలానికి చెందిన సయ్యద్ అతీఫా(45), మారుతీనగర్ 3వలైనుకు చెందిన షేక్ బీబీజాన్(50)మృతిచెందిన విషయం విదితమే. ఈనేపథ్యంలో విజయవాడలోని ఓ హోటల్లో బస చేసిన ఉయ్యూరు శ్రీనివాస్‌ను గుంటూరు సిసిఎస్ పోలీసులు నాటకీయ పరిణామాల నేపథ్యంలో అదుపు లోకి తీసుకొని నల్లపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో అరెస్టు చూపారు. తొక్కిసలాటలో మృతి చెందిన గోపిదేశి రమాదేవి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 304ఏ,34 తదితర సెక్షన్ల క్రింద అరెస్టు చూపి సోమవారం అర్ధరాత్రి సమయంలో శ్యామలానగర్‌లోని న్యాయమూర్తి స్పందన ≫2

## చిన్నదేశాలను హడలెత్తిస్తున్న మహమ్మారి కరోనా 5లో



బుద్ధగయలో మంగళవారం విజ్ఞాన కేంద్రానికి శంకుస్థాపన చేస్తున్న దలైలామా, కేంద్రమంత్రి కిరణ్ రిజిజు తదితరులు

# వెంకటగిరి ఇన్‌చార్జిగా నేదురుమల్లి రామ్‌కుమార్

ఆనం మాట్లాడారు. ఆయన నియోజకవర్గంలో కేంద్ర నిధులతో రోడ్లు వేస్తున్నామంటునే రహదారుల దుస్థితిపైన విరుచుకుని పడ్డారు. ఆనం వ్యాఖ్యలపై సీఎం జగన్ తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఆనం విషయంలో ఎప్పటికప్పుడు సర్దుకు పోతున్నా, పలు విషయాల్లో ఆయనకు ప్రాధాన్యతను ఇస్తున్నా పబ్లిక్‌లో ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరిగా లేదని వ్యాఖ్యానించడం ఆక్షేపణీయమని సీఎం జగన్ వ్యాఖ్యానించినట్లు వైఎస్సార్ కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. అనేకాంశాల్లో ఆయన పెద్దరికానికి సీఎం జగన్ గౌరవమిచ్చినా అది దక్కించుకోవడం లేదని పార్టీ సీనియర్ నాయకులు అభిప్రాయపడినట్లు సమాచారం. వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సైతం ఆనం వైఖరిని ఖండించారు. అన్ని తెలిసిన ఆనం అలా మాట్లాడటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఈ పరిణామాల మధ్య ఆనంను అధిష్టానం తొలుత పిలిపించి మాట్లాడాలని భావించింది. అయితే తరువాత ఆ ప్రతిపాదనను విరమించుకున్నట్లు సమాచారం. ఆనం విమర్శల విషయంలో సీఎం జగన్ తీవ్ర చర్యలు తీసుకోవాలనే ఆలోచనతో ఉన్నారనే ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే నేదురుమల్లి వర్గీయులు వెంకటగిరిలో సంబరాలు చేసుకుంటున్నట్లు సమాచారం. మరో పక్క ఆనం తన వ్యాఖ్యలపై సీఎం జగన్‌కు వివరణ ఇచ్చే దిశలో ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. కాగా రాజకీయ ఎత్తుగడల్లో తనకంటూ ప్రత్యేకతను సాధించుకుంటూ వచ్చిన ఆనం వర్గం ఈ సమస్యను ఏవిధంగా ఎదుర్కొంటుందన్న చర్చ జరుగుతోంది. ఈ పరిమాణాలు ముందు నుంచే గ్రహించి మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి ప్రభుత్వ, పార్టీ వైఖరిపై ధ్వజమెత్తుతూ వచ్చారు. ఆయన వేరే పార్టీలో చేరతారు అన్న ప్రచారం కూడా జరుగుతోంది. నెల్లూరు జిల్లాలో ప్రత్యేక వ్యూహంతో కొనసాగే ఆనం వర్గం తీసుకునే నిర్ణయం గురించి అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు,

# రిమాండ్ తిరస్కరణ

ఇంటివద్ద హాజరు పరిచారు.

ఎన్నారై శ్రీనివాస్ ఉచిత వస్తువుల పంపిణీలో తీవ్రమైన నిర్లక్ష్యంగా వ్యవహరించారని ముగ్గురు వ్యక్తులు చనిపోయేందుకు ఆయన కారణం అయ్యారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. ఉయ్యూరు శ్రీనివాస్ తరుపున హైకోర్టు న్యాయవాది కె.ఎం.కృష్ణారెడ్డి, గుంటూరుకు చెందిన సీనియర్ న్యాయవాది దొడ్డాల కోటేశ్వ రరావు తమ వాదనలు వినిపిస్తూ మాతృభూమికి సేవ చేసే లక్ష్యంతో పేదలకు నిత్యావసరాలు, తదితర వినియోగ వస్తువులు పంపిణీ చేసేందుకు శ్రీనివాస్ సిద్ధపడ్డారని, అందుకుగాను తన సొంత డబ్బులను వినియోగించారని, ఇందులో శ్రీనివాస్‌కు ఎటువంటి స్వార్థం లేదని తెలిపారు. ఇందుకు సంబంధించి పోలీసుల నుండి అనుమతి కూడా తీసుకున్నారని, వారు సూచించిన అన్నీ ఏర్పాట్లు చేసినప్పటికీ మహిళలు చొచ్చుకు రావడంతో దుర్ఘటన జరిగిందని న్యాయమూర్తికి వివరించారు. పోలీసు బందోబస్తు కూడా ఉన్నటు వంటి ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌కు దురుద్దేశ్యాలను ఆపాదిస్తున్నారని కేవలం రాజకీయ నాయకులు ఒత్తిడితో హత్యానేరం మోపినట్లుగా న్యాయ వాదులు వివరించారు. ఇటువంటి కేసుల ద్వారా ఇకపై సమాజ సేవ చేసేందుకు ఏ వ్యక్తి ముందుకు రారని శ్రీనివాస్ రిమాండ్‌ను తిరస్కరించాలని న్యాయవాదులు కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం కేసుకు సంబంధం లేని సెక్షన్‌పై న్యాయమూర్తి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను వివరణ కోరారు. వివరణపై సంతృప్తి చెందని న్యాయమూర్తి స్పందన శ్రీనివాస్ రిమాండ్‌ను తిరస్కరిస్తూ, రూ.25వేలు సొంత పూచీకత్తుపై విడుదల చేస్తూ ఆదేశించారు.

# అటు పింఛన్లు, ఇటు కార్డులు

దులో భాగంగా అభాగ్యులకు, అనాధలకు, అవ్వతాతలకు, వికలాంగులకు, వితంతువులకు అర్హత ఉన్న ప్రతీపేదవాడికి అండగా ఉండేందుకు ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు. పాదయాత్ర సమయంలో పింఛన్‌ను దఫ దఫాలుగా పెంచుకుంటు పోతామన్నా మాటకు కట్టుబడి ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లును రూ.2500ల నుండి రూ.2750 లకు పెంచి ఇస్తున్నామన్నారు. అదే విధంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా పెన్సన్ సొమ్ము రూ.2750 నుంచి రూ.10000 వరకు ఇస్తున్న రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమేనన్నారు. అలాగే అవ్వతాతలకు పింఛన్లు పెంచడమే కాకుండా గత జూలై నెల నుండి నవంబరు వరకు అర్హులైన వారందరికీ కొత్తగా కార్డులిచ్చే కార్యక్రమం చేపట్టామన్నారు. పేదవారికి బియ్యం కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు కోసం అర్హత కల్గి మిగిలినవారికి మంచి చేసేందుకు ఆయా కార్డులను అందించడం జరుగుతుందన్నారు. ఏడాదికి రెండుసార్లు జూలై, డిసెంబరు మాసాలలో కార్డుల పంపిణి వాలంటీర్ల ద్వారా అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఇచ్చే 44,543 బియ్యం కార్డులు ఇస్తున్నామని వాటితో కలిపి రేషన్ కార్డులు 1,45,88,539 చేరాయని, ఆరోగ్యశ్రీ కార్డులు కొత్తగా 14,401 ఇస్తుండగా రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ ద్వారా సేవలు పొందే వారు సంఖ్య 1,41,48,248కు చేరిందన్నారు. అదే విధంగా పేద అక్కాచెల్లెమ్మలకు 14,531 ఇళ్ళ పట్టాలు కొత్తగా మంజూరు జరిగిందని దీంతో రాష్ట్రంలో 30,29,171 ఇళ్ళ పట్టాలు పొందారన్నారు. ప్రజలందరికి మేలు చేస్తూ, సేవ చేసే అవకాశం రావడం, దేవుని దయ, అందరి చల్లని ఆశీస్సులు వల్లే సాధ్యమైందని ఇంతటి గొప్ప భాగ్యాన్ని ఇచ్చినందుకు అందరికీ ఋణపడి ఉంటానన్నారు. గత ప్రభుత్వ పాలనలో పింఛన్ రూ.1000 లు పింఛన్లు తీసుకునేవారు కేవలం 39 లక్షలు మంది కాగా నేడు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 64 లక్షల మంది నిరుపేదలు పింఛన్‌లు అందుకుంటున్నారన్నారు. గతంలో రూ.1000లు మాత్రమే ఇవ్వగా నేడు రూ.2,750 లు ఇస్తున్నామని గతానికి ప్రస్తుతానికి తేడాను గమనించాలన్నారు. అవ్వతాతల పెంచన్లు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రూ. 21,180 కోట్లు ఇస్తుండగా మూడున్నర ఏళ్ళలో రూ.62 వేల కోట్లు ప్రతీ పేదవాడికి అందించిదన్నారు. టిడిపి పాలనలా కాకుండా కులం, మతం, వర్గం చూడకుండా అర్హత ఉన్నవారు ఏపార్టీకి చెందినవారైనా, వైకాపాకు ఓటు వేసిన వేయకపోయినా వాలంటీరుతో పింఛన్‌ను ఇంటికి పంపించి ఇస్తున్నామన్నారు. పింఛన్లు విషయంలో అవినీతి అక్రమాలు, లంచాలు, వివక్ష లేకుండా అర్హత ఉంటే ప్రతీ ఒక్కరికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజాదరణ పొందుతున్న వైసిపి ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ఒర్వలేక విమర్శలు చేస్తున్నాయని, మంచి పాలన అందిస్తున్న ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వాటిని నమ్మొద్దని, ప్రతిపక్షాల మోసాలను గమనించాలన్నారు. పింఛన్లు వారోత్సవాల కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమా ఆటో గ్రఫీ, సమాచార పౌర సంబందాల శాఖా మంత్రివర్యులు, జిల్లా ఇంచార్జ్ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణా, రాష్ట్ర హోంశాఖా మంత్రి తానేటి వనీతా, రహదారులు భవనాల శాఖామంత్రి దాడిశెట్టి రాజా, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోసు, కాకినాడ యంపి వంగా గీతీ, యంపి మార్గాని భరత్ రామ్, యంపి చింతా అనురాధ, జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, కార్పోరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు సనీనటుడు ఆలీ, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ, శాసన మండలి చైర్మన్ మోసేన్‌రాజు, జిల్లా కలెక్టర్ క.మాధవిలత, ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, యన్. సూర్యానారయణరెడ్డి, యన్ ధనలక్ష్మీ, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, కురసాల కన్నబాబు, కె.చిట్టిబాబు, ఆర్.వరప్రసాద్‌రావు, పెండెం దొరబాబు కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గుంటూరులో సోమవారం అర్థరాత్రి శ్రీనివాస్‌ను న్యాయమూర్తి ఎదుట హాజరు పరుస్తున్న పోలీసులు



మంగళవారం ఘజియాబాద్‌లో భారత్ జోడో యాత్రలో రాహుల్‌తోపాటు పాల్గొన్న ప్రియాంక తదితరులు

# సభలు,ర్యాలీలతో రోడ్డెక్క వద్దు..

సభల నిర్వహణకు ప్రత్యామ్నాయ ప్రదేశాలను ఎంపిక చేయాలని ప్రభుత్వం జిల్లాల ఉన్నతాధికారులకు సూచించింది. రహదారులకు దూరంగా, సాధారణ ప్రజలకు ఇబ్బంది కలుగకుండా సరైన ప్రదేశాలను ఎంపిక చేయాలని పేర్కొంది. వివిధ పార్టీలు, ఇతర సంస్థల సభలను ఎంపిక చేసిన ప్రదేశాల్లో నిర్వహించుకోవచ్చనని చెప్పింది. ఒక వేళ అత్యంత అరుదైన సందర్భాల్లో జిల్లా ఎస్పీలు, పోలీసు కమీషనర్లు సంతృప్తి చెందితే షరతులతో సభలు, ర్యాలీలకు అనుమతినివొచ్చనని ఉత్తర్వుల్లో ఉంది. అయితే నిర్వాహకులు ముందుగా లిఖిత పూర్వకంగా అనుమతిని తీసుకోవాల్సి ఉంటుంది. సభను ఏ ఉద్దేశంతో నిర్వహిస్తున్నారు. ఏ సమయం నుంచి ఏ సమయం వరకు నిర్వహిస్తారు, కచ్చితమైన రూట్ మ్యాప్, హాజరయ్యేవారి సంఖ్య, సక్రమ నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. వాటిపై జిల్లా ఎస్పీ, పోలీసు కమిషనర్ సంతృప్తి చెందితే నిర్వాహకులు పేరిట షరతులతో అనుమతినిస్తారు. సభ, ర్యాలీ నిర్వహణలో షరతులను ఉల్లంఘిస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. ఇటీవల కందుకూరులో ఓ రాజకీయ పార్టీ నిర్వహించిన సభలోను, గుంటూరులో చీరల పంపిణీ నేపథ్యంగా అదే పార్టీ నిర్వహించిన కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించిన విషయం విదితమే.

# 31 నుంచి పార్లమెంటు

తుంది. దాంతోపాటు ద్రవ్య బిల్లును కూడా రెండో విడత సమావేశాల్లోనే ప్రవేశపెడ్తారు. త్వరలో పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నిర్వహిస్తున్న ఈ సమావేశాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య వాడి, వేడిగా చర్చలు సాగనున్నట్లు భావిస్తున్నారు.

# 8న కేంద్ర మంత్రి అమిత్‌షా

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర మంత్రి అమిత్‌షా ఏపీ పర్యటన ఖరారైంది. ఈ నెల8న ఆయన కర్నూలు, అనంతపురం జిల్లాలో పర్యటిస్తారు. మొత్తం రెండు జిల్లాలో ఆయన అయిదుగు కార్యక్రమాల్లో పాల్గొంటారు. 8వ తేది ఉదయం 11.15 గంటలకు కర్నూలులో బహిరంగ సభకు హాజరవుతారు. మధ్యాహ్నం 1:30గంటలకు పార్టీ కార్యకర్తలతో కేంద్రమంత్రి సమావేశం అవుతారు. సాయంత్రం పుట్టపర్తిలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. సాయంత్రం 4.30గంటలకు శ్రీ సత్యసాయిబాబా ఆశ్రమాన్ని సందర్శిస్తారు. ఆపై సాయంత్రం 5గంటలకు పుటపర్తిలో కార్యకర్తలతో కేంద్రమంత్రి అమిత్‌షా సమావేశం అవుతారు.

# భారత్ ముందంజ

ప్రపంచంలోనే తొలి మూడు దేశాల్లో భారత్ ఒకటని మోడీ చెప్పారు. గ్లోబల్ ఇన్నొవేషన్ ఇండెక్స్‌లో భారత్ 201లో 81వ స్థానంలో ఉంటే 2022లో 40వ స్థానానికి ఎగబాకిందని చెప్పారు. నూతన ఆవిష్కరణలతో శాస్త్రసాంకేతిక రంగాన్ని మరింతబలోపేతం చేయాలని శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు. 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన అంశాన్ని ప్రధాని మోడీ ఈ సందర్భంగా తన ప్రసంగంలో ప్రస్తావించారు.

## వారం - వర్జ్యం

**4-1-2023 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి పూర్వాషాఢ

త్రయోదశి రా.11-41; రోహిణి రా.07-14

వర్జ్యం ఉ.10-45 ల 12-26

తిరిగి వర్జ్యం రా.01-16 ల 02-59

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## SINGAM KUIL GREEN TUESDAY

DrawDate on:03/01/23

DAY - SINGAM SERIES Dr No:168
1st Prize Rs.100000/- 858794
2nd Prize Rs.7000/- 91004
3rd Prize Rs.3500/-
02059 06567 15697 17640 18704
28626 35713 41313 60124 83852
4th Prize Rs.200/-
2427 2842 3381 4123 4651 5120 5475
7881 9031 9914
5th Prize Rs.100/-
0299 0874 3843 4648 6015 6165 7491
7581 7591 9670
6th Prize Rs.50/-
0079 1570 3234 4457 6040 7798 9301
0343 1763 3256 4578 6233 8003 9488
0357 1914 3479 4706 6693 8054 9578
0436 1995 3775 4865 6791 8115 9581
0449 2007 3893 4948 6888 8143 9653
0454 2033 3924 5023 6980 8273 9721
0519 2131 3967 5067 7012 8318 9741
0553 2262 4003 5154 7112 8409 9943
0715 2440 4031 5214 7127 8410 9968
0799 2492 4139 5422 7131 8523 9978
0871 2557 4209 5500 7216 8905
1012 2677 4236 5667 7259 9138
1157 2752 4272 5766 7319 9198
1432 2989 4309 5963 7516 9233
1494 3120 4319 5987 7638 9295

DAY - KUIL SERIES Dr No:168
1st Prize Rs.100000/- 983247
2nd Prize Rs.7000/- 16427
3rd Prize Rs.3500/-
03869 29078 48510 50474 50590
54879 68560 75592 77512 88079
4th Prize Rs.200/-
0950 1379 1781 2222 2741 3552 5147
5503 6756 9526
5th Prize Rs.100/-
0381 0570 1663 2855 3944 4142 4880
5249 6485 6582
6th Prize Rs.50/-
0141 1695 3391 4302 5647 7024 8579
0305 2196 3413 4409 5701 7066 8600
0312 2250 3587 4450 5743 7275 8604
0336 2286 3595 4638 6043 7682 8612
0382 2356 3599 4965 6166 7702 8944
0629 2549 3645 4995 6220 7779 9030
0740 2708 3651 5111 6259 7780 9183
0768 2757 3697 5117 6339 7944 9389
0892 2808 3715 5243 6382 7997 9447
0927 2834 3853 5422 6489 8025 9896
0988 3006 3876 5466 6754 8115
1199 3021 3881 5475 6776 8337
1214 3064 3930 5480 6820 8389
1483 3096 4197 5500 6868 8546
1520 3376 4247 5531 6961 8550

## ROSA DEER SUPER TUESDAY

DrawDate on:03/01/23

DAY - ROSA SERIES Dr No:168
1st Prize Rs.100000/- 612315
2nd Prize Rs.7000/- 64712
3rd Prize Rs.3500/-
04570 09332 29635 37615 50267
59632 64483 77245 92771 95796
4th Prize Rs.200/-
0869 2244 4170 4926 4974 5971 6343
6758 7080 8372
5th Prize Rs.100/-
0201 0445 0467 1220 2998 6481 7014
7643 8598 8723
6th Prize Rs.50/-
0016 2087 3270 4614 6011 7481 9054
0017 2176 3306 4617 6083 7596 9196
0078 2188 3517 4695 6096 7605 9329
0144 2289 3537 4699 6161 7734 9370
0300 2493 3605 4722 6163 7885 9703
0439 2585 3730 4867 6183 7907 9715
0468 2622 3775 4922 6615 8182 9783
0478 2702 3870 4995 6675 8186 9824
0594 2716 3907 5040 6818 8198 9868
0705 2873 3951 5298 6843 8436 9996
0785 2990 4125 5501 6855 8547
1013 3050 4262 5614 7006 8606
1554 3093 4360 5639 7036 8890
1619 3130 4515 5899 7224 8919
1864 3140 4525 5997 7377 8982

DAY - DEER SERIES Dr No:168
1st Prize Rs.100000/- 975729
2nd Prize Rs.7000/- 28879
3rd Prize Rs.3500/-
04330 06615 29916 32018 33271
44855 45221 63792 83941 92180
4th Prize Rs.200/-
0800 1791 2898 2931 5250 6068 6476
9385 9484 9959
5th Prize Rs.100/-
1147 2900 4503 4931 5608 5964 6516
7070 7379 7694
6th Prize Rs.50/-
0134 1613 2895 4910 6277 7748 9063
0174 1623 2896 5017 6486 7791 9152
0197 1649 3250 5156 6590 7875 9188
0233 1664 3257 5160 6667 7909 9355
0399 1891 3298 5383 6862 8116 9444
0442 1963 3337 5445 6914 8320 9469
0573 2024 3416 5518 7014 8428 9509
0593 2150 3463 5676 7116 8611 9585
0676 2188 3484 5717 7224 8619 9823
0912 2336 3561 5727 7359 8634 9899
0918 2412 3934 5736 7362 8713
1002 2414 4088 5788 7525 8857
1513 2432 4458 5789 7596 8860
1519 2782 4534 5978 7655 8981
1577 2876 4695 6081 7727 9002

## THANGAM VAIRAM CHANCE TUESDAY

DrawDate on:03/01/23

DAY - THANGAM SERIES Dr No:168
1st Prize Rs.100000/- 226242
2nd Prize Rs.7000/- 95117
3rd Prize Rs.3500/-
17782 19175 25590 28777 30998
32272 49962 77331 90128 98167
4th Prize Rs.200/-
2029 2621 3006 4048 5110 5175 5203
8198 9096 9880
5th Prize Rs.100/-
0068 1113 1670 3305 3990 5527 6269
6507 6990 8840
6th Prize Rs.50/-
0034 1730 2693 3957 5279 7513 9119
0112 1825 2816 4135 5392 7637 9136
0231 1844 2829 4140 5467 7662 9199
0288 1951 2839 4168 5492 7706 9244
0333 1990 2901 4207 5543 7768 9373
0361 2075 3294 4330 5643 8267 9530
0394 2134 3373 4432 6020 8337 9601
0419 2417 3437 4437 6224 8400 9756
0484 2459 3467 4616 6309 8442 9793
0636 2502 3477 4867 6322 8693 9924
0738 2542 3568 4955 6560 8722
0778 2566 3572 4965 6799 8733
0912 2591 3599 5017 7079 8785
1008 2619 3809 5120 7248 8876
1058 2631 3883 5191 7482 8977

DAY - VAIRAM SERIES Dr No:27
1st Prize Rs.50000/- 664738
2nd Prize Rs.7000/- 14135
3rd Prize Rs.3500/-
01162 01742 20882 30560 37533
45926 63608 65656 74713 78451
4th Prize Rs.200/-
0813 1383 1788 2453 3389 6133 6216
6717 7404 7557
5th Prize Rs.100/-
0707 1609 1985 2815 4786 6496 6854
8286 8709 9837
6th Prize Rs.50/-
0036 1502 3051 4526 5425 6892 8343
0093 1894 3107 4541 5528 7013 8353
0212 1920 3493 4708 5574 7048 8422
0320 1935 3518 4778 5827 7181 8511
0346 2123 3563 4825 5875 7261 9056
0385 2147 3584 4925 6001 7604 9252
0573 2157 3611 4961 6006 7644 9304
0574 2160 3658 4999 6101 7662 9377
0724 2202 3697 5033 6248 7716 9619
0725 2387 3798 5058 6269 7766 9875
0832 2395 3837 5128 6288 7914
0965 2413 3914 5185 6356 7994
1018 2525 4068 5301 6592 8063
1086 2728 4203 5337 6594 8121
1164 3009 4496 5406 6755 8306

## NALLANERAM MANI CHANCE TUESDAY

DrawDate on:03/01/23

DAY - NALLANERAM SERIES Dr No:168
1st Prize Rs.50000/- 512306
2nd Prize Rs.7000/- 45653
3rd Prize Rs.3500/-
04819 18426 28612 30216 57802
59159 62529 67227 70442 95790
4th Prize Rs.200/-
3793 4732 5098 5170 5329 6004 6166
8105 8193 8963
5th Prize Rs.100/-
1141 1673 2301 5417 5735 6581 6803
7314 8091 9778
6th Prize Rs.50/-
0061 1881 3388 5007 6303 7703 9099
0302 1899 3454 5014 6339 7777 9185
0422 1904 3687 5160 6389 7884 9218
0630 2021 3756 5182 6628 7929 9300
0644 2038 3910 5202 6646 8110 9328
0663 2064 3932 5303 6649 8127 9427
0702 2102 4063 5348 6714 8207 9539
0819 2220 4064 5433 7014 8260 9672
0926 2229 4072 5483 7085 8265 9804
1044 2544 4210 5879 7140 8365 9875
1231 2645 4313 5969 7244 8517
1247 2834 4430 6030 7306 8546
1422 3177 4551 6035 7439 8589
1486 3298 4650 6174 7471 8624
1551 3380 4943 6236 7550 8645

DAY - MANI SERIES Dr No:27
1st Prize Rs.50000/- 299557
2nd Prize Rs.7000/- 65221
3rd Prize Rs.3500/-
15107 19089 30094 50403 50484
61269 74484 80542 82703 99533
4th Prize Rs.200/-
0685 1786 2552 5895 6227 6451 6862
7914 8003 8828
5th Prize Rs.100/-
0016 2152 2502 3134 5967 6429 6494
7031 7245 7392
6th Prize Rs.50/-
0163 1297 3409 4520 6306 7770 8838
0203 1425 3675 4692 6327 7983 8941
0375 1623 3746 4954 6554 8216 9035
0420 1893 3803 5009 6577 8406 9188
0559 2150 3829 5023 6638 8446 9493
0740 2249 3893 5089 6720 8595 9501
0743 2303 3909 5208 6748 8597 9503
0773 2400 3921 5451 6899 8616 9648
0787 2434 4013 5525 6915 8692 9698
0922 2457 4070 5528 6964 8699 9725
0984 2603 4249 5564 7022 8727
0995 2701 4366 5615 7236 8742
1077 2826 4402 5683 7265 8786
1178 3249 4415 5882 7371 8813
1239 3317 4463 5989 7495 8826

## KUMARAN VISHNU MOON TUESDAY

DrawDate on:03/01/23

DAY - KUMARAN SERIES Dr No:168
1st Prize Rs.50000/- 939604
2nd Prize Rs.7000/- 33396
3rd Prize Rs.3500/-
03710 05326 17580 27545 42079
49309 59607 64040 80622 82058
4th Prize Rs.200/-
0368 1349 4380 6021 7826 8803 9107
9287 9524 9770
5th Prize Rs.100/-
0771 1289 1844 2890 4409 7316 8521
8674 9334 9565
6th Prize Rs.50/-
0001 1572 3081 4473 6010 7866 9206
0161 1630 3368 4512 6186 7923 9456
0203 1703 3386 4562 6298 7988 9529
0315 1726 3393 4566 6369 8056 9548
0543 1823 3575 4683 6449 8157 9634
0815 1863 3691 4734 6507 8189 9648
0886 1866 3699 4748 6552 8415 9897
1017 2080 3784 4782 6562 8488 9914
1033 2259 3794 4801 6724 8649 9923
1157 2374 3937 4883 6780 8771 9953
1206 2436 4137 4892 6980 8798
1212 2637 4153 4951 7555 8813
1297 2753 4211 5102 7589 8814
1365 2883 4254 5338 7753 8821
1535 3019 4402 5680 7766 9112

DAY - VISHNU SERIES Dr No:168
1st Prize Rs.50000/- 756930
2nd Prize Rs.7000/- 43268
3rd Prize Rs.3500/-
18504 20381 22392 28324 30889
44525 65523 76929 80107 82448
4th Prize Rs.200/-
0426 0582 2493 2610 3204 3396 4624
5517 8497 9701
5th Prize Rs.100/-
0999 3149 4229 5246 6862 9019 9159
9309 9994 9995
6th Prize Rs.50/-
0053 1679 3189 4196 5697 7513 8925
0144 1794 3235 4226 5713 7684 8966
0361 1843 3309 4261 5930 7687 9067
0409 1874 3319 4517 5964 7897 9123
0427 2015 3328 4753 5988 7927 9210
0629 2187 3333 4781 5999 8009 9476
0815 2199 3352 4927 6053 8226 9522
0847 2267 3415 4969 6170 8292 9534
0912 2424 3659 5011 6199 8305 9575
0955 2548 3700 5111 6352 8346 9796
0961 2576 3979 5512 6421 8431
1076 2629 4092 5627 6649 8463
1543 2801 4137 5639 6924 8530
1547 2823 4143 5653 6991 8700
1596 3181 4160 5654 7004 8878

## SWARNALAXMI LION CORAL TUESDAY

DrawDate on:03/01/23

SWARNALAXMI SERIES Dr No:168
1st Prize Rs.50000/- 532348
2nd Prize Rs.7000/- 76116
3rd Prize Rs.3500/-
19370 21213 32126 43748 54525
54848 65396 76902 87214 98413
4th Prize Rs.200/-
0962 1066 1483 1791 4567 7633 8460
8482 8735 9314
5th Prize Rs.100/-
1161 1450 1494 1773 4021 4056 4163
4434 5792 7934
6th Prize Rs.50/-
0071 1868 3266 4361 6151 7793 9303
0414 1897 3304 4396 6165 7979 9346
0573 1946 3363 4497 6529 8027 9409
0943 1998 3405 4692 6671 8033 9446
1003 2001 3552 4714 6693 8120 9449
1013 2093 3661 4807 6699 8372 9460
1148 2099 3738 5033 6802 8379 9539
1325 2131 3751 5183 6963 8525 9581
1368 2166 3811 5348 7062 8571 9667
1432 2333 3957 5362 7105 8615 9950
1717 2414 3975 5381 7113 8977
1737 2427 3995 5414 7205 8978
1777 2944 4031 5655 7296 8979
1803 3028 4162 5742 7526 9109
1832 3198 4319 6138 7769 9146

DAY - LION SERIES Dr No:27
1st Prize Rs.50000/- 386108
2nd Prize Rs.7000/- 75390
3rd Prize Rs.3500/-
18349 29124 29719 31617 42422
53828 64400 86456 86877 97601
4th Prize Rs.200/-
1043 2642 3413 3470 5092 5514 7335
7728 7915 9743
5th Prize Rs.100/-
0665 1868 2597 2819 4501 4582 5597
6143 6369 9896
6th Prize Rs.50/-
0204 1620 2793 4642 6208 7262 8896
0208 1743 2863 4664 6347 7322 8931
0237 1767 2888 4686 6385 7369 9068
0357 1808 2926 5179 6416 7495 9101
0397 1874 3045 5215 6454 7545 9108
0504 2025 3055 5402 6502 7878 9113
0746 2038 3061 5678 6515 7948 9142
0917 2096 3494 5716 6709 8008 9427
1061 2172 3523 5753 6860 8116 9462
1124 2189 3817 5810 6916 8147 9528
1144 2392 3916 5902 6991 8240
1215 2567 4134 5991 7053 8277
1257 2637 4198 6061 7059 8617
1373 2716 4467 6089 7060 8747
1399 2719 4630 6171 7112 8761



గుంటూరు తొక్కిసలాట బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేస్తున్న మంత్రులు

# తెలంగాణలో 18 నుంచి రెండో విడత 'కంటి వెలుగు'

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి3:** రాష్ట్ర ప్రజలకు కంటి సమస్యలు దూరం చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఈనెల 18న రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు కంటి వెలుగు సన్నద్ధతపై గురువారం బిఆర్‌కే భవన్‌లో మంత్రుల ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా రాష్ట్రంలో ఈ నెల 18 నుంచి కంటి వెలుగు రెండో దశను ప్రారంభించనున్నట్టు హరీష్ రావు తెలిపారు. ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు మంగళవారం బీఆర్‌కే భవన్‌లో మంత్రులతో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో మంత్రులు జగదీష్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎర్రబెల్లి దయాకరరావుతోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్, వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ ఇతర వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు. బీఆర్‌కే భవన్ నుంచి మంత్రులు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఇతర జిల్లాల నుంచి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, జిల్లా కలెక్టర్లు, వైద్య, ఆరోగ్య శాఖతోపాటు ఇతర శాఖల అధికారులు వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. సంక్రాంతి పండుగు ముగిసిన అనంతరం ఈ నెల 18 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వ్యాప్తంగా రెండో దశ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని మంత్రి హరీష్ తెలిపారు. నివారించతగిన అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందన్నారు. ప్రపంచంలోనే నిర్దేశిత కాలంలో పెద్ద సంఖ్యలో కంటి పరీక్షలు నిర్వహించి, మొదటి దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం విజయవంతం చేసిందని, 1.54 కోట్ల మందికి స్క్రీనింగ్ చేసి 50లక్షల కళ్లద్దాలు ఇచ్చామన్నారు. అదే స్ఫూర్తితో రెండో దఫా కంటి వెలుగు ప్రారంభిస్తున్నామని, గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డు కేంద్రంగా ఎక్కడికక్కడే కంప్యూటరీకరణ పరీక్షలను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రాకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన యంత్ర పరికరాలను జిల్లాలకు సరఫరా చేశామని, మిగిలిన జిల్లాలకు రెండు, మూడు రోజుల్లో పంపిణీ చేయనున్నట్టు మంత్రి వీడియోకాన్ఫరెన్స్‌లో తెలిపారు.

మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమం 8 నెలలు జరిగిందని, రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం వంద వర్కింగ్ డేస్‌లలో పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం కంటి వెలుగు కార్యక్రమంలో గతం కంటే టీమ్‌లు పెంచామని, మొదటిసారి 827 బృందాలు పనిచేస్తే, ఇప్పుడు 1500 ఏర్పాటు చేసిందన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు క్యాంపుల నిర్వహణ ఉంటుందని, మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో 8 మంది వైద్య సిబ్బంది ఉంటుందని తెలిపారు. ఒక అప్టోమెట్రిస్ట్, ఒక సూపర్‌వైజర్, ఇద్దరు ఏఎన్ఎం, ముగ్గురు ఆశా వర్కర్లు, ఒక డీఈవో ఉంటారన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ పరీక్షలు చేసి ఉచితంగా అద్దాలు పంపిణీ చేస్తామని, ఇందులో 30లక్షల రీడింగ్ గ్లాసెస్, 25లక్షల ప్రిస్కిప్షన్ గ్యాసెస్ ఉంటాయని, పరీక్షలు చేసిన నెల రోజుల్లోపే ప్రిస్కిప్షన్ అద్దాలు పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం అమలు కోసం రూ.200 కోట్లు మంజూరు చేసిందని, రోజువారీ వైద్య సేవలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్లు, జిల్లా వైద్యాధికారులు, వివిధ శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 12లోగా అన్ని జిల్లాల్లో మంత్రుల నేతృత్వంలో కంటి వెలుగు సమావేశాల ఏర్పాటు చేయాలని, అన్ని మున్సిపాలిటీలు, మండల పరిషత్‌లోనూ పూర్తి చేసి షెడ్యూల్ పంపిణీ చేయాలని, రేషన్ షాపుల్లో, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో క్యాంప్స్ నిర్వహణ తేదీలు ప్రచేరించాలని ఆదేశించారు.

పరీక్షలు చేసుకోవడం మిస్ అయిన వారి కోసం కూడా మళ్లీ ఏర్పాటు చేయాలని, స్టేట్ లెవల్ 10 క్వాలిటీ కంట్రోల్ టీమ్‌లు, జిల్లాకు ఒక క్వాలిటీ కంట్రోల్ టీమ్ ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. 929 వైద్యులను కొత్తగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నియమించుకున్నామని, ఇతర ఆరోగ్య సేవలకు ఎలాంటి అంతరాయ కలగకుండా ఉంటుందన్నారు.

## వార్తాఫలం

**మేషం:** సాహస నిర్ణయాలు అమలు. నూతన వ్యక్తులతో పరిచయం.

**వృషభం:** ఆలోచనలు ఫలిస్తాయి. వృత్తి విద్యాకోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**మిథునం:** ఉద్యోగులకు పదోన్నతి సూచన. మొండి బకాయిలు వసూలు.

**కర్కాటకం:** శత్రువులు మిత్రులవుతారు. స్త్రీలకు స్థిరాస్తి లభిస్తుంది.

**సింహం:** శుభ వార్తలు వింటారు. ధర్మ రక్షణకై పాటుపడతారు. వాహన యోగం.

**కన్య:** పెట్టుబడులు లాభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**తుల:** పెట్టుబడులు లభిస్తాయి. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు.

**వృశ్చికం:** చిరు వ్యాపారులకు సామాన్యం. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృశ్చికం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మకరం:** కుటుంబంలో స్వల్ప మనస్పర్థలకు ఆస్కారం. గృహ రుణాలు తీరుస్తారు.

**కుంభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**మీనం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. హోల్ సేల్ వ్యాపారులకు ఆశాజనకంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 66.57 కోట్లు

మరణాలు-67 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 134

మరణాలు - 0

**తెలంగాణలో**

తాజా కేసులు- 8

మృతులు -0

# దళిత యువకుల్ని చంపినా కావలిలో దిక్కులేదా?

## విచారిస్తున్నాం..చూస్తున్నాం, చేస్తున్నామంటే ఎలా!!: డిఎస్పీతో మాజీ మంత్రి సోమిరెడ్డి వాగ్వాదం



డిఎస్పీతో మాజీ మంత్రి సోమిరెడ్డి వాగ్వివాదం

**కావలి(నెల్లూరు), జనవరి 3 ప్రభాతవార్త:** దళిత కులానికి చెందిన పసిబిడ్డ గోచిపాతల తేజాను అతి దారుణంగా, కిరాతకంగా దాడిచేస్తున్న దృశ్యాన్ని చూస్తుంటే కడుపు తరుక్కుపోతోందని మాజీ మంత్రి, టిడిపి పొలి ట్బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆందో ళన వ్యక్తం చేశారు.మంగళవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి డిఎస్పీ వెంకట రమణను మాజీ మంత్రి సోమిరెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రలు టిడిపి నేతలతో కలిశారు. దగదర్తి మండలం ఉలవపాళ్ళ పెట్రోలు బంకు వద్ద దళిత యువకుడు గోచి పాతల తేజాపై వైసిపి నేత మహేష్‌నాయుడు చేసిన అమానుషదాడిలో 307 కేసు నమోదు చేసి ఇంకా ఎం దుకు అరెస్ట్ చేయలేదని సోమిరెడ్డి ప్రశ్నించారు. కావలి ప్రాంతంలో దళితులకు అన్యాయం జరిగితే దిక్కులేదా అని ఆయన ప్రశ్నించారు. కావలి డిఎస్పీ వెంకట రమణ సమాధానం చెబుతూ 'విచారిస్తున్నాం, కేసు నమోదు చేశాం, చేస్తున్నాం, చూస్తున్నాం' అని చెప్పడంతో మాజీ మంత్రి సోమిరెడ్డి మండిపడ్డారు. తేజాపై చేసిన దాడి దృశ్యాలు భారీ స్థాయిలో వైరల్ అయితే మీరు చేస్తు న్నాం, చూస్తున్నామంటే ఏమి మాట్లాడాలో అర్థం కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావలి నియోజకవర్గంలో నిన్న గోచిపాతల తేజ, మొన్న పైడి హర్ష సంఘటనలలో ఇప్పటికి దోషుల్ని అరెస్ట్ చేయకుండా మీనమేషాలు లెక్కపెట్టడం ఎంత వరకు సమంజసమన్నారు. మీ పోకడలు చూస్తుంటే ఎప్పుడు ఇక్కడి నుంచి లేచిపోతారా అన్నట్లుగా వుందని ఏ మాత్రం బాగులేదని సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సారీ మీ పోకడలు నాకు నచ్చ లేదు వస్తా' అంటూ ఆవేశంగా అక్కడి నుండి లేచి సోమి రెడ్డి వెళ్లిపోయారు. అనంతరం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర మాట్లాడుతూ ఇప్పటి వరకు జరిగిన సంఘటనలపై ప్రశ్నించేందుకు డిఎస్పీ కార్యా లయానికి రాలేదన్నారు. గత డిఎస్పీ పోకడలపై నమ్మకం లేక రాలేదన్నారు. మీరేదో పెద్ద మనిషి అనుకొని దళిత యువకులు పైడి హర్ష, గోచిపాతల తేజ సంఘనలపై న్యాయం చేస్తారన్న భావనతో ఈ రోజు డిఎస్పీ కార్యాల యం మెట్లు ఎక్కడం జరిగిందన్నారు. కావలి ఎమ్మెల్యే, పోలీసుల వేధింపులు తాళలేక పైడి హర్ష పురుగు మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. కావలి ప్రభాకర్ నాయుడు వైద్యశాలలో హర్ష పరిస్థితిని పరిశీలించేందుకు రావడం జరిగిందన్నారు. తన సమక్షంలో పోలీసులు ముం దుగానే ఒక కాగితం రాసుకొని బాధితుడి చేత సం తకం పెట్టించుకోవాలని చూడడం తాను గమనించి మండి పడటం జరిగిందన్నారు. పైడి హర్ష బాగుండాలని కోరుకు న్నామే తప్ప అపస్మారకస్థితిలో వున్న ఆయనను తీసుకొని ధర్నాలు, రాస్తారోకోలు చేయలేదన్న విషయాన్ని మీకు చెప్పడం జరిగిందన్నారు. ఈ సంఘటనలో వీడియో బయటకు వచ్చినా పోలీసులు ఎటువంటి కేసులు నమో దు చేయలేదన్నారు. పైడి హర్ష చెన్నై అపోలో వైద్యశాల లో వెంటిలేటర్‌పై వున్నాడన్నారు. ఈ దారుణ సంఘటన నుంచి తేరుకోకముందు ఉలవపాళ్ళ దగ్గర మరో దళిత యువకుడు తేజపై జరిగిన దాడి వీడియో వైరల్ అయితే ఇప్పటి వరకు 307 కేసు పెట్టి వైసిపి నేత మహేష్ నాయుడిని అరెస్ట్ చేయకపోవడం ఎంతో బాధాకరమ న్నారు. వైసిపి నేతలు దాడులు చేస్తే పెట్టీ కేసులు పెడు తున్నారని, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అరిస్తే, తోస్తే 307 కేసులు పెడుతున్నారని ఇది ఎంతవరకు సమం జసమని బీద రవిచంద్ర ప్రశ్నించారు. టిడిపి పట్టణ ప్రధా న కార్యదర్శి జ్యోతిబాబురావు మాట్లాడుతూ ఏ తప్పు చేయని పైడి హర్షాపై రౌడీషీట్ ఓపెన్ చేసి రోజుకు పదిసార్లు స్టేషన్‌కి రమ్మని పోలీసులు బెదిరించారన్నారు. వైసిపి నేత మన్నెమాల సుకుమార్‌రెడ్డిపై పోలీసులు రౌడీషీట్ ఓపెన్ చేశారని ఏ రోజైనా ఆయనను పోలీస్ స్టేషన్‌కు పిలిచారా ఏమిటీ ఈ వివక్షత అని ప్రశ్నించారు. దళితుడుకు ఒక న్యాయం, రెడ్డికి ఇంకొక న్యాయమా అం టూ ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి సోమిరెడ్డి పట్ల డిఎస్పీ తీరును మాజీ మంత్రి పరసా వెంకటరత్నం ఖండిస్తూ తీవ్ర స్థాయిలో డిఎస్పీ ముందు కేకలు వేసి గందరగోళం సృష్టించారు.

# కోటి రూపాయల ప్రభుత్వ భూమి కబ్జా?

### ప్రజా అవసరాల కోసం వదిలిన స్థలంపై కన్ను

### పూసలవాడ పాఠశాల పరిధిలో కబ్జా?

### పేదవాడు సెంటు స్థలం ఆక్రమిస్తే చర్యలు

### ఎకరాల కొద్దీస్థలాలు ఆక్రమిస్తున్నా పట్టించుకోని అధికారులు

### హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటుచేయని వైనం

**బద్వేలు, జనవరి3 ప్రభాతవార్త :** గోపవరం మండలం మడకలవారిపల్లె పరిధిలో ప్రజాఅవసరాల కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలాలన్నీ కబ్జాకు గురవుతున్నా పట్టిం చుకునే నాధుడేలేరు. ఆర్డీవో వెంకట రమణ బాధ్యతలు చేపట్టాక కబ్జాలన్నీ అరిక ట్టామని, ప్రభుత్వ ఆస్థులను కాపాడారని అనుకుంటున్న తరుణంలోనే ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరం అని, ఇల్లు లేని నిరుపేదలు ఒక్క సెంటు స్థలం ఆక్రమిస్తే క్రింది స్థాయి సిబ్బంది నుండి అధికారుల వరకు ఆగమేఘాల మీద పరుగులు పెట్టి వారిపైన లేనిపోని చర్యలు తీసుకుంటామని భయభ్రాంతులకు గురిచేస్తారు. అదే ఎకరాల కొద్దీ భూ కబ్జాదారులు ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తున్నా పట్టించుకునే నాధుడే లేరు. మడకలవారిపల్లె పరిధిలోని పూసలవాడ పాఠశాల





లేఅవుట్‌లో ప్రభుత్వ స్థలంగా కనపడుతున్న దృశ్యం, ఆక్రమించిన ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్న దృశ్యం

క్రింది భాగంలో సర్వే నెంబర్ 988 లో ప్రజా అవసరాల కోసం వదిలిన 12 సెంట్లు స్థలాన్ని కబ్జాదారులు ఆక్రమిస్తే ఇంత వరకూ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదని, దాదాపు కోటి రూపాయలు విలువైన ప్రభుత్వ స్థలం కబ్జాకు గురవుతున్నా పట్టించుకునే నాధుడే లేరని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో అధికారులు లేఅవుట్లు వేసి పేదలకు పట్టాలు ఇచ్చేటపుడు ప్రజా అవసరాలైన బడి, గుడి, ఇతర సౌకర్యాల కోసం స్థలం వదలడం ఆనవాయితీగా ఉండేది. అలా స్థలాలు వదిలిన తరువాత వాటి స్థానంలో బడి గానీ, గుడి గానీ నిర్మించుకునే అవకాశం ఉండేందుకు ఏర్పాటు చేశారు. కానీ కబ్జాదారుల కనుసైగల్లో ప్రజా అవసరాల కోసం వదిలిన స్థలాలన్నీ పూర్తిగా కబ్జాకు గురయ్యాయి. సర్వే నెంబర్ 988 లో దాదాపు 12 సెంట్ల స్థలం కోటి రూపాయలు విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నా ఏ అధికారి పట్టించుకోలేదు. నిత్యం గ్రామ కట్టుబడిదారులు, సచివాలయ సిబ్బంది, విఆర్వోలు, ఆర్ఐలు, తహసీల్దారు పర్యవేక్షణ జరుగుతున్నాయని చెప్పుకొచ్చే వీరికి ఇలాంటి ప్రభుత్వ స్థలాలు ఎందుకు కనపడడం లేదు. ఇలా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారించడం వల్లే ఈ రోజు బద్వేలు, గోపవరం మండలాల్లో కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ ఆస్థులన్నీ కబ్జాదారుల హస్తగతం చేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఏ ఒక్కరికీ నోటీసులు ఇచ్చిన దాఖలాలు లేవు. ఇదిలా ఉంటే ప్రభుత్వ స్థలం అని తెలిసి కూడా అధికారులు హెచ్చరిక బోర్డులు ఎందుకు ఏర్పాటు చేయరు. కబ్జాదారులకు అధికారులే సహకారం అందించినట్లుగా దర్జాగా కబ్జాలు చేస్తున్నారని, వీటిపైన చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారని పలువురు ఆరో పిస్తున్నారు. ప్రజా అవసరాలకు ఉపయోగపడకపోయినా ఇంటి స్థలాలు లేని నిరుపే దలకు ఈ స్థలాలు ఉపయోగపడేవి. కానీ ఆక్రమణదారులు, కబ్జాదారులు ఆక్రమణ లు ప్రారంభించాక ఒక్కసెంటు స్థలం కనపడకుండా పోయిందని పేర్కొంటున్నారు. ఎన్నో కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్థులు బద్వేలు, గోపవరం మండలా ల్లో కబ్జాకు గురయ్యాయంటే ఎవరి నిర్లక్ష్యం. కబ్జాదారుడైన వ్యక్తి ఎవరో ఒకరి అండ దండలతో కబ్జాలకు పాల్పడుతూ అధికారులకు మామూళ్లు ఇచ్చుకుంటూ వెళుతుం డడం వల్లే ప్రభుత్వ స్థలాలన్నీ కబ్జాకు గురయ్యాయి. ఈరోజు మడకలవారిపల్లె గ్రామ పొలా ల్లోని సర్వే నెంబర్ 988లో 12 సెంట్లు స్థలం ఆక్రమించుకుంటున్నా అధికారులు చూస్తున్నారంటే తప్పంతా అధికారులదే అని ప్రజలు గగ్గోలుపెడుతున్నారు. ప్రభుత్వ ఆస్తులు కాపాడండి బాబోయ్ అని మొత్తుకున్నా పట్టించుకునే నాధుడే లేరని మండి పడుతున్నారు.అధికారులు వస్తున్నారు, పోతున్నారు కానీ వారు బాధ్యతగా ప్రభుత్వ ఆస్తులను కాపాడడానికి దృష్టిపెట్టలేదనే ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఇలాం టి వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డులుఏర్పాటు చేయకపోతే భవిష్యత్తులో మరికొన్ని ప్రభుత్వ ఆస్తులు కబ్జాకు గురయ్యే అవకాశాలు లేకపోలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# విలువలు విశ్వసనీయత 'అనంత' మార్గం

### నేటితరం నేతలకు స్ఫూర్తి ప్రదాత అనంత వెంకటరెడ్డి

### తొలితరం సాగునీటి ప్రాజెక్టుల పోరాట యోధుడు

### ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా జిల్లాలో చెరగని ముద్ర

### రేపు అనంత వెంకటరెడ్డి 23వ వర్ధంతి



**అనంతపురం సిటీ, జనవరి 3 ప్రభాతవార్త:** విలువలు విశ్వసనీయతలు తన రాజకీయ జీవితంలో చివరి వరకు కొనసాగించి దివంగత నేత అనంత వెం కటరెడ్డి నేటి తరం నేతలకు స్ఫూర్తి ప్రధాతగా నిలుస్తున్నారు. జిల్లా రాజకీ యాలలో స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఎమ్మెల్సీ గా, ఎమ్మెల్యేగా, ఎంపిగా సేవలు అందించిన ఏకైక నాయకుడు అనంత వెంకటరెడ్డి మాత్రమే కావడం విశేషం. అనంతపురం జిల్లా రాజకీయాలలో, జిల్లా అభివృద్ధిలో, సాగునీటి సాధనలో దివంగత నేత అనంత వెంకటరెడ్డి స్థానం చిరస్మరణీయంగా నిలుస్తోంది. అనంత వెంకటరెడ్డి 23వ వర్ధంతి కార్యక్రమం గురువారం జరుగుతున్న నేపథ్యంలో ఆయన జీవిత విశేషాలు జిల్లా అభివృద్ధికి దివంగత నాయకుడు అనంత వెంకటరెడ్డి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ అనంత వెంకటరెడ్డి 1921 జులై 1న అనంతపురం జిల్లాలో జన్మించారు. గుం టూరులోని హిందూకళాశాలలో బిఏ చదివి, కర్ణాటక రాష్ట్రంలోని బల్గాంలో న్యాయ విద్య అభ్యసించారు. విద్యార్థి దశలోనే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని స్వాతంత్ర్య సమరయోధునిగా సేవలు అందించారు. అనంతరం అనంతపురం నగరంలో న్యాయ వృత్తిని ప్రారంభించి 35 సంవత్సరాల పాటు న్యాయవాదిగా సేవలు అందించి పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా కూడా పని చేశారు. విద్యార్థి దశలో క్రీడల్లో సైతం రాణించి అనేక పథకాలు సాధించారు. భారతజాతీయ కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా వ్యవహరించి జిల్లా కాంగ్రెస్ కమిటీలో పలు పదవులు చేపట్టి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా సైతం పనిచేశారు. ప్రత్యేక ఎన్నికల ద్వారా ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యే, ఎంపిగా సైతం ఎన్నికై చట్ట సభల్లో అనంత గొంతుకలు వినిపించారు. పార్లమెంట్ సభ్యునిగా పనిచేసిన సమయంలో తొలిసారిగా అనంతపురం జల్లా కరువుపై పార్ల మెంట్‌లో గళం విప్పి కరువు నివారణ చర్యల ఆవశ్యకతను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. అనంత వెంకటరెడ్డి కృషి ఫలితంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 6 జిల్లాల్లో దుర్భిక్షప్రాం తం అభివృద్ధి పథకం ఎడారి అభివృద్ధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేసింది. అదే విధంగా కరువు నివారణ శాశ్విత పరిష్కారం కోసం అధ్యాయనం చేసేందుకు పార్లమెంట్ సభ్యునిగా జిల్లాలోని పాత్రికేయులను రాజస్థాన్‌లోని జై సల్మేర్ ప్రాంతానికి తీసుకెళ్లి అక్కడ పరిస్థితుల ను పరిశీలించారు. అంతేకాకుండా తాగునీటి ప్రాజెక్టుల సాధనతోనే అనం తపురంజిల్లా కరువు నివారణ సాధ్యం అవుతుందని భావించి సాగునీటి ప్రాజ ెక్టుల సాధనకోసం పోరాటం చేసిన తొలితరం నేతగా అనంత వెంకటరెడ్డి గుర్తింపు పొందారు. దివంగతముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కృష్ణాజలాలను అందించే హంద్రీనీవా సుజల స్రవంతి పథకానికి అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా సులజ స్రవంతి పథకంగా నామకరణం చేశారు. అయితే మహానేత వైఎస్ఆర్ మరణానంతరం అధికారం లోకి వచ్చిన తెలుగుదేశం హంద్రీనీవా ప్రాజెక్టుకు అనంత వెంకటరెడ్డి పేరు తొలగించగా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే తిరిగి అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా ప్రాజెక్టుగా పునరుద్ధరించారు. అనంత వెంకటరెడ్డి రాజకీయ వారసునిగానే కాకుండా తండ్రి విలువలను కూడా వార సత్వంగా తీసుకుంటూ తనయులు అనంత వెంకటరామిరెడ్డి తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ పలు పర్యాయాలు పార్లమెంట్ సభ్యునిగా, ప్రస్తుతం అనం తపురం అర్బన్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. పార్లమెంట్ సభ్యునిగా అనంత వెంకటరామిరెడ్డి అనంతపురం పార్లమెంట్‌లో చేసిన అభివృద్ధి తోపాటు నేడు అర్బన్ ఎమ్మెల్యేగా మూడున్నరేళ్ల పాలనలోనే అనంతపురం నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారు. అనంత వెంకటరెడ్డి వర్ధంతిని పురస్కరిం చుకుని గురువారం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుటనున్న అనంత వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం రోటరీ పురం వద్ద ఉన్న ఘాట్ వద్ద నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ఆయన తనయులైన అనంత వెంకటరామిరెడ్డి, అనంత పెద్దారెడ్డి, అనంత చంద్రారెడ్డిలు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

# తిరుమల మాడవీధుల్లా శ్రీకాళహస్తీశ్వరుని నాలుగుమాడ వీధులు తీర్చిదిద్దుతాం

## రూ.8కోట్లతో భూగర్భ విద్యుత్ కేబులు

**శ్రీకాళహస్తి,జనవరి 3 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని మరో ప్రపంచప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని అన్నివిధాల అభివృద్ధికి ప్రణాళికలు రూ పొందించుకొని అమలు చేస్తున్నామని తిరుమలేశుని సన్నిధిలో నాలుగు మాడ తరహాలో శ్రీకాళహస్తిలోని నాలుగు మాడావీధులను తీర్చిదిద్దుటకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళుతున్నామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డివివరించారు. నాలుగుమాడావీధుల్లో రూ.8కోట్లతో సుమారు రెండున్నర కిలోమీటర్ల మేరకు భూగర్భ విద్యుత్ కేబుల్‌ను ఏర్పాటు పనులకు మంగళవారం ఆయన భూమిపూజలు జరిపారు. ఎంతోకాలంగా నాలుగు మాడా వీధుల్లో అండర్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు గురించి ప్రజలు ఎదురు చూసే వారు. ప్రజల కలలు,శాసనసభ్యుని లక్ష్యం నెరవేరిందని చెప్పవచ్చు., 2019లో గెలిచిన తరువాత 2020లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు రథో త్సవం సందర్బంగా నాలుగుమాడా వీదుల్లో ఓవీధిలో రథం ఓ విద్యుత్ పోల్ తగిలి ఆగిపోయింది.ఈ సంఘటన తనను కలిచివేసిందన్నారు. అప్పటి నుం చి విద్యుత్ అధికారులతో సంప్రదించామని శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి వివరించారు.ఈ పథకానికి ప్రభుత్వం రూ.6కోట్లు నిధులు కేటా యించటం శ్రీకాళహస్తి అభివృద్ధిపై ముఖ్యమంత్రికి గల గుర్తింపుకు నిదర్శ నమని శాసనసభ్యుడు వివరించారు.మరో రూ.2కోట్లు దేవాదాయశాఖ మం జూరుకు కోరామని వివరించారు.మహాశివరాత్రి ప్రారంభానికి ముందు 40 రోజుల్లో పూర్తి చేయుటకు కాంట్రాక్టర్‌ను కోరామని ఎంఎల్ఏ వివరించారు.

**నాలుగుమాడావీధి ప్రజలు సహకరించాలి:** భూమి పనులకు సంబంధించి ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి మాట్లాడుతూ ఎన్నో ప్రతిష్టాత్మక ప్రణాళికలు పట ్టణాభివృద్ధికి రూపొందించి అమలు చేస్తున్నామని ఇందుకు నాలుగు మాడా వీధుల్లోని వ్యాపారులు, గృహస్తులు, లాడ్జిల యజమానులు సహకరిం చాలని పిలుపునిచ్చారు.ఈ అండర్ కేబుల్ మంజూరుకు విద్యుత్ శాఖ అధికా రుల తీరు ప్రశంసనీయం అన్నారు. ఈ పనులను పర్యవేక్షించుటకు ప్రత్యే కంగా ఇక్కడ పని చేసిన అనుభవం ఉన్న ఓ ఎఇని కేటాయించారన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయి పోలీసులు సంయమనంతో వ్యవ హరించాలని సూచించారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటి పనులు జరిగే సమ యంలో పైప్‌లైన్లు ఎక్కడున్నాయో జాగ్రత్తగా గమనించాలని ఎంఎల్ఏ సూచించారు. ఇక వ్యాపారులు పనులు నిర్వహించే వారితో సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు గుమ్మడి బాలకృష్ణయ్య, పిజె చంద్రయ్యశెట్టి, మాజీ కౌన్సిలర్లు ఉత్తరాజి శరవణ్‌కుమార్, కంఠా ఉదయ్‌కుమార్ కన్‌స్ట్రక్షన్ డిఈఈ భ్యార్‌నాయుడు,కన్‌స్ట్రక్షన్స్ ఈఈ వాసురెడ్డి, తిరుపతిరూరల్ ఈఈ వాసు రెడ్డి,డిఈఈ సతీష్, ఎఈ చెంచుకృష్ణ, కన్‌స్ట్రక్షన్స్ ఎఈ నాగరాజు, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.



అండర్ గ్రౌండ్ కేబుల్ పనులకు భూమిపూజ చేస్తున్న మధుసూదన రెడ్డి

# గుండ్లకమ్మ నుండి డ్రెడ్జర్‌ను తొలగించాలి

### పరిసర గ్రామాల ప్రజలు గుండ్లకమ్మ నది వద్ద ఆందోళన

### సంఘటనా ప్రాంతానికి చేరుకున్న వైవి భద్రారెడ్డి

### జిల్లా మంత్రి నాగార్జునతో ఫోన్‌లో మాట్లాడిన భద్రారెడ్డి

### జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు ఆర్‌డిఓ వెల్లడి

**అద్దంకి, జనవరి 3, ప్రభాతవార్త :** గుండ్లకమ్మ నదిలో మణికేశ్వరం సమీపంలో బ్యాక్ వాటర్ నుండి భారీగా ఇసుకను త్రవ్వేందుకు డ్రిజెర్ యంత్రాన్ని సిద్దంగా వుంచారు. ఈ విషయంపై వార్త దినపత్రికలో మంగళవారం గండ్లకమ్మ నదిలో ఇసుక తోడే భారీ యంత్రం అనే కథనం ప్రచురితమైయింది. దీనిపై మణికేశ్వరం, అనమనమూరు తదితర గ్రామాల రైతులు, ప్రజలు స్పందిస్తూ ఈ యంత్రాన్ని గుండ్లకమ్మ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుండి తొలగించాలని, మంగళవారం మధ్యాహ్నం మణికేశ్వరం సమీపంలోని గుండ్లకమ్మ వద్ద ఆందోళనకు దిగారు. ఈ విషయమై సమాచారం అందుకున్న టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి సోదరుడు అద్దంకి ఎఎంసి మాజీ చైర్మన్ వైవి భద్రారెడ్డి ప్రజలు ఆందోళన చెందుతూ, గుండ్లకమ్మ ప్రాంతానికి చేరుకొని, ఆందోళన చేస్తున్న విషయాన్ని తెలుసుకొని హుటా హుటిన అక్కడకి చేరుకున్నారు. అక్కడ నెలకొని వున్న పరిస్థితులను తెలుసుకొని, అటు ప్రజలతో సంప్రదించి, డ్రిజెర్ యంత్రాన్ని ఎవరు తెచ్చిపెట్టారు అనే విషయాలను తెలుసుకున్నారు. అయితే అక్కడ చేరిన రైతులు ఈ యంత్రం ద్వారా ఇసుక తోడకాన్ని చేయడానికి



లేదని, ఆ విధంగా చేస్తే నీటి నుండి ఎంత లోతు నుండి ఇసుకను తోడింది తెలియదని, దాని ప్రభావంతో పరిసర ప్రాంతాలలో గ్రౌండు వాటర్ లెవల్స్ పడిపోతాయని, ఆ ప్రాంతంలోని భూములు దెబ్బతింటాయని, గుండ్లకమ్మ నది నీటిపై ఆధారపడి నడుస్తున్న త్రాగునీటి, సాగునీటి ప్రాజెక్టులకు పూర్తిగా దెబ్బతింటాయని గుండ్లకమ్మ చిన్న నదిని, ప్రాజెక్టు వలన ఇసుక మేటవులు, రావుఅని భద్రారెడ్డి దృష్టికి రైతులు తీసుకెళ్లారు. ఆయన ఆయా విషయాలను అవగతం చేసుకొని రైతులలో వున్న ఆందోళన నేపద్యంలో వెంటనే బాపట్ల జిల్లా మంత్రి ఎం. నాగార్జునతో ఫోన్‌లో సంప్రదించారు. గుండ్లకమ్మలో డ్రిజెర్ యంత్రాన్ని ఇసుక తోడకం కొరకు మణికేశ్వరం సమీపంలోని బ్యాక్ వాటర్‌లో దించి వుంచారని, ఈ ప్రాంత రైతులు ఆందోళన చెందుతున్నారని, తాను సంఘటనా స్థలంలోనే వున్నానని, ఈ ప్రాంతంలో రైతులకు సంబంధించిన భూములు దెబ్బతింటాయని ఆందోళన చెందుతున్నారని ఇక్కడ మా భూములు కూడ వున్నాయని మంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి హుటా హుటిన బాపట్ల జిల్లా యంత్రాంగాన్ని డ్రిజెర్ యంత్ర విషయమై పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలుస్తుంది. దీనిపై చీరాల ఆర్‌డిఓ సరోజని హుటా హుటిని అద్దంకి మండలంలోని మణికేశ్వరం సమీపంలో వున్న గుండ్లకమ్మ నది బ్యాక్ వాటర్‌లో దించి వున్న ఇసుక తోడే డ్రిజెర్ యంత్రం వున్న ప్రాంతానికి చేరుకున్నారు. అప్పటికే ఆ ప్రాంతానికి అద్దంకి తహాశీల్దార్ జివి సుబ్బారెడ్డి, రెవిన్యూ సిబ్బంది, అద్దంకి ఎస్.ఐ. సమాందర్‌వలి, ఎక్స్‌యిజ్ ఎస్.ఐ. శ్రీనివాసరావులు చేరుకొని వున్నారు. ఈ అధికార బృందం డ్రిజెర్ యంత్రం వద్ద వున్న వ్యక్తిని పిలింపించి సమాచారాన్ని తీసుకొని సంబంధిత నివేదికను రూపొందించుకున్నారు. ఈ నివేదికను బాపట్ల జిల్లా కలెక్టర్‌కు అందజేయ నున్నట్లు ఆర్‌డిఓ వెల్లడించారు. దీనిపై ప్రభాతవార్త అద్దంకి తహాశీల్దార్‌ను వివరణ కోరగా, అర్‌డిఓ ఆధ్వర్యలో విచారణ చేసినట్లు, ఆ నివేదికను ఆర్‌డిఓ కలెక్టర్‌కు అందజేయనున్నట్లు తహాశీల్దార్ వివరించారు. ఈ ఆందోళనలో రెండు గ్రామాల ప్రజలు, రైతులు పాల్గొనగా వైవి భద్రారెడ్డి వెంట అనమనమూరు, మణికేశ్వరం గ్రామాల నేతలు జంపు హరిబాబు, ఈదా శ్రీనివాసరెడ్డి, సోమా శ్రీనివాసరెడ్డి, చిన్ని శ్రీమన్నారాయణ, జడ విజయ్, మందా నాగయ్య, అన్నెంబలరామరెడ్డి, ఈదా సింగారెడ్డి, చేబ్రోలు శ్రీనివాస రావు, మీరావలి, బడావలి, మందా వెంకటరావు, తదితరులు వున్నారు.

# ప్రజల భద్రత కోసమే సభలు, ర్యాలీల నిర్వహణపై కీలక నిర్ణయం: ప్రభుత్వ సలహాదారు సజ్జల



**విజయవాడ,జనవరి 3,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల భద్రత కోసమే ఏపీ ప్రభుత్వం సభలు, ర్యాలీల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకుందని ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ నిర్ణయం తమ పార్టీతో సహా అన్ని రాజకీయ పక్షాలకు వర్తిస్తోందని,అందులో వివక్ష లేదన్నారు.రాబోయే రోజుల్లో నిబంధనలకు అనుగుణంగానే సభలు జరుపుకోవాలని చెప్పారు. షరతులు ఉల్లంఘిస్తేనే నిర్వాహ కులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళ వారం సజ్జల మీడియాతో మాట్లాడుతూ రోడ్లపై సభలు,ర్యాలీలు, నిషేధం,ప్రత్యామ్నాయ ప్రదేశాలను ఎంపిక చేయాలని ఆదేశా లు ఇచ్చామన్నారు. రోడ్లపైకాకుండా గ్రౌండ్‌లో సభలు జరుపుకోవచ్చునన్నారు. కేవలంప్రతిపక్షాలపై పరిమితులు విధించలేదన్నారు.ఇది అన్ని రాజకీయ పార్టీలకు వర్తిస్తుందని. వైఎస్సార్సీపీ కూడా నిబంధనలు పాటించాల్సి ఉంటుందన్నారు. చంద్ర బాబు సభలో జనంచనిపోతున్నారు. కందుకూరు, గుంటూరులో ఏం జరిగిందో చూసామన్నారు.చంద్రబాబు ప్రచారాలు ప్రజలు తీసారన్నారు. కందుకూరు, గుంటూరుల్లో ఆయన అనుసరించిన విధానంవల్లనే ఇది జరిగిందన్నారు. ఈ పరిస్థి తుల్లో ప్రభుత్వం రాష్ట్రంలో రహదారులపై బహిరంగ సభలు, ర్యాలీలను ప్రభుత్వం నిషేధించిందన్నారు. ఇది సమయోచిత నిర్ణయం అన్నారు.తమ పార్టీ తో సహా అన్ని పార్టీలకువర్తిస్తుందన్నారు.దీన్నికొందరు పనికిమాలిన వాళ్ళ తప్పుపడుతున్నారన్నా రు. ప్రభుత్వం ఏనిర్ణయమైనా ప్రజామోద్యంగా ఉండేవిధంగా తీసుకుంటుందన్నారు.

## ఉద్యోగులకు ఇబ్బందికరంగా ముఖ ఆధారిత హాజరు

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ ఆధారిత యాప్ ద్వారా హాజరు నమోదు ఉద్యోగులకు ఇబ్బందికరంగా మారింది.ఏపీ ప్రభుత్వం ముఖ ఆధారిత హా జరును దాదాపు అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు విస్తరించింది.ఈ విధానం ఇప్పుడు ఏపీ సచివాలయంలో సహా హెచ్‌వోడీ కార్యాలయాలు,జిల్లా కలెక్టర్లు,ఇతర జిల్లా కార్యాలయాల వరకు విధానం అమలులోకి వచ్చిన తొలిరోజు యాప్‌లో హాజరు వేసారు.అయితే పూర్తి స్థాయిలో ఫేస్ రికగ్నిషన్ సిస్టం యాప్ ద్వారా హాజరు నమో దు కాలేదు.ఈ రోజు ఉదయం 10గంటలకే కార్యాలయాలకు చేరుకున్న ఉద్యోగులు యాప్ డౌన్‌లోడ్ చేసేందుకు ప్రయత్నించారు.ఏపీఎఫ్ఎస్ఎస్ సర్వర్‌పై ఒత్తిడి పెరగటంతోపాటు నెట్వర్క్ సమస్యవల్ల కొన్ని చోట్ల యాప్‌డౌన్‌లోడ్ ఆలస్యమైంది. ఫలితంగా తొలిరోజు ఆలస్యంగానే హాజరు నమోదైంది.పలు కార్యాలయాల్లో ఉన్న తాళికారులు..జిల్లా కలెక్టర్లు. ఉద్యోగులు యాప్ ద్వారా హాజరు నమోదు చేసే అం శంపై అవగాహన కల్పించారు.సాంకేతిక సమస్య వల్ల యాప్ డౌన్‌లోడ్ చేసుకోలేని ఉద్యోగులు తిరిగి రిజిస్టర్‌లోనే హాజరు నమోదు చేసారు. ఏపీ సచివాలయం, హెచ్‌వోడీ కార్యాలయాల్లోను ఉద్యోగులు 10గంటలకే హాజరు నమోదు చేసారు. జిల్లా కలెక్టర్లు, ఇతరజిల్లా కార్యాలయాల్లో కొన్నిచోట్ల ఇబ్బందులు తలెత్తాయి. సాంకేతిక సిబ్బంది సాయంతో వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నించారు.మరో వైపు గ్రామీణ ప్రాంతాల్లోని ఉద్యోగులు జనవరి 16నుంచి మొబైల్ యాప్ ద్వారానే హాజరు నమోదు చేయాలని ఆదేశించింది.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుం టున్న ఎంఎల్‌సి కడియం శ్రీహరి, మహిళా కమిషన్ చైర్మెన్ సునీత లక్ష్మారెడ్డి

# శ్రీకాళహస్తీశ్వరుని సేవలో తెలంగాణ అతిథులు

**శ్రీకాళహస్తి,జనవరి 3 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాలహస్తీశ్వరాలయానికి మంగళవారం తెలంగాణాకు చెందిన ప్రముఖులు విచ్చేసారు.వారికి ఆలయ మర్యా దలతో ప్రోటోకాల్‌మేరకు దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ వికె సాగర్ బాబు ఆదేశాలతో అధికారులు స్వాగతం ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్నన కాలసర్పదోష నివారణ పూజలకు విశేష స్పందన వస్తుంది. ముఖ్యంగా తెలంగాణకు చెందిన ప్రముఖులు ఇక్కడి శివయ్య సేవలో పాల్గొన్ని పూజలు జరిపించుకుంటున్నారు.అలాగే పొరుగున ఉన్న కర్నాటక,తమిళనాడు నుంచి తండోపతండాలుగా అతిథులు హాజరై కాలసర్పదోష నివారణ పూజలు జరిపించుకుంటున్నారు.ఈ నేపథ్యంలో మాజీ మంత్రి ప్రస్తుత ఎంఎల్‌సి కండియం శ్రీహరి కుటుంబసభ్యులతో వచ్చారు. ఆయన ఇక్కడ నిర్వహించే కాలసర్పదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. ఆలయాధికారులు వెంటనే ఏర్పాట్లు చేసారు. ప్రత్యేక విఐపిలకు అందించే అవకాశంలో భాగంగా ప్రత్యేక పూజల టిక్కె ట్లును కొనుగోలు చేసి సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద పూజలు జరిపించారు.కాగా తెలంగాణ మహిళా కమిషన్ చైర్మెన్ సునీత లక్ష్మీరెడ్డి శ్రీకాళహ స్తీశ్వరుని సేవలకు వచ్చారు.దక్షిణ గోపురం వద్ద వేదపండితులచే స్వాగతంపలికిన అధికారులకు తాము రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. అధికారులు వెంటనే ఆమెకు సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద ఏర్పాట్లు చేసారు. తరువాత అతిథులకు స్వామి అమ్మవార్ల ఆలయం వద్ద అంతరాలయం దర్శనం ఏర్పాటు చేసారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వారికి వేదపండితులచే ప్రత్యేక ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు అందించారు. దేవస్థానం తరుపున స్వామి అమ్మవార్ల చిత్ర పటాలను అందించారు.వారికి ఏర్పాట్లును ఎఇఓ ప్రసాద్ పర్యవేక్షించారు.

# ఆ'మంచి'రాకతో..ఫుల్ జోష్‌లో వైసీపీ క్యాడర్



**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** పర్చూరులో వైసీపీకి గెలుపు అంతా తేలిక్కాదు అనేది గతం ఇప్పుడు ఆమంచి రాకతో వైసీపీ క్యాడర్‌లో కొత్త జోష్ కనపడుతోంది. గతంలో వైసీపీకి పర్చూరు ఓ కొరకరాని కొయ్యగా ఉండే పర్చూరు కంచుకోటని బద్దలు కొట్టాలని ఇంఛార్జీగా ఆమంచిని పంపటంతో సమీకరణాల మారి వైసీపీకి విజయావకాశాలు మెరుగయ్యాయి. గతంలో రెండు దఫాలు అభ్యర్థులను ఎన్నికల సమయంలో మర్చటంతో వైసీపీ గెలుపు ముగింట చతికిలపడింది. అందులోనూ ఈ సారి బలంగా పాతుకుపోయిన టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుపై గెలవడం అంత తేలిక్కాదు అని వైసీపీ అదినాయకత్వం భావిస్తోంది. దీంతో పాటు ప్రతి మండలంలో రెండు వర్గాలు విడిపోయిన క్యాడర్‌ను గాడిన పెట్టడంతో పాటు కలగా మిగిలిన పర్చూరు గడ్డ మీద వైసీపీ జెండా ఎగరేయడానికి వైసీపీ అధిష్టానం పెద్ద వ్యూహమే రచించి ఆమంచి రూపంలో పర్చూరులో గెలుపు గుర్రాన్ని దింపి ఫ్యాన్ స్పీడుగా తిప్పాలని వైసీపీ ప్లాన్ వేసింది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో బలమైన రాజకీయ నేపథ్యం, అనుచరగణం ఉన్న మాస్ లీడర్ చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచిని పోటీలో నిలపటంతో వైసీపీ అనూహ్యంగా పుంజుకున్నట్లయింది. దీంతో రాబోయే ఎన్నికల్లో పోటీ ఆసక్తికరంగా రసపట్టుగా జరగనుంది. దీంతో ఆమంచి తన చాణక్యంతో పర్చూరు గెలుపు తీరాలు దాటిస్తాడని రాష్ట్ర నాయకత్వం భావిస్తుంది.

**సమీకరణాలు ఇలా:** 2,19,427 ఓటర్లు కల పర్చూరులో కమ్మ సామాజిక వర్గానిదే ఆదిపత్యం. 2014,2019 ఎన్నికల్లో బలమైన కమ్మ అభ్యర్ధిని వైసీపీ పోటీలోకి దిం పినా విజయం అందుకోలేకపోయింది. దీంతో ఈ సారి కాపు అభ్యర్ధిని నిలిపి నట్లయింది. దీంతో కుల సమీకరణాలు మారుతున్నాయి. ఏలాగు ఎస్సీ,ముస్లీం, రెడ్ల సామాజిక ఓటర్లు వైసీపీ వైపు మొగ్గు చూపే అవకాశ ం ఉంది. కాబట్టి బీసీ ఓటర్లను ఆకట్టుకుంటే గెలుపు అవకాశాలు మెరుగఅవ్వనున్నాయి. దీంతో పాటు ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సందర్భంలో అధిక సంఖ్యలో మహిళలు వైసీపీ వెంట నడిస్తే ఆమంచి గెలుపు నల్లేరు మీద నడక అవుతుందనేది విశ్లేషకుల అంచనా. ప్రతి మండలంలో రెండు వర్గాలుగా విడిపోయి క్యాడర్‌ను గాడిన పెటట్డంతో పాటు, గతంలో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిని దూరంగా ఉంచి అసంతృప్తి క్యాడర్‌ను కలుపుకొని ముందుండి నడిపిస్తే పర్చూరు గడ్డ ఆమంచి అడ్డా అవుతుంది అనటంలో ఏ మాత్రం సందేహం లేదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్
నెం.95/డి.బి/2022-23, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన 30.12.2022
కాకినాడ జిల్లా, కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్, కాకినాడ శాఖలో 1 పని, అంచనా విలువ: రూ.15.00లక్షలు. CSR Reliance funds/2019-20 నిధుల క్రింద టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 05.01.2023 సా.4.30 గం. నుండి http://tender.apeprocurement.gov.in లో చూడవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, పి.ఆర్.ఐ.డివిజన్, కాకినాడ.
DIPR.No.7325/CL/Advt/1/1/2022-23 తేదీ: 03.01.2023

వార్త

గురువులేని బడి, దేవుడు లేని గుడి,
మనసులేని మనిషి సమానం.
-జాన్ లాసెటర్
-సత్యసాయి బాబా

# 'ధరణి' కష్టాలు గట్టెక్కేదెప్పుడు?

భూ హక్కుల రికార్డును పక్కాగా నిర్వహించడంతోపాటు భూమి బదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పు లుచేసి భూ యజమానులకు హక్కు పత్రం ఇచ్చి, భరోసా కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కొత్త రెవెన్యూ చట్టం ఇంతకాలమైనా బాలారిష్టాల నుంచి బయటపడలేకపోతున్నది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది భూ యజమానులు ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయాల చుట్టూ నెలల కొద్దీ తిరుగుతున్నా సమస్యలకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుందో? ఎవరు చేస్తారో? తెలియని మీమాంసలో కొట్టుమిట్టాడుతున్నారు. దీనిని ఆసరాగా తీసుకొని కొందరు దళారులు మరికొందరు అవినీతి అధికారులు వేలాది రూపాయలు లంచాలు వసూలు చేసుకుంటున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో భూముల విలువలు ఊహించిన రీతిలో పెరగడంతో లక్షల్లో లంచాలు డిమాండ్ చేస్తున్నారు. కొన్నిసార్లు అవినీతి నిరోధక శాఖకు పట్టుబడిన సంఘటనలు కూడా వెలుగు చూశాయి. వాస్తవంగా రెవెన్యూశాఖలో పేరుకు పోయిన అవినీతికి చెక్‌పెట్టే పారదర్శకత్వంతో కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టినధరణిపోర్టల్ సమస్యల వలయంగా మారుతున్నది. ఇప్పటికే ఇది ప్రభుత్వ దృష్టికి రావడంతో గుర్తించి గత యేడాది జూన్ 14వతేదీన మెదక్‌జిల్లా ములుగుగ్రామంలో ఆర్థికమంత్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శితోపాటు పలువురు ఉన్నతాధికారులు రైతులతో సమావేశమై వారిసమస్యలపై సమగ్రంగా చర్చించి దరఖాస్తులు తీసుకున్నారు. ఆ చిన్న గ్రామంలోనే మొత్తం రెండువందల డెబ్భైకిపైగా దరఖాస్తులు వచ్చాయి. అందులో కొన్నిపరిష్కారం అయ్యాయనే చెప్పొచ్చు. ధరణిలో ఇప్పటివరకు అందుబాటులో ఉన్న ముప్పైమూడు మాడ్యూల్స్‌తో వివిధ భూసమస్యలు పరిష్కారం అవుతున్నాయి. కానీ భూములు కొనుక్కున్న హక్కుదారులకు సంబంధించి మాడ్యూళ్లు అందుబాటులో లేకపోవడం ఇబ్బందిగా మారుతున్నది. ధరణిలో భూవివరాలునమోదు చేసేటప్పుడు అధికారులు సమగ్రంగా పరిశీలించకపోవడంవల్ల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ధరణి పోర్టల్ ఇచ్చినమాడ్యూళ్లలో తాజాగా హక్కుదారు పేరునునమోదు చేసేందుకు ఆప్షన్‌లేకపోవడం కూడా అర్హులైన యజమానులు ఆందోళన చెందుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో భూ యజమానులు రెవెన్యూ కార్యాలయాల ముందు ఆందోళనలకు దిగిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. సంస్కరణలు, చట్టాలు ఏవితెచ్చినా అవిప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. కష్టనష్టాలను సమగ్రంగా అధ్యయనం చేసి ఆచరణసాధ్యమవుతుందా? అందుకు తగిన సిబ్బంది ఉందా? వారికి ఏమేరకు నైపుణ్యం ఉంది? తదితర అంశాలు పరిగణనలోకి తీసుకొని చట్టాలు చేయాలి. అంతేకాదు వీటివల్ల ఉత్పన్నమయ్యే కొత్త సమస్యలకు పరిష్కారం ఏమిటి? ఎవరు పరిష్కరిస్తారు? తదితర కోణాల్లో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఈ చట్టం తెచ్చేముందు రాబోయేసమస్యల గురించి అంతగా పట్టించుకున్నట్లు లేదు. రెవెన్యూ రికార్డుల విషయంలో ఆది నుంచి భూయజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇప్పుడే కాదు భూములకు సంబంధించి గత పాలకులు కూడా ఎన్నోచట్టాలుచేశారు, సవరణలు చేశారు. కానీ సమస్యలు పెరుగుతున్నాయే తప్పతగ్గలేదని చెప్పొచ్చు. దశాబ్దాల తరబడి వేలాది కేసులు న్యాయస్థానాల్లో కొనసాగుతూనేఉన్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణిపోర్టల్ కొత్త చట్టం రికార్డుపరంగా ఎంతో ప్రయోజనం చేకూర్చేలా కన్పిస్తున్నా ఆచరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. క్షేత్రస్థాయి అధికారులు చేసిన చిన్నచిన్న పొరపాట్లకు రైతులు నెలలతరబడి కార్యాలయాల చుట్టూ తిరిగి సమయాన్ని వృధా చేసుకోవడమే కాదుఎంతో వ్యయం చేసుకుంటున్నారు. రికార్డుల్లో జరిగిన పొరపాట్లకు ఇప్పటికీ కొందరు రైతులు ప్రభుత్వం నుంచి పొందాల్సిన రైతు బంధులాంటి పథకాల ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. అయినా అస్తవ్యస్తంగా ఉన్నభూరికార్డుల హక్కులను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త రెవెన్యూచట్టం ఆహ్వానించదగినదే. భూరికార్డుల నిర్వహణలో అధునాతనమైన పరిజ్ఞానాలను వినియోగించి పట్టాదారు పాసుపుస్తకాల జారీలోజాప్యాన్ని నివారించడం, రెవెన్యూశాఖలో అవినీతిని నిర్మూలించడమే లక్ష్యంగా ఈ చట్టాన్ని తీసుకువచ్చిన మాటవాస్తవమే కావచ్చు. ఏకగవాక్ష విధానం ద్వారా భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, పట్టాల జారీఅన్నీ ఒకేరోజు, ఒకే కార్యాలయంలో జరిగేలా నిబంధనలను ఈచట్టంలో పొందుపరిచారు. ఇది తప్పులు లేకుండా, పొరపాట్లు జరగకుండా అమలు అయితే భూ యజమానులకు ఎంతోమేలు జరుగుతుంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అలాలేవు. ఒక్క నెంబరు పొరపాటుగాపడినా, పేరులో ఒక అక్షరం తప్పుగా దొర్లినా వాటిని సరిదిద్దుకోవడానికి నెలలతరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం పట్ల గ్రామాల్లో ఉన్న రైతులకు అంతగా అవగాహన లేకపోవడంతో కొత్త దళారులు పుట్టు కొచ్చారు. గతంలో వందల్లో అయిపోయే పని ఇప్పుడు ఏకంగా వేలుకాదు కొన్ని సందర్భాల్లో లక్షలరూపాయలు చేతులు మారుతున్నాయి. అవినీతి మరింతగా పెరిగిపోతున్నది. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకొని క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను స్వతంత్ర ఏజెన్సీల ద్వారా తెప్పించుకోగలిగితే వాస్తవాలు తెలుస్తాయి. భూముల విషయంలో ఏ నిర్ణయం తీసుకున్నా అన్ని కోణాల్లో ఆలోచించి అడుగులు వేయాలి. గతంలో ఈ విషయంలో జోక్యం చేసుకొని చేతులే కాదు, ఒళ్లు కాల్చుకున్న పెద్దలున్నారు. అవన్నీ దృష్టిలో ఉంచుకోవాలి.

సరైన సమయంలో, సరైన క్షణంలో పలికిన పలుకు తరతరాలు నిలుస్తుంది.



థామస్ కార్లైల్

మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాలమీదనే చెబితే సమాజం నిలబడటం కష్టం.



బాల్జాక్

## ప్రజావాక్కు



### ప్రభుత్వ అపసవ్య విధానాలు

దేశంలో కోట్లాది గ్రామీణశ్రామికులకు కనీస ఉపాధిని గ్యారంటీ చేసే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి ప్రభుత్వఅపసవ్య విధానాలుశాపంగా మారాయి. ఉపాధిహామీ నిధులను సకాలంలో విడుదల చేయకుండా కేంద్రప్రభుత్వం కాలయాపన చేస్తోంది. దాదాపు రూ.10 వేల కోట్ల బకాయిలను కేంద్రంచెల్లించాలని పార్లమెంట్‌కు ప్రభుత్వంవెల్లడించిన గణాంకాలే తెలుపుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన బకాయిలు ఇప్పటివరకు రూ.700కోట్లకు చేరుకుంది. కరోనా లాక్‌డౌన్లతో పట్టణాల్లోఉపాధిపోయాక ఉపాధిహామీ ప్రాధాన్యత పెరిగింది. వ్యవసాయ సంక్షోభం, భారీ యంత్రాల ప్రవేశంతో వ్యవసాయ కార్మికుల పనిదినాలు తగ్గిపోయి ఉపాధి హామీ అవసరం పెరిగింది. ఈ నేపథ్యంలో గతేడాది రూ.93వేల కోట్లుగా ఉన్న బడ్జెట్ ఈ సంవత్సరం రూ.73వేల కోట్లకు తగ్గిపోయింది. ఈ ఉపాధిహామీ పథకం నెమ్మదించడంవలన పట్టణాలపై ఒత్తిడి పెరుగు తుందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### మారుతున్న పరిస్థితులు

ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశంలో జనాభా రీత్యా యువతీయువకుల సంఖ్య ఎక్కువగా ఉంది. అందులో ప్రతిభ కనపరిచిన విద్యావంతులైన యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ విదేశాల బాట పడుతున్నారు. విదేశాలకు వెళ్లి లక్షలాదిరూపాయలు సంపాదిస్తున్నందుకు తల్లిదండ్రులకు సంతోషంగానే ఉంటుంది. అయితే వారు తమ ఉద్యోగాల్లో, వ్యాపారాలతో కొద్దికాలంలోనే బిజీ కావడంతో రాకపోకలు క్రమంగా తగ్గిపోతాయి. తల్లిదండ్రులు మన దేశంలో ఒంటరి వారు అవుతున్నారు. భౌతికంగా, మానసికంగా తమ సంతానం క్రమంగా దూరంకావడం తట్టుకోలేనిస్థితి. దీనికితోడు అనారోగ్యంతో ఆస్పత్రిపాలైతే సమస్యరెట్టింపుఅవుతుంది. అందుకే అన్ని పరిణామాలకు మానసికంగా సిద్ధం కావాలి.

-డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్, వరంగల్

### బస్సుల సంఖ్యను పెంచాలి

విజయవాడ నుంచి రాయచూర్‌కు ఎక్కువ బస్సులు నడుపుటకుచర్యలుతీసుకోవాలి. కర్ణాటకప్రాంతమైన రాయచూర్ నుంచి విజయవాడ పరిసర ప్రాంతాల ప్రజలకు సత్సంబంధాలు ఉన్నాయి. విజయవాడ నుంచి రాత్రిపూట బస్సులు తక్కు సంఖ్యలో తిరుగుతున్నాయి. అందువల్ల ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం బస్సుల సంఖ్యను పెంచాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### రీయింబర్స్‌మెంట్ ఫీజ్

గత రెండు విద్యాసంవత్సరాలకు ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయకపోవడంతో దాదాపు 16లక్షల మంది విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఫీజు చెల్లించలేదని కాలేజీలు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు పైచదువులు చదవడానికి మార్గం లేకుండాపోతుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విద్యార్థులు తల్లిదండ్రులు రెండుఏళ్ల తరబడిగా నిరీక్షిస్తున్నారు. అప్పు చేసి ఫీజుచెల్లించిన వారు వడ్డీలు కట్టుకుంటూ రీయింబర్స్‌మెంట్ కోసంఅధికారుల చుట్టూతిరుగుతున్నారు. 2019-20, 2020-21విద్యాసంవత్సరాలకు రూ.3,350కోట్లకు పైగా రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ బకాయిలు అధికారిక లెక్కలే చెబుతున్నాయి. గతవిద్యాసంవత్సరానికి సంబంధించి టోకెన్లు జారీచేసి నెలలు గడుస్తున్నాఇప్పటివరకు విద్యార్థులఖాతాలోనగదు జమకాలేదు.

- సభావట్ కళ్యాణ్, కర్నూల్

### రైతు రాజ్యంతోనే భారత్ అభివృద్ధి

భూమాతనే నమ్ముకొని పొద్దస్తమానం కష్టపడడమే వారికి తెలుసు. ప్రకృతి కన్నెర్రచేసినా, కాలంకలిసి రాకున్నా నష్టపోయేది తిప్పల పాలయ్యేది రైతులే. మట్టిని నమ్ముకొని బురదలో నుంచి బువ్వను ఈ సమాజానికి అందించడానికి రైతు కష్టం అంతా ఇంతాకాదు. తన శక్తినంతా ధారబోసి చీడపీడల నుంచి పంటను రక్షించడానికి పడరాని పాట్లు పడుతూ లాభాలు లేకపోయినా భూమిని నమ్ముకుని సమాజానికి అన్నంపెట్టే దేవుళ్ళు రైతులు. రైతులను రాజులుగా మారుస్తామని చెప్పే పార్టీలే తప్పా రైతుల కోసం వారి భద్రత కోసం, సంక్షేమం కోసం ఆలోచించిన వారెవరూ లేరు. రైతు బిడ్డగా రైతు గోసలు తెలిసిన తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణలో చేపట్టిన రైతు సంక్షేమ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా అనుసరించేలా చేశారు.

-సంపత్ గడ్డం, కామారెడ్డిజిల్లా

### ప్రభుత్వం నిలిచేనా!

చాన్నాళ్ల తరువాత ఒక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అయితే ఈ ప్రభుత్వంపూర్తికాలం అంధకారంలో ఉండగలదా అనేది అనుమానం. ఎందుకంటె కేంద్రంలో పనిచేస్తున్న బిజెపిప్రతిపక్ష ప్రభుత్వాలను కూలగొడుతూ వస్తోంది. ఇప్పటికే 8 రాష్ట్రాలలో ఆ పని చేసి తమ ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకుంది. హిమాచల్‌ప్రదేశ్‌లోనూ అలాంటి ప్రయత్నం తప్పక చేసి తీరుతుంది బిజెపి. అందుకని ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పతానవస్థలో పంచదార పరిశ్రమ!

**చెరకు విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం ఉండరాదని కర్మాగారాల యాజమాన్యాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. రైతు సంఘాల వాదనను పరిగణనకు తీసుకున్న సుప్రీంకోర్టు చెరకు ఉత్పత్తి ఖర్చుల్లో హెచ్చుతగ్గులు రావడం సహజం. ఖర్చులు అధికంగా ఉన్న రాష్ట్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం సలహా ధరను సూచించవచ్చు అని 2006లో తీర్పు వెలువరించింది. ఫ్యాక్టరీలు వెనక్కు తగ్గినా, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం సలహాధరను నిర్ణయించడంలో విఫలమయ్యాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరకుకు గిట్టుబాటు ధర సూచించే అవకాశాలు కనుచూపుమేరలో కనిపించకపోవడంతో రైతులు క్రమక్రమంగా చెరకు సాగుకు స్వస్తి చెపుతున్నారు. ఫలితంగా చెరకు ఉత్పత్తి గణనీయంగా పడిపోయింది.**

దాసరి ఆళ్వారస్వామి

ప్రజలకు తీపిని పంచి, పరిశ్రమలకు లాభాల పూలు పూయించిన పంచదార పరిశ్రమ పతనావస్థకు చేరుకుంది. తెలుగురాష్ట్రాల్లోని పంచదార పరిశ్రమలు దాదాపు 70 శాతం మూతపడటమే అందుకు తార్కాణం. తెలంగాణ రాష్ట్రం విడిపోకముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 38 చక్కెర కర్మాగారాలు పంచదారను ఉత్పత్తి చేస్తుండేవి. రాష్ట్రాలు విడిపోయాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలోకి 28, తెలంగాణ రాష్ట్ర పరిధిలోకి 10 వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ పరిధిలో ప్రస్తుతం ఐదు ఫ్యాక్టరీలు, తెలంగాణ పరిధిలో ఏడు ఫ్యాక్టరీలు అరకొరగా క్రషింగ్ జరుపుతున్నాయి. 26 ఫ్యాక్టరీలు మూతపడటానికి ప్రధాన కారణం వాటికి అవసరమైనంత చెరకు సరఫరా కాకపోవటమే. సహజంగా సెప్టెంబరు రెండవ వారం నుంచి చెరకు సీజను ప్రారంభమై, మరుసటి యేడాది ఆగస్టుతో ముగుస్తుంది. నవంబరు నాటికి క్రషింగ్ ముమ్మరమవుతుంది. అలాంటిది ఈ యేడాది క్రషింగ్ జరపాలనుకుంటున్న కర్మాగారాలకు కూడా అవసరమైనంత చెరకు సరఫరా కాదన్న విషయం నగ్నసత్యం. అందుకే ఆలస్యంగా క్రషింగ్ ప్రారంభిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 28 ఫ్యాక్టరీలలో 18 ప్రైవేట్ యాజమాన్యం కింద నడిచేవి. 10 మాత్రం సహకార రంగంలోనివి. ప్రయివేట్ యాజమాన్యం పరిధిలోని సంకిలి, తాడువాయి, ఉయ్యూరు, యస్.ఆర్ పురంలోని ప్రైవేట్ ఫ్యాక్టరీలు మాత్రం క్రషింగ్‌కి సిద్ధమవుతుండగా, చోడవరంలోని సహకార రంగం ఫ్యాక్టరీతో కలుపుకొని ఆంధ్రాలో ఐదు ఫ్యాక్టరీలు మాత్రం క్రషింగ్ జరపబోతున్నాయి. తెలంగాణ ప్రాంతంలోని 10 ఫ్యాక్టరీలు ప్రైవేట్ యాజమాన్యం కింద నడిచేవే. వాటిలో ఏడు ఫ్యాక్టరీలు అరకొరగా క్రషింగ్ జరపబోతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 28 కర్మాగారాలకు ఐదు మాత్రమే క్రషింగ్‌కి సిద్ధంకాగా, తెలంగాణ రాష్ట్రంలోని 10ఫ్యాక్టరీలలో ఏడు క్రషింగ్‌కి సిద్ధమై, చెరకు సాగులో ముందుండటం విశేషం. శ్రీకాకుళంజిల్లా, లచ్చయ్యపేటలోని య.సి.యస్. షుగర్స్, తూర్పు గోదావరి జిల్లాలోని నవభారత్ షుగర్స్, సర్వారాయ షుగర్స్, పశ్చిమ గోదావరి జిల్లా చాగల్లులోని జైపూర్ షుగర్స్, తణుకులోని ఆంధ్ర షుగర్స్, భీమడోలులోని ఆంధ్ర షుగర్స్, కృష్ణాజిల్లా నాయుడు పేటలోని యం.పి షుగర్స్ చిత్తూరు జిల్లా, సుద్దాలగుంట రెండు యూనిట్లు, పుంగనూరులోని కె.డి.బి. షుగర్స్ కర్మాగారాలు క్రషింగ్ జరిపే అవకాశాలు కనిపించడం లేదు. ఇక సహకార రంగంలో ఆంధ్రలో 10ఫ్యాక్టరీలు ఉండగా, విశాఖపట్నం జిల్లా, పరవాడలోని సహకార కర్మాగారం మాత్రం క్రషింగ్‌కి సిద్ధమవుతోంది. ఏటికొప్పాక, తాండవ, విజయరామ, కొవ్వూరు అనకాపల్లి, చిత్తూరు, జంపని, కడప, గాజుల మాండ్యంలోని సహకార కర్మాగారాలు క్రషింగ్ ప్రారంభించడానికి



అవసరమైన చెరకు లభ్యం కాదని చెబుతున్నారు. ఇక తెలంగాణ లోని కాకతీయ షుగర్స్, మధుకాన్ షుగర్స్, కృష్ణవేణి షుగర్స్, గణపతి షుగర్స్, జహీరాబాద్ షుగర్స్ కర్మాగారాలతో పాటు గాయత్రి షుగర్స్ రెండు యూనిట్లు క్రషింగ్ కొనసాగించే అవకాశాలున్నాయి. కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టి వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించిన పంచదార కర్మాగారాలు మూతబడటానికి మూలకారణం చెరకు కొరతే. పంచదార ఫ్యాక్టరీలు మూతబడటం వల్ల నష్టం ఎవరికి?అనే ప్రశ్న తలెత్తక మానదు. రైతులకే నష్టం అనే మాట తరచుగా ఒకప్పుడు వినిపించేది. ఇప్పుడు ఫ్యాక్టరీలకే నష్టం అన్న విషయం స్పష్టమైపోయింది. ఆ తర్వాత ప్రభుత్వాలకు. చెరకు రైతు కష్టజీవి. ఆరుగాలం శ్రమించి, ప్రజలకు అవసరమైన పంటలు పండించి, అందించడం అతని దినచర్య. అలాంటి పంటల్లో చెరకు ఒకటి, చెరకు పంట వల్ల సమకూరే ఆదాయం మరొక పంట ద్వారా రాదన్న విషయం ఒకప్పుడు నిజం. ఇప్పుడు అంతకన్నా అదనపు ఆదాయం, తక్కువ కాలంలో ఫలితాన్నందించే పంటలు అనేకం రైతుకు అందుబాటులోకి వచ్చాయి. 20ఏళ్ల క్రితం చెరకు లాభసాటి పంటే. ఇప్పుడు నష్టాల పంటగా ముద్ర వేసుకుంది. అందుకు కారణం ప్రభుత్వాలు, ఫ్యాక్టరీలు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర గిట్టుబాటు కావడం లేదు. టన్ను చెరకు ఉత్పత్తి వ్యయం రూ.4000లకు మించినట్లు అనేక గణాంకాలు సూచిస్తున్నాయి. కానీ మద్దతు ధర నిర్ణయించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమై రూ. 2,821లుగా నిర్ణయించింది. ఈ ధర ప్రకారం చెరకు పండించిన రైతు ప్రతి టన్నుకు రూ.1100 నష్టపోతున్నాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరాసరి చెరకు దిగుబడి ప్రకారం ఎకరానికి సుమారుగా 33 టన్నులు పండించిన రైతు ఎకరానికి సుమారుగా రూ.40వేల వరకూ నష్టపోవలసి వస్తుంది. ఇలాంటి భారీ నష్టాలను తట్టుకోగల శక్తి రైతులకు లేదు. కేంద్రం నిర్ణయించిన మద్దతు ధర గిట్టుబాటు కావడం లేదని 20ఏళ్ల క్రితం రైతు సంఘాలు ఆందోళన చేశాయి. వారి ఆందోళన సమంజసమని భావించిన రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సలహా ధరసూచించి, ఆ అదనపు ధరనుఫ్యాక్టరీల నుంచి ఇప్పించే చారిత్రాత్మక విధానం అమలుచేసింది. ఇది ఫ్యాక్టరీ యాజమాన్యాలకు కంటకప్రాయమైంది. చెరకు విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం ఉండరాదని కర్మాగారాల యాజమాన్యాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. రైతు సంఘాల వాదనను పరిగణనకు తీసుకున్న సుప్రీంకోర్టు చెరకు ఉత్పత్తి ఖర్చుల్లో హెచ్చుతగ్గులు రావడం సహజం. ఖర్చులు అధికంగా ఉన్న రాష్ట్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం సలహా ధరను సూచించవచ్చు అని 2006లో తీర్పు వెలువరించింది. ఫ్యాక్టరీలు వెనక్కు తగ్గినా, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం సలహాధరను నిర్ణయించడంలో విఫలమయ్యాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరకుకు గిట్టుబాటు ధర సూచించే అవకాశాలు కనుచూపుమేరలో కనిపించకపోవడంతో రైతులు క్రమక్రమంగా చెరకు సాగుకు స్వస్తి చెపుతున్నారు. ఫలితంగా చెరకు ఉత్పత్తి గణనీయంగా పడిపోయింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఐ.ఐ.డి ఫ్యాక్టరీ లిమిటెడ్, ఆంధ్రషుగర్స్, కె.సి.పి.షుగర్స్, యన్.యన్.జె షుగర్స్, చోడవరం షుగర్స్ కర్మాగారాలు మాత్రమే క్రషింగ్ కొనసాగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మిగిలిన 23 ఫ్యాక్టరీలు మూతబడ్డాయి. ●

# పాఠశాల విద్యలో ఉపాధ్యాయుల కొరత

మోటె చిరంజీవి

పాఠశాల విద్యారంగంలో నెలకొన్న మౌలిక వసతుల కొరత వల్లే విద్యార్థులు బడికి దూరమవుతున్నారని, నాణ్యమైన విద్య అందడం లేదని గతంలో అనేక అధ్యయనాలు చాటాయి. ప్రస్తుత పరిస్థితుల్లో మౌలిక వసతులతోపాటు మానవ వనరుల కొరత తీవ్రంగా ఉందని యునెస్కో ఆధ్వర్యంలో వెలువడిన విద్యా నివేదిక 2021 చాటుతోంది. ఆ నివేదిక ప్రకారం దేశంలో మొత్తం 15.51 లక్షల పాఠశాలలు ఉండగా, వాటిలో 21.83 కోట్ల మంది విద్యార్థులు చదువుతున్నారు. 91.30 లక్షల మంది ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. అందులో ఏడు శాతం ఏకోపాధ్యాయ పాఠశాలలే కావడం గమనార్హం. ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఖ్య యేటా పాఠశాలల్లో తగ్గుతూ ఉంది. పాఠశాలల్లో విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి 26:1 క్షేత్రస్థాయిలో పరిస్థితి ఉంది. ప్రధానంగా ప్రాథమికోన్నత పాఠశాలలోనే ఉపాధ్యాయుల కొరత అధికంగా ఉంది. ప్రాథమికోన్నత పాఠశాలల్లో గణితం, సైన్స్, సోషల్, భాషా సబ్జెక్టులను బోధించేందుకు తప్పనిసరిగా అధ్యాపకులు ఉండాల్సి ఉన్నా క్షేత్రస్థాయిలో అలాంటి పరిస్థితి లేకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు. నీతి ఆయోగ్ 2019లో విడుదల చేసిన పాఠశాల విద్యానాణ్యత సూచీ ప్రకారం దేశంలో ఎనిమిదో తరగతి చదివే విద్యార్థుల్లో కేవలం 30 శాతానికే గణితంలో ప్రావీణ్యం ఉందని తేలడం వంటి ఉదంతాలే ఇందుకు నిదర్శనం. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉండటం, విద్యావ్యవస్థపై ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. 2019 లెక్కల ప్రకారం మధ్యప్రదేశ్‌లో 20177, ఉత్తరప్రదేశ్‌లో 17,683 బడులు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా పనిచేస్తున్నాయి. దేశంలోని పాఠశాలల్లో ఇప్పుడున్న విద్యార్థుల నిష్పత్తికి సుమారుగా 11.16 లక్షల మంది ఉపాధ్యాయుల అవసరం ఉంటుందని యునెస్కో స్పష్టం చేసింది. అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 3.23 లక్షలు, బీహార్‌లో 2.22 లక్షలు, మధ్యప్రదేశ్‌లో 87,630, పశ్చిమబెంగాల్‌లో 84,912 మంది ఉపాధ్యాయుల కొరత ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో 27,398 మంది ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. గత దశాబ్దకాలంలో అనేకరాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయ నియామకాలను విస్మరించాయి. అనేక పాఠశాలల్లో విద్యావలంటీర్లతో సరిపెడుతూ ఉన్నారు. మిజోరం, ఒడిశా, మధ్యప్రదేశ్, పంజాబ్, జార్ఖండ్ వంటి రాష్ట్రాల్లో ప్రత్యక్ష



నియామకాలు చేపట్టడం లేదు. ఏళ్లతరబడి ఒప్పంద ఉపాధ్యాయులు, విద్యావలంటీర్లతో సరిపెడుతుండడంతో విద్యా వ్యవస్థ గాడి తప్పుతోంది. ఈ క్రమంలో సర్కారీ విద్యావ్యవస్థను బలహీనపరుస్తూ, పరోక్షంగా ప్రైవేట్ పాఠశాలల విశృంఖల విద్యావ్యాపారానికి ప్రభుత్వాలే కారణమవుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయ నియామకాలు లేకపోవడంతో ఈ వృత్తిలోకి రావడానికి ఆసక్తి సన్నగిల్లుతోంది. కొన్ని విద్యా సంవత్సరాల్లో ఉపాధ్యాయ వృత్తి విద్యా కోర్సయిన బిఎడ్‌లో భారీగా సీట్లు మిగిలిపోవడమే అందుకు నిదర్శనంగా నిలుస్తోంది. కరోనా మహమ్మారి కారణంగా గ్రామీణ ప్రాంతాల్లోని అనేక ప్రైవేట్ పాఠశాలలు మూతపడ్డాయి. ఆయా పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మరోమార్గం లేక ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు ముందుకొస్తున్నారు. హరియానాలో 2020వ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల మంది విద్యార్థులు ఉండగా ఈ యేడాది వారి సంఖ్య 25లక్షలకు పెరిగింది. అయిదు లక్షల మంది విద్యార్థులు అదనంగా చేరారు. ఈ యేడాది తెలంగాణలో సుమారు రెండు లక్షలకుపైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోకి అదనంగా వచ్చి చేరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలో 69,15,241 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వరంగ విద్యాసంస్థల్లో 33,03,699 మంది, ఎయిడెడ్ 90,601 మంది, ప్రైవేట్ సంస్థల్లో 35,14,380 మంది విద్యార్థులు ఉన్నారు. రాష్ట్రంలో ఇప్పటికీ 18వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో విద్యార్థులు ఉపాధ్యాయుల నిష్పత్తి 22:1గా ఉన్నప్పటికీ, ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత ఉంది. రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ పరిణామాలతో ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయులపై మరింత భారం పడే అవకాశం ఉంది. విద్యాశాఖ యంత్రాంగం ముందుగా నే స్పందించి ప్రణాళికబద్ధమైన కార్యాచరణతో, ఉపాధ్యాయుల కొరత తలెత్తకుండా జాగ్రత్తపడాల్సిన అవసరం ఉంది. విద్యార్థుల సంఖ్య పెరగడంతో మూతపడిన సర్కారీ బడులు మళ్లీ తెరుచుకుంటున్న తీరు ప్రభుత్వ పాఠశాలలకు మంచి రోజులు వస్తున్నాయనేందుకు సూచికగా కనిపిస్తోంది. ఈ క్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాఠశాల విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. తాత్కాలిక విద్యావలంటీర్లతో కాలం గడపకుండా తక్షణమే ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ●

# సూకీ జీవితకాల నిర్బంధం అమానవీయం

జె.జె.సి.పి. బాబూరావు

మయన్మార్ ప్రజాస్వామ్య ఉద్యమకారిణి, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, నేషనల్ లీగ్ ఫర్ డెమోక్రసీ అధినేత్రి ఆంగ్‌సాక్ సూకీ ప్రజాస్వామ్య మయన్మార్‌కోసం ఉద్యమిస్తూ సైనిక జుంటా ప్రభుత్వంచే అన్యాయంగా అత్యధిక కాలంపాటు నిర్బంధంలో కొనసాగుతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఆమె నేటికీ కూడా నిర్బంధమే ఒక జీవితంగా జీవిస్తున్నారు అని పేర్కొనవచ్చు. ఒకపక్క ఆమె నిర్బంధంలో కొనసాగుతున్ననూ కూడా సైనిక జుంటా ప్రభుత్వం ఆమెపై మళ్లీ మళ్లీ అనేక అక్రమ కేసులు మోపుతూ జైలుశిక్ష కాలాన్ని కోర్టు ద్వారా పొడిగింపచేస్తుంది. 77 సంవత్సరాల వయస్సు ఉన్న సూకీకి ఇప్పటికే 26 సంవత్సరాల జైలు శిక్షను సైనిక కోర్టు విధించగా ఆ శిక్షకు అదనంగా తాజాగా రహస్య చేపట్టి విచారణ మరో ఏడేళ్ల శిక్షను విధించడంతో ఆమె జీవితాంతం జైలుశిక్షని విధించడం ఏమాత్రం సహేతుకం కాదు. తన తండ్రి ఆంగ్‌సాన్ నుండి ఉద్యమ వారసత్వాన్ని స్వీకరించి పలు నిర్బంధాలు అధిగమించి ప్రజాగొంతుకగా మయన్మార్‌లో ప్రజాస్వామ్య సాధనకు ఉద్యమించిన ఆంగ్‌సాక్ సూకీకి సైనిక కోర్టు జీవితకాలం నిర్బంధం విధించడం అమానవీయం. ఆమె జైలుశిక్ష పొడిగింపుని ఆమ్నెస్టీసహా పలు సంస్థలు వ్యతిరేకించడం గమనార్హం. జుంటా ప్రభుత్వం మొదటగా సూకీని 1989 జులై 20 నాడు గృహ నిర్బంధం గావించి 1995 జులై 10నాడు స్వల్ప ఆంక్షలతో విడుదల చేశారు. మరోసారి జుంటా ప్రభుత్వం సూకీని 2000 సెప్టెంబర్ 23 నుండి 2002 మే 5 వరకు గృహ నిర్బంధంలో ఉంచి 19 నెలల తర్వాత 2002 మే 6 నాడు ఐక్యరాజ్యసమితి జరిపిన చర్చల ఫలితంగా విడుదల చేసింది. కొంతకాలం తర్వాత ప్రభుత్వం మళ్లీ ఆమెని అరెస్ట్ చేసి రంగూన్‌లోని ఇన్సేన్ జైలులో బంధించి 2003లో గృహ నిర్బంధానికి పంపింది. 2005 నవంబర్ 28 నాడు సూకీ గృహ నిర్బంధాన్ని మరో యేడాది పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. 2006 మే 27నాటికి సూకీ గృహ నిర్బంధం ముగియాల్సిఉండగా బర్మా ప్రభుత్వం దానిని మరో యేడాది పొడిగించింది. 2007 మే 25 నాడు ఐక్యరాజ్యసమితి విజ్ఞప్తి చేసినప్పటికీ గృహ నిర్బంధాన్ని మరో యేడాది పొడిగించారు. మరోసారి 2009 మే 13 నాడు సూకీని అరెస్ట్ చేసి గృహ నిర్బంధ నిబంధనలు ఉల్లంఘించినట్లు అభియోగాలు మోపి 2009 ఆగస్టు 11నాడు దోషిగా నిర్ధారించారు. ఆమెకి మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధింపబడిననూ అంతర్జాతీయ సమాజం ఒత్తిడి దృష్ట్యా దాదాపు సగం శిక్ష పూర్తి అయ్యాక 2010 నవంబర్ 13 నాడు సూకీ గృహ నిర్బంధం నుండి విడుదలయ్యా రు. సూకీ 1989 నుండి 2010మధ్యగల 21 సంవత్సరాలలో మొత్తంగా 15ఏళ్లపాటు గృహ నిర్బంధంలో కొనసాగడంగమనార్హం. 1990 తర్వాత 2016లోతిరిగి బహుళపార్టీ ఎన్నికలు దేశంలో తొలిసారిగా స్వేచ్ఛగా జరుగగా నేషనల్ లీగ్‌ఫర్ డెమోక్రసీ పార్టీ 86శాతం సీట్లు గెలుపొంది



ఆంగ్‌సాక్ సూకీ

చారిత్రాత్మక విజయాన్ని సాధించననూ సూకీ దేశ అధ్యక్షురాలు కాలేకపోయారు. మరోసారి 2020 నవంబర్ 8 నాడు జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో నేషనల్ లీగ్ ఫర్ డెమోక్రసీ మెజారిటీ సీట్లను గెలుచుకుని విజయం సాధించింది. 2021 ఫిబ్రవరి 1 నాడు కొత్తగా ఎన్నికఅయిన పార్లమెంట్ మొదటి సెషన్‌ని నిర్వహించాల్సిన ఆ రోజున సైన్యం అన్యాయంగా అధికారాన్ని హస్తగతంచేసుకొని సూకీని అరెస్ట్‌చేసింది. సాధారణ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలతో ఆమెని పదవినుండి తొలగించారు. అప్పటినుండి సూకీని నిర్బంధంలోనే ఉంచి కేసులు మోపుతున్నారు. 2021 ఏప్రిల్ 1నాడు సూకీపై అధికార రహస్యాల చట్టాన్ని ఉల్లంఘించి నట్లుగా ప్రకటించారు. 2021 డిసెంబర్ 6 నాడు సూకీకి నాలుగు సంవత్సరాల జైలుశిక్ష విధించబడింది. 2022 జనవరి 10నాడు మిలటరీ కోర్టు మరో ఆరోపణపై వాకీ-టాకీలను సొంతం చేసుకోవడం, కరోనా నియమాలను ఉల్లంఘించడం వంటి అనేక ఆరోపణలపై అదనంగా నాలుగు సంవత్సరాల శిక్ష విధింపబడింది. 2022 ఏప్రిల్ 27 నాడు అవినీతి ఆరోపణలపై జుంటా కోర్టు ఆమెకు అయిదు సంవత్సరాల జైలుశిక్షని విధించింది. 2022 ఆగస్ట్ 15నాడు మరో నాలుగు అవినీతి ఆరోపణలపై దోషిగా తేల్చారు. దేశద్రోహం, అవినీతి తదితర ఆరోపణలపై సూకీకి 17 సంవత్సరాల జైలుశిక్ష విధించబడింది. 2022 సెప్టెంబర్ 2 నాడు ఎన్నికల్లో జరిగిన అవినీతి కేసులో సూకీకి మరో మూడేళ్ల పాటు శిక్షను విధిస్తూ సైనిక కోర్టు తీర్పుని వెలువ రించింది. అభియోగాలు, గృహ, జైలు నిర్బంధాలు ఆమె జీవితంలో నిత్యకృత్యం కావడం విషాదకరం. ఆంగ్‌సాక్ సూకీ తనపై మోపిన నేర అభియోగాలు అన్నింటినీ నిర్ద్వంద్వంగా ఖండించారు. మయన్మార్‌లో సైనికపాలన రద్దు కోసం ఉద్యమించి స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం కోసం సుదీర్ఘ పోరాటం చేసి జీవిత చరమాంకంలో ఉన్న ఆమెపై సైనిక జుంటా కోర్టు అన్యాయంగా శిక్షలు విధించడం కర్కోటకానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఆమెపై అన్యాయంగా మోపబడిన నేరాలకు శిక్షలు అనుభవించడానికి ఆమె జీవితకాలం కూడా సరిపోదు అనేది యదార్థసత్యం. అందువల్ల సైనిక జుంటా ప్రభుత్వం మానవతా దృక్పథంతో సూకీని నిర్బంధం నుండి విముక్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రోహింగ్యాల సమస్యలపై అంతర్జాతీయ స్థాయిలో విమర్శలు ఎదుర్కోవడం మినహాయిస్తే మిగతా అన్ని ప్రజాస్వామిక ఉద్యమాలలో సూకీ ప్రజాస్వామికంగా వ్యవహరించారు. నిర్బంధమే ఆంగ్‌సాన్ సూకీ ఆచూకి' అనే దానికి తార్కాణంగా నిలిచి కళ్లముందు కదలాడుతున్న సూకీని నిర్బంధం నుండి విముక్తి గావించేందుకు ప్రగతిశీల ప్రజాస్వామ్యశక్తులు అంతర్జాతీయంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైనది. ●

# ఢిల్లీలో స్కూటీ ప్రమాదం కేసు

## బాధితురాలితో పాటు వాహనంపై మరో యువతి!

## పోలీసుల చేతిలో పోస్టు మార్టం నివేదిక

**న్యూఢిల్లీ, జనవరి 3:** దేశ రాజధాని ఢిల్లీలో సంచలనం సృష్టించిన యువతి యాక్సిడెంట్ కేసులో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ప్రమాదం జరిగిన సమయంలో స్కూటీపై బాధితురాలిలో పాటు మరో యువతి కూడా ఉందని సిసిటివి ఫుటేజీ పరిశీలనలో బయటపడింది. ఓ హోటల్‌లో జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో పాల్గొన్న స్నేహితులు ఇద్దరూ అర్థరాత్రి దాటాక 1:45 గంటలకు స్కూటీపై బయలుదేరడం కనిపించిందని పోలీసులు చెబుతున్నారు. హోటల్ ముందున్న సిసిటివి కెమెరాల్లో వాళ్ల స్కూటీపై బయలుదేరడం రికార్డయిందని చెప్పారు. ఆదివారం తెల్లవారుజామున స్కూటీని ఢీ కొట్టిన కారు, ఓ యువతిని 12 కిలోమీటర్ల మేర లాక్కెళ్లిన విషయం విదితమే. ఈ ప్రమాదంలో చనిపోయిన యువతిని అంజలి సింగ్‌గా పోలీసులు గుర్తించారు. ప్రమాదం జరిగిన సమయంలో అంజలితో పాటు ఆమె స్నేహితురాలు నిధి కూడా ఉందని, స్వల్ప గాయాలతో బయటపడ్డ నిధి, భయంతో అక్కడి నుంచి వెళ్లిపోయిందని చెప్పారు. స్నేహితురాళ్లు ఇద్దరూ ఓ హోటల్‌లో జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో పాల్గొని తిరిగొస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని చెప్పారు. హోటల్ దగ్గర బయలుదేరినప్పుడు స్కూటీని నిధి నడుపుతోందని మధ్యలో వాళ్లిద్దరూ తమ సీట్లు మార్చుకున్నారని వివరించారు. కాగా నిధి జాడ కనుకున్నామని, ప్రమాదం ఎలా జరిగిందనే విషయంపై తనను ప్రశ్నిస్తామని పోలీసులు చెప్పారు. మరోవైపు ప్రమాదానికి కారణమైన కారులో ఐదుగురు యువకులు ఉన్న విషయం విదితమే. ప్రమాదం జరిగినప్పుడు తాము మద్యం మత్తులో ఉన్న విషయం నిజమేనని వాళ్లు ఒప్పుకున్నట్లు తెలిసింది. కారు కింద ఏదో చిక్కుకున్నట్లు తనకు అనిపించిందని ప్రమాద సమయంలో డ్రైవింగ్ చేస్తున్న దీపక్ ఖన్నా విచారణలో చెప్పినట్లు సమాచారం. అయితే మిగతా నలుగురు తన మాటలను కొట్టిపారేయడంతో కారును ఆపకుండా తీసుకెళ్లినట్లు దీపక్ వివరించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అనంతరం మరో వ్యక్తికి కారు కింద చేయి కనిపించడంతో వెంటనే కారు ఆపేశారని, దాంతో యాక్సెల్ నుంచి బాడీ ఊడిపడిందని, ఆ వెంటనే నిందితులు అక్కడి నుంచి పారిపోయారని చెప్పారు. ఇదిలా ఉండగా, మృతురాలి శరీరం పూర్తిగా నగ్నంగా ఎందుకు ఉందని, ఇది ఏ తరహా ప్రమాదమని కుటుంబసభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు మృతదేహాన్ని సరిగా చూపించడం లేదని, తమ బిడ్డకు న్యాయం జరగాలని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఈ ఘటనపై కేంద్ర హోం శాఖ సవివర నివేదిక కోరింది. ఈ క్రమంలో బాధితురాలి జననాంగాలపై ఎలాంటి గాయాల్లేవని వెల్లడి కావడం విశేషం.

మౌలానా అజాద్ మెడికల్ కాలేజీ వైద్యుల బృందం ఈ పోస్ట్ మార్టమ్ నిర్వహించింది. ఈ నివేదిక ఈ రోజు పోలీసులకు అందనున్నట్లు తెలిసింది. అవసరమైతే మళ్లీ పరీక్షించేందుకు వీలుగా కొన్ని నమూనాలను భద్రపరిచారు. బాధితురాలిపై లైంగికదాడికి సంబంధించి ఎలాంటి ఆధారాల్లేవని పోలీసులు లోగడే ప్రకటన చేశారు.



# 27 మందికి ప్రవాస భారతీయ సమ్మాన్ పురస్కారాలు

**న్యూఢిల్లీ,జనవరి 3:** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వివాదాస్పద మూడు రైతు చట్టాలను రద్దు చేయాలని కొనసాగించిన ఉద్యమంలో రైతులకు మద్దతిచ్చిన బిలియనీర్‌కు ఇపుడు ప్రనవాసభారతి సమ్మాన్ పురస్కారంతో కేంద్రం సత్కరిస్తోంది. ఆనాడు రైతులకు లంగార్ అందించేందుకు ఆర్థిక సాయం చేస్తున్నారన్న విమర్శలతో దర్శన్‌సింగ్ ధలివాల్‌అనే ప్రవాసభారతీయుడు భారత్‌కు వస్తున్నట్లు తెలుసుకున్న కేంద్రం ఇందిరాగాంధీ ఎయిర్‌పోర్టులో దిగగానే ఆయన్ను మళ్లీ వెనక్కు పంపించివేసారు. అదే బిలియనీర్‌కు ఇపుడు ఈనెల 8నుంచి 10 తేదీలమధ్య మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగే ప్రవాసభారతీయుల దినోత్సవం సందర్భంగా ఉత్తమ పురస్కారాన్ని అందచేస్తున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉంటున్న ధలివాల్ పంజాబ్ అకాలిదళ్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన సుర్జిత్‌సింగ్ రాఖ్రా తమ్ముడు. ఢిల్లీ సరిహద్దుల్లోని రైతులకు లంగార్ అందచేసినట్లు ఆయనపై అప్పుడు విమర్శలు వెల్లువెత్తాయి. దీనితో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహారిస్తున్నారన్న లక్ష్యంతో కేంద్రం ఆయన్ను ఢిల్లీకి వచ్చీరాగానే వెనక్కిపంపించివేసింది. 2021 అక్టోబరు 23,24 తేదీల్లో ఈసంఘటన జరిగింది. అప్పటినుంచి మళ్లీ దర్శన్‌సింగ్ ఇక్కడకు రాలేదు. ఇపుడు ప్రవాసభారతీయులకు ప్రభుత్వం ఇస్తున్న అత్యున్నత పురస్కారాలు ప్రకటించిన 27 మంది జాబితాలో దర్శన్‌సింగ్ ధలివాల్‌పేరుకూడా ఉంది. వాణిజ్యం, సామాజిక సంక్షేమం కేటగిరీలో ధలీవాల్‌పేరును ఎంపికచేసారు. ఆయనతోపాటు గుయానాఅధ్యక్షుడు మహ్మద్ ఇర్ఫాన్ ఆలీ కూడా ఉన్నారు. డిఎస్‌బి గ్రూప్ సిఇఒ పియూష్ గుప్తాలతోపాటు ఫెడెక్స్ ఛైర్మన్ కూడా ఉన్నారు. 42 ఏళ్ల ఇర్ఫాన్ ఆలీ గుయానాకు తొమ్మిదవ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఇండోగుయానా ముస్లిం కుటుంబనుంచి ఆయన అంచలంచెలెగా ఎదిగారు. ఇండోర్‌లోజరిగే కన్వెన్షన్‌కు ఆయనే ముఖ్యఅతిథిగా వస్తున్నట్లు విదేశాంగశాఖ ప్రకటించింది. వీరితోపాటే పోలండ్ కేంద్రంగా ఉన్న అమిత్‌కైలాష్ చంద్ర లాథ్‌కు సైతం ఈ పురస్కారం లభిస్తోంది. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర సమయంలో ఆయన అక్కడ ఉన్న భారతీయులను విద్యార్థులను తరలించడంలో కీలకంగా వ్యవహరించారు. వీరితోపాటు ఫెడెక్స్ సిఇఒ రాజేష్ సుబ్రహ్మనియన్, భారత ఆస్ట్రేలియా ఆర్థికవేత్త చెన్నుపాటి జగదీశ్, ఇథియోపియా కేంద్రంగా ఉన్న వొలేగా యూనివర్సిటీ ప్రొఫెసర్ కన్నమ్ అంబలంలకు ఈ పురస్కారాలు లభిస్తున్నాయి. అలాగే ఇజ్రాయిల్‌కేంద్రంగా ఉన్న రెస్టారెంట్ చీఫ్ రీనావినోద్ పుష్కర్ణకు కూడా పురస్కారం లభిస్తోంది.

ఇజ్రాయిల్ పర్యటనలో ప్రధాని నరేంద్రమోడీకి ప్రత్యేక వంటకాలను ఆమె రుచి చూపించారు. 2017లో మోడీ ఇజ్రాయిల్ పర్యటనలో ఆయన వెంటనే ఉన్నారు. ఈ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతులమీదుగా ఉంటుంది. ప్రవాస భారతీయులు, భారతీయ మూలాలున్న వ్యక్తులు, సంస్థలు, ఎన్‌ఆర్‌ఐలు, లేదా పిఐఒలు స్థాపించిన సంస్థలను నడుపుతున్న వారికి వారుచేసిన కృషికిగాను ఈ పురస్కారాలు అందిస్తారని విదేశాంగశాఖ వెల్లడించింది.



# భారీ బందోబస్తు మధ్య అంజలిసింగ్ అంత్యక్రియలు

ఢిల్లీనగరంలో ముందురోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన 20 ఏళ్ల యువతి అంజలికి భారీ ఎత్తున జనసమూహం ర్యాలీగా రాగా భారీ బందోబస్తుమధ్య అంత్యక్రియలను ముగించారు. ఢిల్లీలో ఐదుగురు యువకులున్న కారు అమెను ఢీకొట్టి ఈడ్చుకెళ్లడంతో ఆమె తీవ్రగాయాలపాలయి మృతిచెందిన సంగతి తెలిసిందే. అంజలికి న్యాయం చేయాలి అంటూ ప్లకార్డులుచేతబూనిని వందలాదిమంది యువకులు, ప్రజలు మహిళలు యువతి మృతదేహంతో పాటు ర్యాలీగా శ్మశానవాటికవరకూ నడిచారు. నిందితులను ఉరితీయాలని వారు నినాదాలుచేసారు. అంజలిసింగ్‌ను కొత్త సంవత్సరం తెలవారుతున్న సమయంలోనే తన స్కూటీపై ఇంటికి వస్తుండగా ఒక కారు ఢీకొని ఆమెను 12 కిలోమీటర్లదూరం ఈడ్చుకెళ్లి పోయింది ఆ తర్వాత ఆమె మృతదేహం ఖంజా వాలాలో పడేసారు. ఈ ప్రమాదానికి బాధ్యులుగా ఉన్న ఐదుగురిని అదుపులోనికి తీసుకున్నారు. మూడు రోజులపాటు పోలీసు కస్టడీలో వారిని విచారణచేయనున్నారు. కాగా పోస్టుమార్టం తర్వాత అంజలి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. మౌఇలానా ఆజాద్ వైద్య కళాశాలలో అంజలి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. షాక్‌కారణంగా మెదడులో రక్తం గడ్డకట్టింది. తలకు బలమైన గాయం అయి రక్తంకూడా గడ్డకట్టినట్లు గుర్తించారు. వెన్నెముక, కిందిబాగంలోని అవయవాలు పూర్తిగా దెబ్బ తినడంతో అంజలిసింగ్‌మృతిచెందినట్లు వైద్యులు ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే ఆమెపై ఎటువంటి లైంగిక దాడి జరగలేదని గుర్తించారు. అంత్యక్రియలసందర్భంగా అవాంఛిత సంఘటనలు లేకుండా బందోబస్తు ఏర్పాటుచేసారు.

## చిన్నదేశాలను హడలెత్తిస్తున్న మహమ్మారి కరోనా

## 66.57 కోట్లకు వైరస్‌కేసులు..67 లక్షల మంది మృతి

**జెనీవా, జనవరి 3:** ప్రపంచదేశాలను మహమ్మారి కరోనా ఇప్పటికీ హడలెత్తిస్తోంది. రోజురోజుకూ కొత్తకేసులతో చిన్నదేశాలయితే మరీ సతమతం అవుతున్నాయి. మంగళవారంనాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 66.57 కోట్లమందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 67 లక్షలమంది చనిపోయారు. మరో 41,653 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 63.77 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.12కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో బాధపడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.31 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.82 లక్షలమందిచనిపోయారు. మరో 7517 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 23.75 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.14 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.15 కోట్లమందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.79 లక్షలమంది చనిపోయారు. మరో 9745 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.39 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతూనే ఉన్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.76 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.13 లక్షలమందిచనిపోయారు. మరో 13,067 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.22 కోట్లమంది ఇప్పటికీ మహమ్మారితో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.70 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 13.42 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.45 కోట్లకుపైగా నమోదుకాగా మరో 11.18లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు



# 'నా అన్నను ఎవరూ కొనలేరు' ప్రియాంక గాంధీ

న్యూఢిల్లీ, జనవరి 3: తన సోదరుడు రాహుల్ గాంధీ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రయత్నిస్తోందని అయినా తను వెనకడుగు వేయడం లేదని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం భారత్ జోడో యాత్ర ఢిల్లీ నుంచి ఉత్తరప్రదేశ్‌లోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా రాహుల్‌కు స్వాగతం పలికిన ప్రియాంక గాంధీ, ఈ సందర్భంగా మాట్లాడుతూ రాహుల్ ప్రతిష్టతను దెబ్బతీసేందుకు కేంద్రప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా రాహుల్ ఎక్కడా వెనక్కి తగ్గలేదన్నారు. అదానీ, అంబానీలు రాహుల్ గాంధీని తప్ప అందరిని కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. పిఎస్‌యులు, మీడియాను కూడా కొనుగోలు చేశారని, కానీ నా సోదరుడిని కొనుగోలు చేయలేకపోయారని అన్నారు. రాహుల్‌ను చూసి తాను గర్వపడుతున్నానని చెప్పారు. రాహుల్ సత్య మార్గాన్ని అనుసరిస్తున్నందుకు ఆనందంగా ఉందని ఈ యాత్రలో పాల్గొనే వారు దేశంలోని అన్ని ప్రాంతాలకు ఐక్యత, ప్రేమ, గౌరవం వంటి సందేశాలను తీసుకువెళ్లాలన్నారు. తొమ్మిది రోజుల విరామం తర్వాత మంగళవారం ప్రారంభమైన భారత్ జోడో యాత్ర ఢిల్లీ నుంచి యూపిలో ప్రవేశించింది. మరో మూడు రోజుల పాటు యుపిలో ఈ యాత్ర కొనసాగనుంది. జనవరి 6న హర్యానాలో ప్రవేశిస్తుంది. జనవరి 11 నుంచి 20 వరకు పంజాబ్‌లో కొనసాగనుంది. జనవరి 19న హిమాచల్ ప్రదేశ్‌లో ఒక రోజు ఉండే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో యాత్ర మార్గం పంజాబ్‌తో పంచుకునే సరిహద్దుల్లో హిమాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల గుండా వెళ్లే అవకాశాలు ఉన్నాయని ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.



# రాహుల్ గాంధీకి అయోధ్య రామజన్మ భూమి ప్రధాన పూజారి లేఖ

**న్యూఢిల్లీ, జనవరి 3:** భారత్ జోడో యాత్రలో బిజీగా ఉన్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి అయోధ్య రామజన్మభూమి ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ లేఖ రాశారు. రాముడి ఆశీస్సులు రాహుల్‌కు లభించాలన్నారు. దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు రాహుల్ చేపట్టిన యాత్ర ఉద్దేశం ఫలవంతం కావాలని ఆకాంక్షించారు. మీరు ప్రజల సుఖం, సంతోషం కోసం ఉత్తమమైన లక్ష్యం దిశగా పనిచేస్తున్నారు. మీకు రాముడి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను అని తన సందేశంలో సత్యేంద్ర దాస్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అయోధ్య జిల్లా ప్రతినిది సునీల్ కృష్ణ గౌతం మాట్లాడుతూ సత్యేంద్ర దాస్ ఈ యాత్రలో పాల్గొనాలనుకున్నారు. ఆయన ఆరోగ్యం సహకరించక పోవడంతో రావడం లేదు. ఆయన నైతిక మద్దతును లేఖ ద్వారా వెల్లడించారు అని పేర్కొన్నారు. దాదాపు తొమ్మిది రోజుల విరామం తర్వాత భాత్ జోడో యాత్ర ఢిల్లీలో మంగళవారం పునఃప్రారంభమైంది. ఇప్పటికే ఈ యాత్ర 110 రోజుల్లో దేశవ్యాప్తంగా 3,000కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. సెప్టెంబరు 7వ తేదీన కన్యాకుమారీలో మొదలైన యాత్ర తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, హరియాణలను దాటింది. జనవరి 26 శ్రీనగర్‌లో ఈ యాత్ర ముగియనుంది.

# ఢిల్లీ మద్యం కేసులో నిందితులకు బెయిల్

**న్యూఢిల్లీ, జనవరి 3:** ఢిల్లీ మద్యం కేసులో నిందితులైన ఎక్సైజ్ శాఖ మాజీ అధికారులు కుల్దీప్‌సింగ్, నరేందర్‌సింగ్‌తో పాటు ముత్తా గౌతమ్, అరుణ్ పిళ్లై, వ్యాపారవేత్త సమీర్ మహేంద్రులకు బెయిల్ మంజూరైంది. సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌పై విచారణ సందర్భంగా రౌస్ అవెన్యూ కోర్టు వారికి మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఒక్కొక్కరికి రూ.50వేల పూచీకత్తుపై బెయిల్ ఇచ్చింది. అనంతరం తదుపరి విచారణను జనవరి 24కి వాయిదా వేసింది. మరోవైపు నిందితుల రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై సిబిఐకి న్యాయస్థానం నోటీసు ఇచ్చింది. ఇప్పటికే మరో ఇద్దరు నిందితులు విజయ్ నాయర్, అభిషేక్ బోయినపల్లికి సిబిఐ నమోదు చేసిన కేసులో ట్రయల్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. నవంబరు 25న 10వేల పేజీలతో ఏడుగురిని నిందితులుగా పేర్కొంటూ తొలి ఛార్జిషీట్‌ను సిబిఐ దాఖలు చేసింది.

# తల్లులు చేసిన నేరానికి పిల్లలకూ జైలు శిక్ష!

## మొరాదాబాద్ జైలులో పిల్లల సంక్షేమంపై ఫోకస్

**లక్నో, జనవరి3:** ఉత్తరప్రదేశ్‌లో అమానుష ఘటన చోటుచేసుకుంది. మొరాదాబాద్ జిల్లా జైలులో మొత్తం 3849 మంది ఖైదీలు ఉండగా, జైలులో ఉండే ఖైదీల సామర్థ్యం 717 మంది మాత్రమే. మొరాదాబాద్ జిల్లా జైలులో మొత్తం 2032 మంది ఖైదీలు ఉన్నారు. వారిలో 1970 మంది పురుష ఖైదీలు, 62 మంది మహిళా ఖైదీలు ఉన్నారు. వీరిలో 15 మంది మహిళా ఖైదీల పిల్లలు తమ తల్లులతో నివసిస్తున్నారు. వారి చదువు, సంరక్షణ బాధ్యతలను జైలు యంత్రాంగం చేసుకుంటోంది. ఈ 15 మంది పిల్లలు అమాయకులు అయినప్పటికీ వారి తల్లి చేసిన నేరాలకు శిక్షను అనుభవించవలసి వస్తుంది. ఇక్కడ జైలు పరిపాలనా విభాగం అధికారులు ఈ పిల్లల సంరక్షణ, పోషణల బాధ్యతలను చూసుకుంటున్నారు. జైలు మాన్యువల్ ప్రకారం 6 సంవత్సరాల లోపు పిల్లలను తల్లి తన వద్ద ఉంచుకోవచ్చు. ఈ క్రమంలో 1 నుంచి 6 ఏళ్లలోపు 15 మంది పిల్లలు తల్లులతో కలిసి జైలు ఉంటున్నారు. శీతాకాలపు బట్టలు, ఆహారం, పానీయాల కోసం జైలు పరిపాలనా ప్రత్యేక ఏర్పాటు చేస్తోంది. నలుగురు మహిళలు జైలు వచ్చేనాటికి గర్భవతులు. వారు జైలులోనే బిడ్డలకు జన్మనిచ్చారు. పిల్లలకు ప్రాథమిక విద్యకోసం జైలు అధికారులు ఒక మహిళను నియమించారు. ఆమె నిత్యం ఇక్కడికి వచ్చి పిల్లలకు బోధిస్తారు. అంతేగాక 18 నుంచి 21 ఏళ్లలోపు బాల ఖైదీలకు బోధించేందుకు ప్రాథమిక విద్యాశాఖకు చెందిన పురుష ఉపాధ్యాయులు కూడా వచ్చి బోధిస్తారు. జైలులోకి ఎలాంటి వైరస్‌లు ప్రవేశించకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## రాజస్థాన్‌లో పట్టాలు తప్పిన రైలు - 26మందికి గాయాలు

**జైపూర్, జనవరి 3:** రాజస్థాన్‌లో ఓ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పడంతో 26మంది గాయపడ్డారు. వారిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పాలీ ప్రాంతంలో బాంద్రా నుంచి జోధ్‌పూర్ వెళ్తున్న సూర్యనగరి ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. దాంతో, 13 బోగీలు పక్కకు జరగ్గా, మూడు బోగీలు బోల్తా పడ్డాయి. ప్రమాద సమయంలో చాలామంది ప్రయాణికులు నిద్రలో ఉన్నట్లు తెలుస్తోంది. రైలులో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన 150మంది సౌట్లు ఉన్నారు. ఈ ఘటనతో ఆ మార్గంలో వెళ్లే నాలుగు ప్యాసెంజర్ రైళ్లను రద్దు చేయగా, ఒకదానిని దారిమళ్లించారు.



# రష్యా సైనికులపై ఉక్రెయిన్ రాకెట్లతో దాడి

## హతమైన 400 మంది, మరో 300 మందికి గాయాలు

**కీవ్, జనవరి3:** ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ప్రత్యర్థి దాడిలో పెద్ద ఎత్తున ప్రాణనష్టాన్ని చవిచూసింది. తూర్పు డొనెట్స్క్ ప్రాంతంలో రష్యా సైనికులు బసచేసిన శిబిరంపై జెలెన్‌స్కీ సేన అమెరికా తయారీ హిమార్స్ రాకెట్లతో విరుచుకుపడింది. ఈ ఘటనలో 400 మంది రష్యా సైనికులు హతమయ్యారని, మరో 300 మంది గాయపడ్డారని ఉక్రెయిన్ ప్రకటించింది. వీరంతా డొనెట్స్క్ ప్రాంతంలోని మకివ్కాలో ఒక వృత్తి విద్యా పాఠశాలలో బసచేసి ఉండగా దాడి జరిగింది. తమకు నష్టం జరిగిన మాట వాస్తవమేనని, మృతిచెందింది 63 మంది అని రష్యా రక్షణ శాఖ సైతం అంగీకరించింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రష్యా అధ్యక్షుడు పుతిన్ జాతిని ఉద్దేశించి ప్రసంగించిన కొద్ది సేపటి తర్వాత ఈ దాడి జరిగినట్లు సమాచారం. రష్యా వైపు ఎంతమంది చనిపోయారన్న దానిపై స్వతంత్ర సంస్థల నుంచి ధృవీకరణ లేదు. లక్ష్యాలను అత్యంత ఖచ్చితత్వంతో తాకడంలో హిమార్స్ రాకెట్లకుతిరుగులేదు. వీటి సాయంతో జెలెన్‌స్కీ సేన కొంతకాలంగా రష్యా స్థావరాలపై విరుచుకుపడుతోంది. మకివ్కాలో రష్యా సైనికులు బస చేసిన స్థావరం పక్కనే భారీ మందుగుండు నిలువ కేంద్రం ఉందని కొన్ని వర్గాలు పేర్కొన్నాయి. ఉక్రెయిన్ రాకెట్ దాడి వల్ల అది విస్ఫోటం చెందిందని వివరించాయి. ఉక్రెయిన్‌పై మరోసారి డ్రోన్లతో రష్యా దాడికి దిగింది.

కీవ్ దిశగా దాదాపు 40 డ్రోన్లు దూసుకొచ్చాయని నగర మేయర్ విటాలీ తెలిపారు. వాటన్నింటినీ తమ సైనిక దళాలు కూల్చేశాయని పేర్కొన్నారు. కీవ్‌లో ఒకచోట జరిగిన పేలుళ్ల వల్ల ఇంధన మౌలిక వసతులు దెబ్బతిన్నాయని చెప్పారు. ఇవి డ్రోన్ల కారణంగా జరిగాయా లేక శతఘ్ని గుళ్ల వల్ల చోటుచేసుకున్నాయా అన్నది వెల్లడి కాలేదు. ఈ పేలుళ్ల కారణంగా ఓ యువకుడు గాయపడ్డాడని విటాలీ తెలిపారు.

# పాక్‌లో విద్యుత్ ఆదాకు మార్కెట్ల మూసివేత!



**ఇస్లామాబాద్, జనవరి 3:** పాకిస్థాన్‌లో తీవ్రమైన విద్యుత్‌కొరత ఏర్పడుతుండటంతో అన్ని మార్కెట్లు, షాంపింగ్‌మాల్స్‌ను రాత్రి 8.30 గంటలకల్లా మూసివేయాలని ఉత్తర్వులు జారీచేసింది. కొత్త ఇంధన సంరక్షణ కార్యాచరణకింద రక్షణమంత్రి మంగళవారం ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. దేశం ప్రస్తుతం ఆర్థికసంక్షోభం ఎదుర్కొంటున్నదని, అన్నిరంగాల్లోను పొదుపు అవసరమని భావించిన ప్రభుత్వం ఇంధన వ్యయాన్ని అదుపుచేసేందుకు ముందు ఇంధన సంరక్షణను పాటిస్తోంది. ఇందులోభాగంగానే రాత్రిపూట 8.30 గంటలు దాటితే మొత్తం విద్యుత్, ఇతర ఇంధన వనరులను నిలిపివేయాలని ఆదేశించింది. అంతేకాకుండా భారీ ఎత్తున ఇందన వనరులు విదేశాలనుంచి దిగుమతులను కూడా తగ్గించేందుకు యోచిస్తోంది. దేశ విదేశీ కరెన్సీ ఖజానా రానురాను మరింత కుచించుకుపోతోంది. దిగుమతులకు చెల్లింపులు చేసేందుకు డాలర్లు తగ్గుతున్నాయి. ఐఎంఎఫ్ ఆర్థికసాయం మరింత జాప్యం జరిగే అవకాశం ఉన్నందున ఇంధన వనరుల సంరక్షణకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తోంది. ఈ ఆదా చర్యలను కేబినెట్ ఆమోదించిందని, దీనివల్ల నగదు ఎదుర్కొంటునన దేశంలో 62 బిలియన్ పాకిస్తానీ రూపాయలు ఆదా అవుతాయని అంటే డాలర్లలో 273.4 మిలియన్ డాలర్లు పొదుపుచేసినట్లవుతుందని రక్షణమంత్రి క్వాజా ఆసిఫ్ వెల్లడించారు. అలాగే తక్షణమే రాత్రి పది గంటలకల్లా అన్ని వెడ్డింగ్ హాల్స్, కళ్యాణ మండపాలను కూడా మూసివేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ఆదేశాలు తక్షణమే అమలులోకి వస్తాయన్నారు. కొందరు మార్కెట్‌ప్రతినిదులు సుదీర్ఘకాలం పాటు తెరిచి లావాదేవీలు నిర్వహిసున్నారని, అయితే ప్రభుత్వం వీటన్నింటినీ ముందునే ఏకకాలంలోమూసివేయాలని నిర్ణయించిందన్నారు ప్రధాని షెబాజ్ షరీఫ్ అన్ని ప్రభుత్వశాఖలు కూడా విద్యుత్ వినియోగాన్ని 30శాతం తగ్గించుకోవాలని ఆదేశించారని మంత్రి ఖ్వాజా ఆసిఫ్ తెలిపారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 134


## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,78,956

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 134కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,78,956 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,45,667మంది కోలుకోగా 2582 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,707కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,687కి చేరగా,79,88,111మంది వరకు కోలుకున్నారు. 1,48,417మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,566కి చేరింది.అందులో 67,55,573మంది కోలుకున్నారు. 71,558మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,091 చేరింది.అందులో 40,31,488మంది కోలుకున్నారు. 40,308మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,456కి చేరింది. అందులో 35,56.318 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# సరిహద్దులను మరింత పటిష్టంచేస్తున్న బిఎస్‌ఎఫ్

## గుజరాత్‌లో సర్‌క్రీక్, హారామి సరిహద్దుల్లో బంకర్ల ఏర్పాటు

**న్యూఢిల్లీ, జనవరి 3:** సరిహద్దులను పరిరక్షిస్తున్న బిఎస్‌ఎఫ్ దేశంలోని అన్ని సరిహద్దుల్లోను ఔట్‌పోస్టులను మరింతగా పెంచుతోంది. మొట్టమొదటిసారిగా బిఎస్‌ఎఫ్ గుజరాత్‌లోని భుజ్ సెక్టార్‌లోని పాకిస్థాన్ సరిహద్దు వెంబడి బంకర్లను నిర్మిస్తోంది. సర్‌క్రీక్, హారామి నల్లా ప్రాంతంలో మరింతగా శాశ్వత చెక్‌పోస్టులను నిర్మించేందుకు గుజరాత్ రాష్ట్ర బిఎస్‌ఎఫ్ విభాగంనిర్ణయించింది. ఇండోపాకిస్థాన్‌లమధ్య 826 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. రాజస్థాన్‌లోని బార్మర్‌నుంచి గుజరాత్‌లోని కచ్, అండ్‌క్రీక్ ప్రాంతంలోని రణ్‌వరకూ ఈ సరిహద్దు ఉంది. ఈ సరిహద్దులో 85 కిలోమీటర్లు కోస్తాప్రాంతం కూడా ఉంది. అంతేకాకుండా 2022 సంవత్సరంలో భారీ ఎత్తున ఇక్కడే పలువురినిఅదుపులోకి తీసుకోవడం, డ్రగ్స్‌ను స్వాదీనంచేసుకోవడంకూడా జరిగింది. కాశ్మీర్, సియాచెన్‌లతోపాటే సర్‌క్రీక్ ప్రాంతం కూడా 1947నుంచి సరిహద్దులు ఏర్పడకుండా అస్పష్టంగా ఉంది. దీనివల్లనే పాకిస్థాన్‌లోని సింధ్ వైపున, గుజరాత్‌రాష్ట్రం వైపున సరిహద్దులు మార్కింగ్‌చేయాలని వివాదం కూడా నడుస్తోంది. రెండుదేశాలమధ్య 98 కిలోమీటర్ల పొడవున ఉన్న ఇరుకైన నది రణ్,కచ్‌ప్రాంతంమీదుగా అరేబియా సముద్రంలోకలుస్తుంది. ఈ ప్రాంతం అత్యంత శీతలప్రాంతంగా నిలుసప్తుంది. ఈ పొదలు విషపూరితమైన పాములు, తేళ్లకు నిలయంగా ఉంటుంది. 1967 యుద్ధంలో రెండుదేశాల సైన్యం ఈ ప్రాంతంలో ఘర్షణకు దిగాయి. ఈ సరిహద్దును బిఎస్‌ఎఫ్ పర్యవేక్షిస్తోంది. 2022లో బిఎస్‌ఎఫ్ సిబ్బంది 22 మంది పాకిస్థానీ మత్స్యఆకరులను అరెస్టుచేసి 79 పాకిస్థానీ చేపలపడవలను కూడా స్వాధీనంచేసుకుంది.



అలాగే 250 కోట్లవిలువైన 50 ప్యాకెట్ల గంజాయి, 61 ప్యాకెట్ల నల్లమందు 2.49 కోట్లవిలువైన ఉత్పత్తులను స్వాధీనంచేసుకున్నారు. బార్మర్‌సెక్టార్‌లోకూడా 14 ప్యాకెట్ల హెరాయిన్ 70 కోట్ల విలువైన మత్తు పదార్థాలను స్వాధీనంచేసుకున్నారు. స్మగ్లర్లనుంచి 12.05 లక్షలసొమ్మును కూడా రివకరీచేసుకున్నారు.సరిహద్దుల్లో అక్రమ కార్యకలాపాలకింద 22 మంది భారతీయులు, నలుగురు పాకిస్థానీలు, ఇద్దరు బంగ్లాదేశీయులు, ఇద్దరు కెనడా దేశస్తులు, ఒక రోహింగ్యాను కూడా ఈప్రాంతంలో అరెస్టులుచేసారు. గుజరాత్ బిఎస్‌ఎఫ్ 2021:22 సంవత్సరంలో అశ్విని ట్రోఫీని అందుకుంది. సేఉమారు 350 మంది మహిళాప్రహారీలు కూడా బిఎస్‌ఎఫ్ గుజరాత్‌లో పనిచేస్తున్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అభిషేకాలు



అమలాపురం రూరల్ , డిసెంబర్ 3, (ప్రభాత వార్త): అమలాపురం రూరల్ మండలం బండారులంక గ్రామంలో వేంచేసియున్న శ్రీ భువనేశ్వరి సమేత త్రయంబకేశ్వర స్వామి ఆలయంలో కొలువుతీరిన శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మంగళవారం అత్యంత ఘనంగా అభిషేకలు నిర్వహించారు. పవిత్ర కృత్తిక నక్షత్రం సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు, విశేష పూజ చేశారు. ఆలయ పురోహితులు ఆధ్వర్యంలో శ్రీశైలం మాజీ ట్రస్టీ చింతా శంకరమూర్తితో పాటు పలువురు స్వామి వారికి పూజలు చేశారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అనంతరం భక్తులందరికీ ఉచిత ప్రసాదాలు పంచారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# ఖాకి వర్సెస్ డేగ.!

- సంక్రాంతి బరిలో గెలుపు ఎవరిది?
- పోలీస్ హెచ్చరికలు షరా మాములే అంటున్న బరి నిర్వాహకులు..
- కోడికి కత్తి కడితే పోలీస్ సత్తా చూపుతాం అంటున్న అధికారులు...
- కోనసీమ పరిధి దాటి సిద్ధం అవుతున్న బరులు...



కోనసీమ బ్యూరో, జనవరి 03, (ప్రభాత వార్త): సంక్రాంతి అంటేనే కోనసీమ కోడిపందాలకు కేరాఫ్... అయితే ఈసారి కోడిపందాల నిరాహాహణ పై ఆసక్తి కరమైన చర్చ సాగుతోంది. ప్రతిసారి పోలీసులు కోడిపందాలు నిర్వహించకూడదంటూ హెచ్చరికలు జారీ చేస్తూ నాన హంగామా సృష్టిస్తారు. సంప్రదాయ పద్ధతిలో సంక్రాంతి ఉత్సవాల నిర్వహించుకోవాలంటూ పోస్టర్లు సైతం వేస్తుంటారు. మైక్ ఎనౌన్స్ లు చేయిస్తుంటారు.. ఈ తంతు సాగుతుండగానే పందెం రాయుళ్లు ప్రతి ఏడాది ఒకటో తారీకు నుంచి బరులు సిద్ధం చేస్తుంటారు. ప్రజా ప్రతినిధులు ఒత్తిడిలతో సంక్రాంతి మూడు రోజులు పోలీసులు కళ్ళు, చెవులు మూసుకుంటారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా పందెం రాయుళ్లు ఇక్కడికి విచ్చేసి కోట్లది రూపాయలు బెట్టింగులు ఆడుతుంటారు. మూడు రోజులు పూర్తి కాగానే పోలీసుల హడావుడి సృష్టించి కొన్ని కేసులు నమోదు చేసి తమ వంతు సహకారం చేస్తుంటారు. హైకోర్టు సైతం ఈ పందాలను తప్పు పట్టినప్పటికీ సంక్రాంతి సాంప్రదాయ ముసుగులో ఇవి నిరాటకంగా ప్రతి ఏటా సాగుతుంటాయి. అయితే ఈసారి ఆ జాడ కానరావడం లేదు. ముఖ్య కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి అని చెప్పవచ్చు. ఆయన కట్టుదిట్టమయిన పోలిసింగ్ చేస్తారని, తప్పు చేసిన పోలీస్ అధికారులు దండించేందుకు కూడా వెనకాడరని బాధ్యతలు చేపట్టి నుంచి జరిగిన సంఘటనలు చెబుతున్నాయి. దాంతో కోనసీమ జిల్లా లో పనిచేసే పోలీసులు పందెం ఊసే ఎత్తట్లేదు. నాలుగు రోజుల క్రితం జిల్లా ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి కోడిపందాల నిర్వహిస్తే ఊరుకోమంటూ హెచ్చరిక జారీ చేశారు. ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని ఆయన చెప్పడంతో ఆయన వ్యవహారి శైలి తెలిసిన పందెం నిర్వహకులు వెనుకడుగు వేస్తున్నారు.


**పక్క జిల్లాలో పక్కా ఏర్పాట్లు...**

జిల్లా ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి హెచ్చరికల నేపథ్యంలో పందెం నిర్వాహకులు కోనసీమ బోర్డర్ దాటి కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం సుంకరపాలెం హైవే ప్రక్కన పది ఎకరాల లే అవుట్ లో కోడిపందాలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా ఎస్పీగా రవీంద్రబాబు ఉండగా సంక్రాంతి మూడురోజులు పందాలు సాగాయి. అదే ఆలోచనతో పందెం రాయుళ్లు కాకినాడ జిల్లా ను ఎంచుకున్నారు. అయితే కోనసీమలో బరులు ఏర్పాటు ఇప్పటివరకు కాన రావడం లేదు. ఇంకా వారం రోజులు సమయం ఉంది. ఖద్దరు నేతల వత్తిళ్లకు ఖాకి లు తలగ్గుతారా లేదా వేచి చూడాలి.

# స్క్వాడ్ ఖాళీ అయ్యింది..

## మరో కుర్చీల్లోకి అధికారులు ... ప్రభుత్వ ఆదేశాలు బేఖాతార్....

అమలాపురం రూరల్ , జనవరి 3 , (ప్రభాత వార్త): ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాల్సిన అధికారులే ప్రభుత్వ ఆదేశాలను భేఖాతార్ చేశారు. దాంతో లేఅవుట్స్ విజిలెన్స్ స్క్వాడ్ ఖాళీ అయ్యింది. వారికున్న రాజకీయ, ఆర్థిక అండదండలతో వేరే కుర్చీల్లోకి జారుకున్నారు. వెరసి కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారు. పూర్తి వివరాల్లోకి వెళితే... ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించకుండా అక్రమ లేఅవుట్ల వ్యాపారం చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి కోట్లాది రూపాయల గండి కొడుతున్నారన్న ఉద్దేశ్యంతో వాటిపై ఉక్కు పాదం మోపేందుకు ప్రభుత్వం 2021 జులై 29వ తేదీన డివిజనల్ స్థాయి లేవుట్స్ విజిలెన్స్ స్క్వాడ్ ను నియమించింది. ఈ స్క్వాడ్ లో ఒక ఈవోపిఆర్డీ, ఒక పంచాయితీ కార్యదర్శి, ఒక జూనియర్ అసిస్టెంట్ ముగ్గురు ఉద్యోగుల బృందం ఉండేలా పిఆర్ అండ్ ఆర్ డి కమిషనర్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ల ద్వారా జిల్లా పంచాయితీ అధికారులకు పంపించి విజిలెన్స్ స్క్వాడ్ తక్షణమే అమల్లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలంటూ ఆదేశించారు. లేఅవుట్స్ ను తనిఖీలు చేసన్తూ నిబంధనలకు కనుగుణంగా ప్రభుత్వ ఖజానాకు ఆదాయాన్ని సమకూర్చాలని స్క్వాడ్ కు అధికారాలు అప్పగించారు. ఈ స్క్వాడ్ డివిల్పివో కార్యాలయంలో ఉంటూ విధులు నిర్వర్తించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అందులో భాగంగానే అమలాపురం డివిజన్ లేఅవుట్స్ విజిలెన్స్ స్క్వాడ్ లో అమలాపురం ఈవోపీఆర్డీ జి మల్లిఖార్జున రావు, పంచాయితీ కార్యదర్శి జి.ఎస్ నారాయణరావు, భట్నవిల్లి జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ లను నియమించారు. అయితే కార్యదర్శి జిఎస్ నారాయణరావు ఒక్కరే విధుల్లో చేరారు. మిగిలిన ఈవోపీఆర్డీ మల్లికార్జునరావు, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ లు తమకున్న పలుకుబడిని ఉపయోగించారు. తమదైన శైలిలో పావులు కదిపారు. స్క్వాడ్ డ్యూటీలో చేరకుండా యధావిధిగా ఒకరు ఈవోపీఆర్డీ గాను మరొకరు జూనియర్ అసిస్టెంట్ గాను కొనసాగారు. ఇలా సుమారు సంవత్సరం కాలం పాటు స్క్వాడ్ విధులకు డుమ్మా కొట్టారు. ఒకే ఒక్కడు అన్నట్లుగా జిఎస్




నారాయణరావు మాత్రం స్కాడ్ లోనే కొనసాగుతూ వచ్చారు. ఇంతలో బదిలీలు రావడంతో భట్నవిల్లి గ్రామ పంచాయితీ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ అంబాజీపేట మండలం మాచవరం బదిలీ అయ్యారు. కార్యదర్శి హోదాలో జిఎస్ నారాయణరావు కూడా బదిలీ అయినప్పటికీ స్కాడ్ లోనే విధులు నిర్వర్తిస్తున్నారు. ఈవోపిఆర్డీ మాత్రం స్క్వాడ్ విధులకు హాజరు కాకుండా ఉన్నత హోదా కోసం ప్రయత్నాలు సాగిస్తూ వచ్చారు. అమలాపురం ఎంపీడీవో కుర్చీ కోసం కుస్తీ పట్లు పట్టిన ఫలితం దక్కలేదు. మరల ఇంతలో డివిల్పివో గా పనిచేస్తున్న ఆర్ విక్టర్ పదోన్నతిపై డిపిఓగా కాకినాడ జిల్లాకు వెళ్లారు. దాంతో అమలాపురం డివిల్పివో కుర్చీ ఖాళీ అయ్యింది. ఇక్కడ కూడా మరోసారి రాజకీయ, ఆర్థిక బలం ప్రయోగించినట్లు అప్పట్లో కోడై కూసింది. ఇందులో ఒక సీనియర్ పంచాయతీ కార్యదర్శి తనదైన శైలిలో చక్రం తిప్పినట్లు పుకార్లు షికారులు చేశాయి. ఎట్టకేలకు ఈవోపీఆర్డీగా పనిచేస్తున్న మల్లిఖార్జున రావు ఎఫ్ఎసి హోదాలో అమలాపురం డివిజనల్ పంచాయితీ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. స్క్వాడ్ లో ఒకే ఒక్కడుగా పనిచేస్తున్న జిఎస్ నారాయణరావు కూడా ఏమనుకున్నారో ఏమో గాని తనదైన శైలిలో అడుగులు వేసి డిపిఓ కార్యాలయానికి వెళ్లారు. ఇలా ఎవరికి వారు జారుకోవడంతో చివరకు లేఅవుట్స్ విజిలెన్స్ స్క్వాడ్ మొత్తం ఖాళీ అయిపోయింది. అక్రమ లేఅవుట్లపై కొరడా రుళిపించి ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చాలన్న ఆశయాలకు తూట్లు పడ్డాయి. ప్రభుత్వ ఆశయాలు నీరు గారాయి. కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి చిల్లు పడింది.

# చంద్రబాబు మొసలి కన్నీరు కారుస్తున్నారు.!

## ముఖ్యమంత్రి జగన్.. వైఎస్ఆర్ పెన్షన్ కానుక పెంపు వారోత్సవాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి..



రాజమహేంద్రవరం బ్యూరో, జనవరి 03, (ప్రభాతవార్త) : చంద్రబాబు నాయుడుని గమనించండి. రాష్ట్రంలో జరుగుతున్న కుళ్లు రాజకీయాలు చూడండి. ఈ పెద్ద మనిషి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్‌ను తానే వెన్నుపోటు పొడిచి మళ్లా మొసలి కన్నీరు కార్చేది ఈ పెద్ద మనిషే అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విరుచుకు పడ్డారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక పెంపు, లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న సీఎం వైయస్.జగన్ అనంతరం బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఎన్టీఆర్ అయినా, ప్రజలైనా మంద్రబాబుకు తెలిసిన నైజం వెన్నుపోటు పొడవడం. ఫోటో షూట్, డ్రామాలు చేయడం, మొసలి కన్నీరు కార్చడం ఇదే ఈ పెద్దమనిషి నైజం అన్నారు. ప్రతి అడుగులోనూ మోసమేనని, ఇదే పెద్ద మనిషి, 45 సంవత్సరాల ఇండస్ట్రీ అని చెప్పుకునే ఈ మనిషి ఎన్నికలప్పుడు మాటలు చెప్పి, రంగురంగుల మేనిఫెస్టో ఇచ్చి ఎన్నికలు అయిపోయి, గెల్చిన తర్వాత ఆ మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేశారాన్నారు. ఇటువంటి వ్యక్తి ఎన్నివెన్నుపోట్లు పొడిచినా ఈనాడు రాయదు, ఆంధ్రజ్యోతి చెప్పదు. టీవీ5 చూపించదు.దత్తపుద్రుడు ప్రశ్నించడు. కారణం వీళ్లంతా ఒక గజదొంగల ముఠా అన్నారు. అప్పట్లో జరిగిన ఏకైక స్కీం... దోచుకో, పంచుకో, తినుకో(డీపీటీ ). అందుకే ఆ పెద్దమనిషి చంద్రబాబు నాయుడును మరలా అధికారంలోకి తేవడం కోసం ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5, దత్తపుత్రుడు ఇంతగా కష్టపడుతున్నారనియాందిపడ్డారు. దేవుడు దయ, మీ ఆశీస్సులు చాలని, చల్లని ఆశీస్సులు మాత్రమే అన్నారు. పేదవాడికి ఇంగ్లిషు మీడియం చదువులు వద్దంటున్నారు, పేదవాడికి ఇళ్లులు కట్టించవద్దంటున్నారు. పేదవాడికి మంచి చేస్తే రాష్ట్రం శ్రీలంక అయిపోతుందంటున్నారు. ఇటువంటి పేదవాడి వ్యతిరేకశక్తులతో మీ బిడ్డ పోరాటం చేస్తున్నాడన్నారు. దేవుడి దయతో పేదలకిచ్చిన మరో మాటను నిలబెట్టుకుంటూ ఈరోజు రాజమండ్రిలో మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నానని ఒకటో తారీఖున పెన్షన్ ఇచ్చే కార్యక్రమం మొదలు పెట్టి వారోత్సవాలు జరుపుకుంటున్నాం. అందులో భాగంగా మీ బిడ్డ మీతో మమేకమయ్యేందుకు ఇవాళ రాజమండ్రి వచ్చాడు. అభాగ్యులకు, ఎవరూ లేనివాళ్లకు, ఎలాంటి అండ లేని పరిస్థితుల్లో, ఎలాంటి సంపాదన లేని పరిస్థితుల్లో మిగిలిపోయిన అవ్వాతాతలకు, వికలాంగులకు, వితంతువులకు, అభాగ్యులకు అండగా నిలబడుతూ మన ప్రభుత్వం మరో ముందడుగు వేసిందన్నారు.




**ఇచ్చిన మాటకు కట్టుబడి...**

పెన్షన్ సొమ్మును పెంచుకుంటూ పోతామని చెప్పిన మాటను నిలబెట్టుకుంటూ... వారి పెన్షన్ సొమ్మును నెలకు రూ.2750 పెంచుతూ గొప్ప ముందడుగు పడింది. దీనివల్ల అవ్వాతాతలకే కాకుండా వితంతువులకు, చేనేతలకు, కల్లుగీత కార్మికులకు, ఒంటరి మహిళలకు, మత్స్యకారులకు, సాంప్రదాయ వృత్తిపై ఆధారపడి ఉన్న చర్మకారులతో పాటు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఈ పెంపుదల వర్తిస్తుంది. ఏకంగా 64 లక్షల మంది కుటుంబాలలో మరిన్ని చిరునవ్వులు నింపుతూ మరికొంత ఆర్థిక సౌలభ్యం జరుగుతుందన్నారు.

**రూ.10వేల వరకు పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం.గాక్**

అవ్వాతాతలకే కాకుండా పుట్టుకతోకానీ, పుట్టిన తర్వాత కానీ అంగవైకల్యానికి గురైన అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములకు దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నవారికి, డయాలసిస్ చేసుకుంటున్నవారికి, తలసీమియా, సికిల్‌సెల్‌ఎనీమియా, హీమోఫీలియా, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు, బోదకాలు, చివరకు పక్షవాతం వచ్చి మంచానికే పరిమితమైన వాళ్లకు, కండరాల క్షీణత, కుష్టువ్యాధి, కిడ్నీ, కాలేయం,గుండె ట్రాన్స్‌ప్లాంట్ జరిగిన నిరుపేదలందరికీ ప్రభుత్వం తరపునుంచి పెన్షన్లు ఇస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్ సొమ్మూ రూ.2,750 నుంచి రూ.10వేల వరకు ఇస్తున్న రాష్ట్రం ఎక్కడైనా ఉందంటే అది మన రాష్ట్రమే అనితెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు టానేటి వనిత, పినిపే విశ్వరూప్, చెల్లుబోయిన వేణు, ఎంపీ లు మా ర్గాని భారత్ తదితరులు పాల్గొన్నారు.



# అయినవిల్లి లంకలో 22కేజీల గంజాయి పట్టివేత

అయినవిల్లి, జనవరి 3 ( ప్రభాత వార్త ) : గంజాయి.... చాలా రోజులుగా అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తెగ పట్టుబడుతోంది. వీటిని ఆరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక ఆపరేషన్లు కూడా చేపడుతున్నారు. కిలోల కొద్ది గంజాయిని సీజ్ చేసేస్తున్నారు. మరోవైపు స్మగ్లర్లు మాత్రం.. ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. కొత్త కొత్త క్రియేటివిటీతో సాఫీగా సరఫరా చేస్తూ దందా నడిపిస్తున్నారు. ఎలా సప్లై చేసినా పోలీసులు పట్టుకుంటున్నారని తెలిసిన ఓ ముఠా....సరికొత్త ఎత్తుగడకు తెరలేపింది. నిరుద్యోగ యువతనే లక్ష్యంగా చేసుకున్న ముఠా గంజాయిను గుట్టు చప్పుడు కాకుండా గ్రామీణ ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నారు. అయినవిల్లి మండలంలో గంజాయి జోరుగా సరఫరా సాగుతూ ఉందన్న ' వార్తా ' కథనాలు ఇటీవల వెలువడ్డాయి. ఈ నేపధ్యంలో మాటు వేసి 22 కేజీల గంజాయి ముఠాను పట్టుకున్నారు. అయినవిల్లి మండలం అయినవిల్లి లంక గ్రామంలో గంజాయి ముఠా గంజాయి సరఫరా చేసేందుకు బారాసారాలు సాగుతున్నాయంటూ అయినవిల్లి పోలీసులకు పక్కా సమాచారం అందింది. సమాచారం అందుకున్న పోలీసులు మంగళవారం అయినవిల్లి లంక దుర్గమ్మ గుడి వద్ద అప్పటికే 22 కేజీల గంజాయితో సిద్ధంగా ఉన్న అంబాజీపేటకు చెందిన గోసంగి అఖిల్ , సరెళ్ళ వివేక్ , నేదునూరి మణికుమార్ , అమలాపురానికి చెందిన యేడిద వికెల్ వెంకట్ లను అదుపులోకి తీసుకొని వారు వద్దనున్న 22




కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు. అక్రమంగా గంజాయి తరలిస్తున్న నలుగురు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. గంజాయి ఎక్కడ నుంచి తీసుకొచ్చారు , అయినవిల్లి లంకలో ఎవరికి ఎవరు బేరాలు పెట్టారు... ఈ స్మగ్లింగ్లో ఎవరెవరు పాల్గొన్నారన్న విషయాలపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తలు సూచనలు



గోకవరం జనవరి 3 ప్రభాత వార్త : గోకవరం మండలం సంజీవయ్యనగర్ అంగన్వాడీ సెంటర్ నందు యుక్త వయసులో గర్భధారణ తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు ప్రమాదకర పరిస్థితులు శ్రేయస్సు కరమైన వివాహ వయస్సు ప్రభుత్వ ఆసుపత్రిలో లభించే సేవలు వివిధ పథకాలువంటిఅంశాలనుగురించిఎమ్.పి.హెచ్.ఈ.ఓ రాయుడు మరియు ఎమ్.ఎల్.హెచ్.పి. వి.మౌనిక మాట్లాడారు.ఈ కార్యక్రమంలో యుక్త వయస్సులో నున్న ఆడపిల్లలు,తల్లులు అనగా గర్భవతులు,బాలింతలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం మండలంలోని అన్ని హెల్త్ క్లినిక్స్ నందు జరుగునని మరియు అందరికీ అవగాహన కల్పించబడుతుందని తెలిపారు.ఈరోజు జరిగిన కార్యక్రమంలో హెచ్.వి.లక్ష్మీకాంతం,ఏ.ఎన్.ఎమ్. బేబీ, అంగన్వాడీ టీచర్ బేబీ,పాల్గొన్నారు.

# మహిళలకు సావిత్రి భాయ్ పూలే ఆదర్శం



సఖినేటిపల్లి,జనవరి 3,ప్రభాత వార్త: మహిళా శక్తికి సావిత్రి భాయ్ పూలే ఆదర్శం అని రాజోలు నియోజకవర్గ బహుజన సమాఖ్య నాయకులు అభిప్రాయపడ్డారు. మలికిపురం లోని ఎమ్వీఎన్ కాలేజ్ లో జరిగిన సావిత్రిభాయ్ పూలే జయంతి ఉత్సవాలలో సఖినేటిపల్లి మండలం నుంచి ఉత్తమ ఉపాధ్యాయినిలుగా కేశవదాసుపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ సుజాత,కంతేటివారిపోడు ఎంపీయుపిఎస్ ఉపాధ్యాయిని టీ కేడీ భవాని, అంతర్వేది ఆదర్శనగర్ ఎంపిపి పాఠశాల ఉపాధ్యాయిని టి.అంజలిలను ఉత్తమ ఉపాధ్యాయునిలుగా ఎంపిక చేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గెడ్డం రాజ్యలక్ష్మి,బహుజన సమాఖ్య వ్యవస్థాపకులు బత్తుల లక్ష్మణ రావు, అధ్యక్షులు తులసి భాస్కరరావు,కార్యదర్శి గుబ్బల బాబ్జి, ఎమ్ ఈ ఓలు విజయశ్రీ,మనోహరం,రోటరీ క్లబ్ అధ్యక్షులు ఫిలిప్ రాజు,మాజీ సర్పంచ్లు తోటే ప్రతాప్,జానా బాబ్జి,నల్లి రాజబాబు,నల్లి విశ్వనాథం,తాడి సహదేవ్,జక్కంపూడి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# బిక్కవోలు తోటపేటలో ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి

బిక్కవోలు ప్రభాత వార్త జనవరి3 : బిక్కవోలు మండలం బిక్కవోలు తోటపేటలో ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి"కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఇంటి ఇంటికి వెళ్ళి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలు తెలుసుకుని, పార్టీ ఇచ్చిన అభిప్రాయ సేకరణ పత్ర%శీ%లో వివరములు సేకరించి, పార్టీ నిర్దేశించిన ఫోన్ నెంబర్ 9261292612 కి మిస్డ్ కాల్ ఇవ్వమని, తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి సుబ్బారెడ్డి, తూర్పుగోదావరి జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షులు దేవదానరెడ్డి,తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి త్రిమూర్తులు,అనపర్తి నియోజకవర్గ వాణిజ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ శ్రీను,మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు రామచంద్రరావు, కుమార్,అనపర్తి నియోజకవర్గ బీసీ సెల్ అధికార ప్రతినిధి



సుబ్రహ్మణ్యం,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు వెంకటేష్,భవాని, ఇస్సాకు,దుర్గాప్రసాద్,రాజేష్,వీరబాబు, చందు,రామకృష్ణ, డిమ్,బిక్కవోలు గ్రామ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నాని,చక్రి,మండల మరియు గ్రామ నాయకులు పాల్గోన్నారు.

# సావిత్రిబాయి పూలే 192 వ జయంతి వేడుకలు

గండేపల్లి జనవరి 3 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యాసంస్థల ప్రాంగణంలో గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో ప్రముఖ సంఘ సంస్కర్త తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే 192 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్యాంపస్ డైరెక్టర్ ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.యం.శ్రీ నివాసరెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాటం, అంతులేని వివక్షతను ఎదుర్కొంటూ బాలికా విద్య కు సావిత్రిబాయి పూలే నాంది పలికారు అని పేర్కొన్నారు. గొప్ప మానవతా వాది పూలే జయంతి పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనందదాయకమని. తమ ఆదిత్య విద్యాసంస్థలు ప్రగతి పథంలో పయనించడానికి మహిళా ఉపాధ్యాయుల అంకిత భావం ప్రశంసనీయమన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న మహిళా ఉపాధ్యాయులు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు డా.ఎస్.రమాశ్రీ, డా.రాధ,డా.యు.రాజ్యలక్ష్మి, డా. వానతి,



డీన్. జే. డి.వెంకటేష్, గ్రంథాలయ అధికారి కె.అశోక్ కుమార్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్ పోటీలలో సత్తా చాటిన ఆదిత్య విద్యార్థులు

గండేపల్లి జనవరి 3 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ క్యాంపస్ ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 27,28,29 తేదీల్లో పి .ఆర్. జి.సి. కాకినాడలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో తమ విద్యార్థులు పలు పథకాలు గెలుపొందినట్లు క్యాంపస్ డైరెక్టర్ డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కె. దుర్గాప్రసాద్ 400 వందల మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం ,అలాగే లాంగ్ జంప్ లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నాడు అని తెలిపారు. అదేవిధంగా ఎస్.ఎఫ్.ఐ వారు నిర్వహించిన క్రీడా పోటీలలో ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన సాంతు 100 మీటర్ల పరుగు పందెంలో మొదటి బహుమతి,లాంగ్ జంప్ లో మొదటి బహుమతి గెలుపొందినట్లు తెలిపారు. విజేతలుగా నిలిచిన దుర్గాప్రసాద్,సాంతు లను ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా. ఎన్. సతీష్ రెడ్డి ,ప్రిన్సిపాల్స్ డా. ఎం.శ్రీనివాస్ రెడ్డి, డా. డోలా సంజయ్ సుబ్రహ్మణ్యం, కోచ్ జి. వి. ప్రతాప్ రెడ్డి తదితరులు అభినందించారు.



# కుల మతాలకు అతీతంగా దుస్తులు పంపిణీ

ఆత్రేయపురం, జనవరి 3( ప్రభాతవార్త ) : డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శ్యామ్ జాదుగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ సౌజన్యంతో నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా కుల మతాలకు అతీతంగా హిందూ, క్రైస్తవ, ముస్లిం లకు చెందిన సుమారు 30 మంది పేదలకు దుస్తులను అనూస్ అధ్యక్షురాలు కాశిన అన్నపూర్ణ తమ సంస్థ నూతన కార్యాలయం లో పంపిణీ చేశారు. కార్య క్రమం లో శ్యామ్, అన్నపూర్ణ, తేజశ్రీ, రుషిత్, జాన్వీక పాల్గొన్నారు.



# పారదర్శకంగా రీ సర్వే పూర్తి చేయాలి

## - కార్పొరేషన్ కమిషనర్ రమేష్



కాకినాడ సిటీ, జనవరి 3,ప్రభాత వార్త: జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకంలో భాగంగా జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ సంబంధిత సిబ్బంది సూచించారు. సర్వేపై మంగళవారం స్థానిక స్మార్ట్‌సిటీ కార్యాయంలో సచివాలయ అడ్మిన్లు, ప్లానింగ్ సెక్రటరీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రీ సర్వేలో ప్రతీ సర్వే నెంబర్‌లోని ఆస్థులన్నింటిని నిర్ధారణ చేసుకుని ప్రతీ ఒక్క భూమి రికార్డుల్లో నమోదయ్యేలా సిద్ధం చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి ఆన్‌లైన్ చేసుకునే విధానంపై త్వరలోనే మార్గదర్శకాలు జారీ అవుతాయని, ఈలోపుగా మాస్టర్ ట్రైనర్లు ద్వారా డేటాను నమోదు చేసే అంశంపై సంబంధిత సిబ్బంది పూర్తి అవగాహన కల్పించుకోవాలని కమిషనర్ సూచించారు. రీ సర్వే వల్ల అనేక భూ వివాదాలకు, సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉన్నందున ఈ విషయంలో సిబ్బంది పూర్తి అవగాహనతో సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. ఇచ్చిన లాగిన్‌లో ఎలా నమోదు చేయాలనే అంశంపై ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు.నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, ఏసీపీ నాగశాస్త్రులు, సర్వేయర్ ఆచారి సమావేశానికి హాజరయ్యారు.

# స్త్రీల విద్యాభివృద్ధికి పాటుపడ్డ సంఘ సంస్కర్త సాయిత్రిబాయి పూలే

ముమ్మిడివరం, జనవరి 3, (ప్రభాత వార్త) : కుల మతాలకతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిని, స్త్రీల విద్యాభివృద్ధి కోసం పాఠశాలలనే ప్రారంభించిన గొప్ప సంఘసంస్కర్త, ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ముమ్మిడివరం నగర పంచాయతీ చైర్మన్ కమిటీ ప్రవీణ్ అన్నారు. పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ముమ్మిడివరం మండలంలోని తారా కళాశాలలో సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలు పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు కే వెంకటేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర పంచాయతీ చైర్మన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలోని అస్పృశ్యలకు, మహిళలకు సకల హక్కుల కోసం పోరాటం చేయడం ద్వారా ఆమె త్యాగశీలయిందన్నారు. అదేవిధంగా నగర పంచాయతీ కమిషనర్ జి.లోవరాజు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఆమె చూపిన బాటలో నడవాలని, ఉన్నత విలువలు గల విద్యను అభ్యసించాలన్న విద్యార్థులకు సూచించారు. కళాశాల కరస్పాండెంట్ జీవీకే సుమంత్ మాట్లాడుతూ విద్యార్థులందరూ సామాజిక రుగ్మతలపై పోరాటం చేయాలని, వాటిని



రూపుమాపాలని ఆయన అన్నారు. మరొక సామాజిక కార్యకర్త పి బాబ్జి మాట్లాడుతూ సమాజంలో ఉన్నటువంటి అసమానతలను, సామాజిక రుగ్మతులపై సావిత్రిబాయి పూలే ఎంతో పోరాటం చేశారని, అదేవిధంగా విద్యార్థులందరూ కూడా అటువంటి పోరాటపటమను కలిగి ఉండాలని విద్యార్థులు అందరూ కూడా ఉన్నత శిఖరాల చేరుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో 17వ కౌన్సిలర్ బి సత్యశ్రీనివాస్, నాత్ర వీర్రాజు, పృథ్వీరాజ్, శరత్, పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ సభ్యులు ఎన్ రాంజీ, అరుణ్ కుమార్, సిహెచ్ సుధీర్, కే బాలు, కె.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగురుపై బైండోవర్ కేసులు

రాజవొమ్మంగి, జనవరి 3, ప్రభాతవార్త : సంక్రాంతి పండుగ సందర్భంగా ముందస్తులో భాగంగా రాజవొమ్మంగి, జడ్డంగి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆరుగురుపై మంగళవారం బైండోవర్ కేసులో నమోదు అయ్యాయని ఎస్.ఐ. తొర్లపాటి. గోపి నరేంద్రప్రసాద్, జడ్డంగి హెడ్ కానిస్టేబుల్ విల్లా. కిషోర్ తెలిపారు. ఉర్లాకులపాడుకు చెందిన ముగ్గురుని, రాజవొమ్మంగి చెందిన టీ. నూకరాజు, ఐ. శ్రీనివాస్, బి. లోవరాజు లను బైండోవర్ అనంతరం మండల మెజిస్ట్రేట్ కోర్టుకు హాజరు పర్చామని తెలిపారు.

## ఎమ్మెల్యే గొల్లపల్లిని కలిసిన పరిపాలన అధికారి మునిస్వామి

యానాం జనవరి 3,ప్రభాత వార్త:యానాం నియోజకవర్గం యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ను స్థానిక ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో కలిసి ఇరువురు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పరిపాలన అధికారి ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. అలాగే ఎమ్మెల్యే గొల్లపల్లి పరిపాలన అధికారి మునిస్వామిని



శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఏసుబాబుకి నివాళులు అర్పించిన మాజీమంత్రి గొల్లపల్లి



సఖినేటిపల్లి,జనవరి 3,ప్రభాత వార్త: మోరి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు, మండల సాంస్కృతిక విభాగ అద్యక్షులు చెల్లుబోయిన ఏసుబాబు (ప్రభు) అనారోగ్యంతో మృతి చెందారు.మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు,ప్రభు పార్థీవ దేహం పై తెలుగుదేశం జెండా కప్పి పూల మాలలు వేసి నివాళులర్పించి, ప్రభు కుమార్తెను,కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రఘాడ సానుభూతి తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో రాజోలు ఎంపిపి కేతా శ్రీనివాస్, ముప్పర్తి నాని, తాడి సత్యనారాయణ, పిండి సత్యనారాయణ, కడలి వెంకటరత్నం, బూసిమ్ నాగ సుబ్రహ్మణ్యం, పంగం సుధాకర్, కొండా సత్యనారాయణ, కొల్లు మహాలక్ష్మి, కొల్లబతుల చిరంజీవి, వాతాడి కొండబాబు, కవురు శ్రీనివాస్, గెద్దాడ సత్యనారాయణ, బొక్కా శ్రీనివాస్, బొక్కా సోమేశ్వరావు, కముజు ఏసుబాబు, చెల్లుబోయిన శ్రీనివాస్, ములికి తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యత పనుల అమలుకు కృషి చేయాలి



అమలాపురం, జనవరి3,ప్రభాతవార్త : డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పంచాయతీ రాజ్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో ఈఈ కె చంటిబాబు ఇంజనీరింగ్ అసిస్టెంట్లల నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చంటిబాబు మాట్లాడుతూ డైరీ ఆవిష్కరణ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ ప్రెయారిటీ పనులను అమలు చేయడం లో ఈఎ లు కృషి చేయాలన్నారు, ప్రాజెక్ట్ డిప్యూటీ ఇఇ మరియు రాష్ట్ర పిఆర్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్యం రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రం లో మొదటి సారి కోనసీమ జిల్లా నుండి ఇంజినీరింగ్ అసిస్టెంట్లు డైరీ తయారు చేయడం అందరికి ఆదర్శం అని ముందు ముందు సంఘటితం గా పని చేయాలని సూచించారు.డిప్యూటీ ఇఇ రాజ్ కుమార్ మాట్లాడుతూ సచివాలయం వ్యవస్థలో ఈఎ ల పాత్ర సాంకేతికం గా చాలా విలువైనదని తెలిపారు.ఈ కార్యక్రమం ముఖ్య భూమిక వహించిన ఈఎ అడహాక్ ప్రెసిడెంట్ కె.సురేష్, సెక్రటరి,వి. గజ గోవిందం బాబు కృషిని అందరు అభినందించారు. జిల్లాలోని వివిధ మండలాల సచివాలయాలకు చెందిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# సర్వవరం లో భారీ అన్నదానం



కాకినాడ రూరల్, జనవరి 3 (ప్రభాతవార్త): రూరల్ మండలం సర్వవరం గ్రామం లో పూల మార్కెట్ వద్ద వేంచేసియున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భారీ అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయం వద్ద ఏకాహం 24 గంటలు నిర్విరామంగా శ్రీరామనామ సంకీర్తనతో భజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మంగళవారం సుమారు నాలుగు వేల మందికి అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రెడ్డి సత్యానందం, పుల్ల ధర్మరాజు, పుల్ల రామకృష్ణ, ర్యాలీ నూకరాజు, యేసు,పూల మార్కెట్ వర్తక సంఘ వ్యాపారులు , అధిక సంఖ్యలోభక్తులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించాలి..

## ఎంపీపీ దొమ్మేటి..

అంబాజీపేట, జనవరి 03, ప్రభాతవార్త : అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందించాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు బూడిద వరలక్ష్మిలు అన్నారు. మండలంలోని మొసలపల్లి సచివాలయాన్ని మంగళవారం వీరు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ రోజు సచివాలయంలో మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు నిర్వహించే స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మేజర్ సమస్యలు ఉంటే మండల అధికారులకు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు అందించాలన్నారు. అనంతరం పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రంను తనిఖీ చేశారు. ప్రభుత్వ మెనూను పాటిస్తూ నాణ్యతతో కూడిన జగనన్న గోరుముద్ద పథకాన్ని ప్రతి విద్యార్థికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగాబత్తుల



సత్యనారాయణ, నాయకులు దంతులూరి శ్రీనురాజు, కట్టా రామచంద్రరావు, నాగాబత్తుల శ్రీనివాసరావు, కట్టా గోపాలకృష్ణ, కట్టా గోపాలకృష్ణగోఖిలే, దంతులూరి కృష్ణమూర్తి, కట్టా దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయిపూలే కి నివాళులర్పించిన వీసీ మొక్కా జగన్నాథరావు

రాజానగరం జనవరి 3 (ప్రభాత వార్త) : భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు నివాళు లర్పించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఈసీ హాల్ లో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వీసీ జగన్నాథరావు మాట్లాడుతూ నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్యగా మాత్రమే కాకుండా వ్యక్తిగతంగా సంఘ సంస్కరణకు పాటుపడిన మహనీయురాలు సావిత్రిబాయిపూలే అని కొనియాడారు. ఉ వెన్ ఎంపావర్మెంట్ కు నాంది పలికి ప్రతికూల వాతావరణంలో స్త్రీల హక్కుల కోసం పోరాటం చేసిన సావిత్రిబాయిపూలే ఆశయాలు ప్రసంశనియమన్నారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అన్నారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారన్నారు. కులవ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం



తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారని నివాళు లర్పించారు. ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పని చేసారని, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు డా. ఎన్. ఉదయభాన్కర్, డా. కె. నూకరత్నం, డా.పి. వెంకటేశ్వరరావు, డా.కె.వి.స్వామి, డా.పి.విజయనిర్మల, డా.వి. ఉమమహేశ్వరి, డా.ఎం.గోపాలకృష్ణ, డా.కె. రాజరాజేశ్వరిదేవి, సిఈ ఎస్.లింగారెడ్డి, ఫైనాన్స్ ఆఫీసర్ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లోనూ బాలికలు రాణించాలి


శంఖవరం జనవరి 3 ప్రభాతవార్త : నేటి సమాజంలో అన్ని రంగాల్లోనూ బాలికలు రాణించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శంఖవరం బ్రాంచి మేనేజర్ సునీల్ కుమార్ ఆకాంక్షించారు. మండల కేంద్రం శంఖవరంలో గల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయలో ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ కె సునీల్ కుమార్, అకౌంటెంట్ పి.ప్రతాప్ కుమార్ బాలికలు 220 మందికి నాప్కిన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ బాలికలందరూ బాగా చదువుకోవాలని, మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుఅనూ, సంఘ సంస్కర్తగానూ సావిత్రిబాయి పూలే ఆనాటి కాలంలోనే గుర్తింపు పొందారన్నారు. ఆమె జన్మదినాన్ని పురస్కరించుకుని 66 వేల రూపాయుల విలువైన నాప్కిన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రిన్సిపాల్ బి.బాల మణికుమారి, ఉపాధ్యాయ బృందం కెజిబివి తరపున ఎస్ బిఐ వారు చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలియజేసారు.



# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న జగన్ ప్రభుత్వం

రాజమహేంద్రవరం, జనవరి 03 : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజమండ్రి పర్యటన సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభ పై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ నిప్పులు చెరిగారు. ప్రభుత్వ పథకాలు నిలిపివేస్తామంటూ బెదిరించి మహిళలను తరలించడం సిగ్గుచేటని అన్నారు. ముఖ్యమంత్రి నగరంలో పర్యటిస్తే ఆ నగరంలోని ప్రతిపక్ష నాయకులందరినీ హౌస్ అరెస్టు చేసి నిర్బంధించే స్థాయికి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం దిగజారిపోయిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు ప్రజాస్వామ్య హక్కులకు భంగం కలిగించలేదని వైసీపీ ప్రభుత్వానికి మాత్రం ప్రజాస్వామ్యం అంటే అర్థం తెలియదని విమర్శించారు. కనీసం ప్రజలకు అభివాదం చేసే ధైర్యం లేనప్పుడు రోడ్ షో ల పేరుతో ట్రాఫిక్ ఆంక్షలు, వ్యాపారాల మూతవేతలు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించడం దేనికని ప్రశ్నించారు. ఒకవైపు దప దపాలుగా పెన్షన్ సొమ్మును పెంచుతున్నామని చెబుతూనే దొడ్డి దారిన కుంటి సాకులతో లబ్ధిదారులకు తొలగిస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని దివాలా తీయించి ప్రజలను ముంచుతున్న విషయం అందరికీ తెలిసింది కాబట్టే వైసీపీ పార్టీ పెట్టే సభలకు జనాల స్వచ్ఛందంగా వచ్చే పరిస్థితి లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో తప్పకుండా జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపుతారని అన్నారు.

# వృద్ధులు వికలాంగులు ఆందోళన



ఏలేశ్వరం జనవరి 3 (ప్రభాతవార్త): మండలంలోని పెద్దనాపల్లి లో గ్రామ సచివాలయం వద్ద పెన్షన్ లబ్ధిదారులు అయినా వృద్ధులు వికలాంగులు గ్రామ సచివాలయం వద్ద ఆందోళన చేపట్టారు.ప్రతినెల ఒకటవ తేదీ న పింఛను ఇంటింటికీ వాలంటీర్ అందించే వారని, ఈ నెల గ్రామ సర్పంచ్ ఇంటికొచ్చి పింఛన్లు తీసుకోవాలని చెప్పడం తో లబ్ది దారులు నిరసన చేపట్టారు.వికలాంగులు, వృద్ధులు వెళ్ళ లేని స్థితిలో ఉంటే రాజకీయ లబ్ది పొందాలని వైఎస్సార్ పార్టీకి చెందినగ్రామ సర్పంచ్, ఇంటికొచ్చి పింఛను అందుకోవాలని చెప్పడం తో మూడు రోజుల నుండి పింఛను అందక అవస్థలకు గురవుతున్నారు.అధికారులు పట్టించు కోలేదు అని వారు వాపోయారు. ప్రతి నెల మాదిరి ఒకటవ తేదీన ఇంటింటికీ యదావిధిగా అందించాని లబ్ది దారులు డిమాండ్ చేశారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

రాజవొమ్మంగి, జనవరి 3, ప్రభాతవార్త :జనవరి 3 తేదీ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయుని , సంఘసంస్కర్త అయిన సావిత్రిబాయి పూలే జయంతిని లబ్బర్తి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు మంగళవారం ఇన్చార్జి ప్రదానోపాధ్యాయులు జి సూర్యనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రాజబాబు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీ విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణి స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన గొప్ప నాయకులు ,మంచి రచయిత్రి , పితృస్వామ్యం వ్యవస్థ పై మొదలగు వాటి పై కృషి చేశారు . 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా నమ్ గాంవ్ లో సావిత్రిబాయి పూలే జన్మించింది. 9 ఏండ్ల వయసులో జ్యోతిరావు పూలేను వివాహం చేసుకోవడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు సూర్యనారాయణ



మాట్లాడుతూ నిర్లక్ష్యరాస్యులు ఉన్న సావిత్రిబాయికి భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు విజ్ఞానం నేర్పి సామాజిక ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారన్నారు..1847లో బలహీన వర్గాల బాలికలు కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించారు అని ఆమె పూర్తి జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుమ్మడి సూర్యనారాయణ , సొర్లం రాజబాబు, నైని దుర్గాప్రసాద్, సాధనపల్లి సత్యనారాయణ, బూడి శ్రీనుబాబు, చోడి రాధ, విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



రంపచోడవరం, జనవరి 3:- అల్లూరి సీతారామరాజు జిల్లాలోని స్పందనకు వచ్చిన సమస్యలన్నీ పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్ని మండలాలకు సంబంధించిన వివిధ శాఖ అధికారులను ఆదేశించారు, మంగళవారం స్థానిక ఐటీడీఏ సమావేశపుహాలు నుండి జిల్లాలోని అన్ని మండలాలకు సంబంధించిన వివిధ శాఖ అధికారులతో వివిధ పథకాలు లబ్ధిదారులకు అందజేసే విధంగా స్పందనకు వచ్చిన సమస్యలను పరిష్కరించే విధంగా జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందనకు వచ్చిన సమస్యలన్నీ అప్లోడ్ చేసి సంబంధిత దరఖాస్తుదారునికి రసీదులు ఇవ్వాలని ఆయన అన్నారు. స్పందనకు వచ్చిన సమస్యలకు సంబంధించిన దరఖాస్తులన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. స్పందన కు సంబంధించిన ఒక సర్క్యులర్ జారీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులు గురించి ఒక సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. జిల్లాలోని గ్రామ సచివాలయాలకు సంబంధించిన సిబ్బంది మహిళా పోలీసులు అంగన్వాడి కేంద్రాలు. ఆశ్రమ పాఠశాలలు. పాఠశాలలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన అన్నారు. చిన్నపిల్లలకు సంబంధించిన టీకాలని సకాలంలో వేయాలని అదేవిధంగా గ్రామ సచివాలయాల పరిధిలో పాఠశాలలను ఏఎన్ఎం ఆశ వర్కర్లు. వైద్యాధికారులు పర్యటించి పర్యవేక్షించాలని ఆయన అన్నారు. జిల్లాలోని సచివాలయాల పరిధిలో గ్రామాలలో మండల కేంద్రాలలో లింకు రోడ్లలో టూరిజం ప్రాంతాలలో పారిశుధ్య కార్యక్రమాలు ఎప్పటికప్పుడు నిర్వహించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామ సచివాలయాలకు సంబంధించిన సిబ్బంది విధులకు వచ్చిన వెంటనే బయోమెట్రిక్ హాజరువేయాలని సాయంకాలం విధులు ముగించుకొని వెళ్లే ముందు కూడా బయోమెట్రిక్ హాజర్ వెయ్యాలని ఆయన అన్నారు. అన్ని స్కూళ్లలో మధ్యాహ్న భోజన పథకం ఏ విధంగా నిర్వహించిచున్నది ఆయన ఆరా తీశారు. జిల్లాలోని రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు గృహాలు నిర్మించుకునేందుకు 1,80,000 మంజూరు చేయడం జరుగుతుందని అదేవిధంగా మండలాల వారిగా ఎంతమంది పేదలకు ఇండ్లు మంజూరు చేసింది అన్నిటికి జియో టాకింగ్ చేసింది లేనిది మంజూరైన గృహాలు ఏ స్టేజిలో ఉన్నవి తదితర వివరాలు సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులందరికి అవగాహన కల్పించాలని ఆయన అన్నారు అన్ని గ్రామ సచివాలయాలకు సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఎంపీడీవోలు సమావేశాలు ఏర్పాటు చేసుకుని మంజూరైన గృహాలు సకాలంలో నిర్మించుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. జిల్లాలోని గ్రామ సచివాలయాలు. హెల్త్ వెల్నెస్ సెంటర్లు. రైతు భరోసా కేంద్రాలు సంబంధించిన పనులు సకాలంలో పూర్తి చేయించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లాలోని ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించిన పెండింగ్ లో ఉన్న వాటిని ఈ కేవైసీ చేయించాలని ఆయన అన్నారు. జిల్లాలోని ప్రధానమంత్రి ఆయుష్మాన్ పథకం ద్వారా లబ్ధిదారులకు ఏ విధంగా అమలు చేయుచున్నది మండలాల వారిగా జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలన్నీటికి పంచాయతీ పరిధిలోని వెల్ఫేర్ అసిస్టెంట్ లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు దేవిద్రాజు. నాగేశ్వరావు. ఎ పి డి వెలుగు శ్రీనివాసరావు. ఎంపీడీవోలు ఎం.వి.ఆర్ కుమార్ బాబు. వివేక్. డిపిఎం అపర్ణ. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చైతన్య బాబు. రాజేంద్ర బాబు. రంగనాథ్. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వీడియో కాన్ఫరెన్సో చింతూరు సబ్ కలెక్టర్ పర్మన్ అహ్మద్ ఖాన్. జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు. హౌసింగ్ ప్రాజెక్టర్ డైరెక్టర్ బాలు నాయక్ ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# కాలేజ్ కమ్ యూనివర్సిటీ టీం సెలక్షన్లో శ్రీ ప్రజ్ఞ



బిక్కవోలు ప్రభాత వార్త జనవరి 3 : ఈ రోజు న అనపర్తి లో జరిగిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఇంటర్ కాలేజ్ కమ్ యూనివర్సిటీ టీం సెలక్షన్లో శ్రీ ప్రజ్ఞ విద్యార్థులు ద్వితీయ స్థానమును సాధించారు. శ్రీ ప్రజ్ఞ కాలేజ్ విద్యార్థులైనటువంటి సిహెచ్ రాజు, బి స్వామి, ఎస్ సంతోష్, ఎన్ నజహ, పి నాగేంద్ర, ప్రవీణ్ లు బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో ద్వితీయ స్థానాన్ని సాధించారు వీరిలో . రాజు మరియు స్వామి యూనివర్సిటీ టీం కి ఎంపికైనారు వీరు బెంగుళూరులో జరిగే పోటీల్లో ఆడతారు అని కళాశాల కరస్పాండెంట్ ఓదూరి శ్రీను తెలియజేశారు విద్యార్థులను అనపర్తి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గౌరవనీయులు శ్రీ జే వి వి సుబ్బారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ గోవిందరాజు , కృష్ణారెడ్డి మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# వైసిపి పాలనలో కాపులకు అన్యాయం

కాకినాడ రూరల్, జనవరి 3,(ప్రభాతవార్త) : వైసిపి పాలనలో కాపులకు తీవ్రమైన నష్టం కలుగుతుందని, ఉద్యమం కొనసాగించే సమయం వచ్చిందని పలు రాజకీయ పార్టీల నాయకులు ఆంధ్రకాపు సద్భవనా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసును కలిసి కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో చంద్రబాబు కొద్దిగానైనా న్యాయం చేస్తే నేడు కాపుల ఓట్లుతోగద్దెనెక్కిన వైసిపి ప్రభుత్వం కాపులను తీవ్రంగా వంచించి అన్యాయం చేసిందనీ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పార్టీల కాపులు రాజకీయ పార్టీలకు అతీతంగా ఎకమై ప్రభుత్వం పై ఉద్యమం చేయటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. గతంలో ముద్రగడ్డ నాయకత్వంలో వాసిరెడ్డి ఏసుదాసు చేసిన ఉద్యామాన్ని ఉటంకిస్తూ రానున్న రోజుల్లో మరిన్ని పోరాటాలు చేయాలనీ వాసిరెడ్డి ఏసుదాసు ను కోరారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి మాట్లాడుతూ కాపులలో ఉన్న కాపు, తెలగా, ఒంటరి,బలిజ కులాల అభ్యున్నతికు తాను శక్తి వంచన లేకుండా కృషి చేయటానికి అన్ని వేళలా సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. రాజకీయాలు వేరు కులం అభివృద్ధి వేరునని తనను



కలవటానికి వచ్చిన పలువురు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ఒక కార్యచరణ రూపొందిస్తామని అన్నారు. వాసిరెడ్డి ఏసుదాసు ను కలిసిన వారిలో పశ్చిమ గోదావరి జిల్లా జనసేన నాయకులు బోలిశెట్టి శ్రీనివాస్, పిఠాపురం జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీదర్, నరసాపురానికి చెందిన చాగంటి మురళీకృష్ణ, నారాయణమూర్తి రామశెట్టి సురేశ్, ఎం రాజేంద్ర ప్రసాద్, జి సురేష్ ఉభయ గోదావరి జిల్లాల్లో నుండి పలువురు కాపు నాయకులు కలిసారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# వైసిపి పాలనలో ' ఇదేం కర్మ మన రాష్ట్రానికి

అయినవిల్లి , జనవరి 3 ( ప్రభాత వార్త ) : రాష్ట్రానికి పట్టిన కర్మను వదిలించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాసరావు అన్నారు. టిడిపి పార్టీ పిలుపు మేరకు వెలిగండ్ల అయినవిల్లి మండలంలోని సిరిపల్లి గ్రామంలో ఆగ్రామశాఖ అధ్యక్షుడు కుంచే చంద్రకాంతుడు అధ్యక్షతన మంగళవారం ' ఇదేం కర్మ మన రాష్ట్రానికి ' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కో కన్వీనర్ నామన రాంబాబు ప్రజలతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చాక సామాన్యుడు బతికే పరిస్థితి లేకుండా నిత్యావసర వస్తువుల ధరలు ఎక్కడ లేని విధంగా పెరిగాయని విమర్శించారు. రాష్ట్ర నాయకులు డొక్కా నాద్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతం ఇవ్వలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందన్నారు. ఇలాంటి ప్రభుత్వం అవసరమా అని పేర్కొ న్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనంద్ సాగర్ మాట్లాడుతూ సిఎం జగన్ పాలనతో రాష్ట్ర అభివృద్ధి తిరోగమనంలో ఉందని ఆరోపించారు. ఇంటింటికీ తిరిగి జగన్ పాలన సంక్షోభ పాలనకు దారి తీస్తోందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో హెచ్ ఆర్ డి సభ్యులు నేదునూరి వీర్రాజు



,పెండ్లి రమేష్ , కళ్ళేపల్లి సుబ్బరాజు , మద్దాల పెద్దాపురం , మట్టపర్తి రాజేశ్వరరావు, గుమ్మడి వెంకటేశ్వరరావు, మేడిశెట్టి అంజిబాబు , దంగేటి రమణ , వస్కా శ్యాం ,గెల్లా అశోక్ , వర్రే శ్రీనివాసరావు , సలాది పుల్లయ్య నాయుడు , మందపాటి కిరణ్ కుమార్ , మోర్త వెంకటేశ్వరరావు , మోర్త సత్తిబాబు , ఉంద్రు శేషారత్నం , చప్పిడి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రౌతులపూడిలో గడపగడపకు మన ప్రభుత్వం

రౌతులపూడి, జనవరి 3 ( ప్రభాతవార్త ): రౌతులపూడి గ్రామ సచివాలయం 2పరిధిలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్రప్రసాద్ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల నుండి పింఛన్ దారులకు 250 రూపాయలు అదనంగా పెంచి 2750 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# బాల బాలాజీ స్వామి వారికి రిఫ్రిజిరేటర్ సమర్పణ

మామిడికుదురు.జనవరి03 ప్రభాతవార్త : బ్యాంక్ ఆఫ్ బరోడా అప్పనపల్లి బ్రాంచ్ పాసర్లపూడి వారు శ్రీ బాల బాలాజీ స్వామి వారి నిత్య అన్నదానము నకు మంగళవారం రిఫ్రిజిరేటర్ సమర్పించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎం.కె.టి.నాగవరప్రసాద్, ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టాల సత్తిబాబు, గూటం శ్రీను, ఆలయ ఉప ప్రధాన అర్చకులు మద్దాలి తిరుమల సింగరాచార్యులు, ఆలయ సిబ్బంది,బ్యాంక్ సిబ్బందికి స్వామి వారి లడ్డు ప్రసాదం అందించి అభినందనలు తెలిపారు.



# అర్హులందరికీ పింఛన్లు



పిఠాపురం, జనవరి 3, ప్రభాతవార్త : అర్హత ఉన్న ప్రతి పేదవాడికి పెన్షన్లు అందించడం జరుగుతుందని పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయం వద్ద పెంచన్ల పెంపు వారోత్సవాల కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గండేపల్లి సూర్యవతి, కో ఆప్షన్ సభ్యులు గండేపల్లి సత్య వెంకట రామారావు( బాబి) అధ్యక్షతన ప్రారంభించారు. తొలిత కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు గండేపల్లి బాబి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వృద్ధులకు వితంతువులకు, వికలాంగులకు ఒంటరి మహిళలకు, వివిధ వ్యాధిగ్రస్తులకు చేనేత, చర్మ కార్మికులకు, డప్పు కళాకారులకు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లను 2500 నుండి 2,750 వరకు పెంచిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే చెందుతుందన్నారు. అదేవిధంగా అర్హత ఉన్న ప్రతి పేదవాడికి రాజకీయలతీతంగా కుల మతాలకతీతంగా వర్గాలకతీతంగా వైసీపీకి ఓటు వేసిన వేయకుండా వైయస్సార్ పెన్షన్ కానుక వస్తుందన్నారు. మున్సిపల్ కమిషనర్ మాదాపూర్ రామ్మోహన్ మాట్లాడుతూ పట్టణంలో కొత్తగా 238 పింఛన్లు మంజూరు కాగా మొత్తం 5842 పెన్షన్లను మున్సిపాలిటీ పరిధిలో 30 వార్డులలో అర్హులకు అందిస్తున్నామన్నారు. అనంతరం ఎంపీడీవో ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో 10,820 మందికి పింఛన్లు ఇస్తుండగా కొత్తగా 333 మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో గ్రామ కమిటీలపై ఆధారపడి పెన్షన్లు తీసుకోవాల్సి వచ్చేదని నేడు ఆ పరిస్థితి లేదని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో డిఎల్డిఈఓ పాఠం శెట్టి నారాయణమూర్తి మాట్లాడుతూ గత ప్రభుత్వాల కంటే వైకాపా ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, నేరుగా లబ్ధిదారునికి ఇంటికే వాలంటీర్ ద్వారా అందించడం గొప్ప కార్యక్రమం అన్నారు. ఇలాంటి బృహత్కర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి లబ్ధిదారులందరూ రుణపడి ఉంటారన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ కు అందరూ కృతజ్ఞతలు తెలియజేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే వెన్నెల దొరబాబు మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తారీకున పెన్షన్లు ఇచ్చేందుకు వారోత్సవాలు జరుపుకుంటున్నామని అందులో భాగంగా అభాగ్యలకు అనాధలకు అవ్వ తాతలకు వికలాంగులకు వితంతువులకు అర్హత ఉన్న ప్రతి పేదవాడికి అండగా ఉండేందుకు వైసిపి ప్రభుత్వం ముందడుగు వేసింది అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ గఫలుగా పింఛన్లు పెంచుకోవచ్చారన్నారు. గతంలో ఇస్తున్న 2500 పెన్షన్ను 2,750 పెంచి ప్రతి లబ్ధిదారులకు అందించుతున్నామన్నారు. అదేవిధంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకున్న రెండు మూడు నెలల్లోనే పెన్షన్లు అందించడం సంక్షేమ ఫలాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు పెన్షన్లను పంచిని చేశారు. కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు బొజ్జ పెదకాపు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ లు కొత్తపల్లి పద్మ, పశ్చిమల్ల జ్యోతి, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, నాయకులు కొప్పన శివనాథ్, వర్ధినిడి సుజాత, కొత్తపల్లి సత్యనారాయణ బుజ్జి ఉలవల భూషణం, పశ్చిమల అప్పలరాజు, బాలపల్లి రాంబాబు, ఆగంటి ప్రభాకర్ రావు, వజ్రపు వీరేష్, బత్తిన రాజశేఖర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అలరించిన చిన్నారుల కూచిపూడి నాట్య ప్రదర్శన



కొత్తపేట జనవరి 3, ప్రభాతవార్త : వైకుంఠ ముక్కోటి ఏకాదశి సందర్భంగా వానపల్లి సంత మార్కెట్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారతీయ సాంప్రదాయ నృత్య ప్రదర్శన లో ది వెంకట్రాయ నాట్య కళాబృందం రాజమండ్రి వారి ఆధ్వర్యంలో గురువు కోలా రాము అధ్యక్షతన చిన్నారులు వినయ్, లాస్యవీరఅమృతవల్లి, తేజశ్రీ , వేద, తీర్థశ్రీ, తనూష, శివాని మహేశ్వరి, వాగ్దేవి, కావ్య, రాజి, శ్రావణి తదితరులు సాంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు అనంతరం గ్రామ ప్రజలు దేవాలయ కమిటీ సభ్యులు గురువు కోలా రాము, చిన్నారులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.



# కేంద్రం ఇచ్చిన రిజర్వేషన్లను అమలు చేయాలి

సఖినేటిపల్లి,జనవరి 3,ప్రభాత వార్త: కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా కాపులుకి కల్పించిన 5% శాతం రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఉదాశీనంగా వ్యవహరిస్తుందని రాష్ట్ర బిజెపి కో-ఆపరేటివ్ సెల్ డైరెక్టర్ మాలే శ్రీనివాస నగేష్ ఒక కార్యక్రమంలో విమర్శించారు. దీనిపై మాట్లాడే కాపు నాయకులపై అక్రమకేసులు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాపులు పేరుతో మంత్రి పదవులు పొందిన వారు రిజర్వేషన్ గురించి మాట్లాడటంలేదని,ఒకవేల మాట్లాడితే మంత్రి పదవులు నుంచి తప్పిస్తారనే భయాందోళనలకు గురి అవుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కాపులకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

# వెంకన్న ఆలయం లో వైకుంఠ ఏకాదశి వేడుకలు



ఆత్రేయపురం, జనవరి 3( ప్రభాతవార్త ) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారిని వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ విప్,పి యు సి చైర్మన్, కొత్తపేట ఎమ్మెల్యే చి ర్ల జగ్గిరెడ్డి దంపతులు,కుటుంబ సభ్యులు, ఆ లయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా స్వామివారి ఆలయాన్ని పూలతో చూడముచ్చటగా అలంకరించారు. ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, ఆలయ అర్చకులు సిబ్బంది ఎమ్మెల్యే చి ర్ల జగ్గి రెడ్డికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామిని దర్శించిన అనంతరం ఆశీస్సులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన కార్యక్రమాలలో వైయస్ఆర్సీపీ అధికార ప్రతినిధి మేడపాటి శ్రీనివాసరెడ్డి (ఎం ఎస్ ఆర్ )ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, మెర్ల వెంకటేశ్వరరావు, రెడ్డి చంటి రవిదేవి, మన్యం భాను, ఏపుగంటి కనకారావు, శనగల సత్యనారాయణ, రొట్టె రాజబాబు, ఆలయ పర్యవేక్షకులు ఎం రాధాకృష్ణ, శ్రీదేవి, సిబ్బంది రామానుజన్, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు. కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయంలో ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శించు కుంటున్న చిర్ల జగ్గిరెడ్డి దంపతులు.

# బాలికల పాఠశాలలో త్రాచుపాము హల్ చల్..



ముమ్మిడివరం, జనవరి 3, (ప్రభాత వార్త) : ముమ్మిడివరం మండలం జిల్లా ప్రజా పరిషత్ బాలికల హైస్కూల్‌లో మంగళవారం త్రాచుపాము హల్ చల్ చేసింది. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థినీలు భయభ్రాంతులకు గురయ్యారు. త్రాచుపాము పాఠశాలలోకి వెళ్ళిన విషయాన్ని స్నేక్ క్యాచర్ గణేష్ వర్మకు సమాచారం అందించారు. దాంతో ఆయన ముమ్మిడివరం పాఠశాలకు చేరుకుని త్రాచుపామును ఎంతో చాకచక్యంగా పట్టుకున్నారు. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థినీలు ఊపిరి పీల్చుకున్నారు.

# ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు...



యానాం జనవరి 3, ప్రభాత వార్త : యానాం నియోజకవర్గం యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కు పలువురు అధికారులు, అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రజాపనుల శాఖ అధికారులు మంగళవారం ఆయన నివాసంలో ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర కేకును ఎమ్మెల్యే కట్ చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కరరావు, అమీర్ హుస్సేన్, కాళ్ల నాగరాజు తదితరులు ఉన్నారు. యానాం మున్సిపల్ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఖండవల్లి రామకృష్ణ, ఎలక్ట్రసిటీ ఏఈ గా బాధ్యతలు చేపట్టిన లంక కృష్ణారావు,పలువురు నాయకులు, అభిమానులు తదితరులు ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


# లాస్ ఏంజిల్స్‌లో గోల్డెన్ గ్లోబ్ అవార్డ్స్ ఈవెంట్‌కు మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్

సెన్సేషనల్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన ఫిక్షనల్ పీరియాడిక్ విజువల్ వండర్ ఆర్ఆర్ఆర్ ఇంటర్నేషనల్ రేంజ్ ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు అందుకున్న



ఈచిత్రం అవార్డులను సైతం సొంతం చేసుకుంది.. అదే క్రమంలో ప్రతిష్టాత్మకమైన గోల్డెన్ గ్లోబ్ అవార్డులో బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరి కింద నాటు నాటు సాంగ్.... అలాగే బెస్ట్ నాన్ ఇంగ్లీషు లాంగ్వేజ్ ఫిల్మ్ కేటగిరీలో నామినేట్ అయ్యింది.. ఆర్ఆర్ఆర్ సినిమాలో మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పాత్రలో నటించిన సంగతి తెలిసిందే.. ఆర్ఆర్ఆర్ సినిమా బ్లాక్‌బస్టర్ సాధించిన 202లో చరణ్‌కు మంచి మెమోరబుల్ ఎక్స్ పీరియన్స్‌ను నిలపటమే కాకుండా 2023 ప్రారంభానికి మంచి ఉత్సాహాన్ని ఇచ్చింది.. కాబట్టి రామ్‌చరణ్., ఎస్ఎస్ రాజమౌళి , జూనియర్ ఎన్టీఆర్‌తో కలిసి లాస్ ఏంజిల్స్‌లో జరగనున్న గోల్డెన్ గ్లోబ్ అవార్డుల కార్యక్రమానికి హాజరుకానున్నారు.. ఆర్ఆర్ఆర్ లోగో ఉనన బ్లాక్ కలర్ రాయల్ షూట్ వేసుకున్న స్టైలిష్ లుక్ ఉన్న ఫొటోను కూడ రామ్‌చరణ్ తన సోషల్‌మీడియాలో షేర్ చేశారు. ఈ గోల్డెన్ గ్లోబ్ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి కొన్ని రోజులే ఉండటంతో తెలుగు ప్రేక్షకుల్లో ఓ ఉత్కంఠ నెలకొంది.. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ఆర్ ప్రెస్టీజియస్ అవార్డులను దక్కించుకుంటుందని ఎంటైర్ ఇండియా ఎదురుచూస్తోంది.. ఏటా ఎంతో ప్రెస్టీజీయస్‌గా జరిగే ఆస్కార్ అవార్డులకు ఈ గోల్డెన్ గ్లోబ్ అవార్డులను కర్టన్ రైజర్‌గా పరిగణలోకి తీసుకుంటారు.. కాబట్టి ఆర్ఆర్ఆర్ ఎంపికైన ఇదే అవార్డుల కేటగిరీలను మార్చిలో జరగబోయే అకాడమీ అవార్డుల్లోనూ గెలుచుకుంటుందని అందుకు ఇది ఓ హిట్ అని అనుకోవచ్చు..త్వరలోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగబోయే 80వ గోల్డెన్ గ్లోబ్ అవార్డుల కార్య క్రమంలో ఆర్ఆర్ఆర్ టీంతోపాటు సినీ తారా లోకమంతా హాజరై ప్రేక్షకులకు కనువిందుచేయనుంది.

**దళపతి విజయ్, ప్రముఖ దర్శకుడు వంశీ పైడిపల్లి భారీ అంచనాల చిత్రం వారసుడు, తెలుగు, తమిళ భాషల్లో సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల కానుంది.. విజయ్ సరసన నేషనల్ క్రష్ రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, పివిపి సినిమా పతాకాలపై ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, పరమ్ వి.పొట్లూరి, పెరల్ వి.పొట్లూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో ప్రముఖ హీరో శ్రీకాంత్ కీలకపాత్రలో నటస్తున్నారు. ఈసందర్భంగా శ్రీకాంత్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**



## అదే హ్యాపీ సంక్రాంతి

'వారసుడు' ఒక పండగలా ఉంటుంది: శ్రీకాంత్

**విజయ్ 'వారసుడు' సినిమాతో మీ జర్నీ ఎలా మొదలైంది.? సినిమా ఎలా ఉండబోతోంది?**

నా కెరీర్‌లో తమిళ సినిమా చేయటం ఇదే తొలిసారి, దర్శకుడు వంశీ పైడిపల్లి వారసుడు కథ చెప్పారు. ఇందులో విజయ్‌కి బ్రదర్‌గా కన్పిస్తా.. చాలాకీలకమైన పాత్ర ఇది. వారసుడు అవుడ్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.. అద్భుతమైన హ్యూమస్ ఎమోషన్స్ ఉంటాయి. సినిమా ఒక దృశ్యకావ్యంగా ఉంటుంది.. విజువల్స్ అద్భుతంగా ఉంటాయి. తెలుగు, తమిళ రెండు భాషల్లో చేసినప్పటికీ ఇది పక్కా తెలుగు సినిమాలాగే ఉంటుంది. రష్మిక, జయసుధగారు, నేను, కిక్ శ్యామ్, శరత్ కుమార్, సంగీత ప్రభు ఇలా అందరం తెలుగులో సినిమాలు చేసిన వారే ఉండటంతో ఇది పూర్తి తెలుగు నేటివిటీ ఉన్న సినిమాగా ఉంటుంది

**ఇందులో మీది పాజిటివ్ క్యారెక్టరా? నెగిటివ్ నా?**

బ్రదర్స్ మధ్య జరిగే ఎమోషన్స్ ఇందులో ఉంటాయి.. వారి మధ్య ఎలాంటి పరిస్థితులు ఉంటాయో.. అన్నీ చక్కగా ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది.. వంశీ పైడిపల్లి సినిమాల్లో గ్రేట్ ఎమోషన్స్ ఉంటాయి. ఈసినిమా చేయటం చాలా ఆనందంగా ఉంది.. విజయ్‌కు అద్భుతమైన క్రేజ్ ఉంది.. ఈ మధ్యకాలంలో ఆయన కూడా ఫ్యామిలీ సినిమాలు చేయలేదు.. దర్శకుడు అద్భుతమైన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వారసుడు చిత్రాన్ని తెరకెక్కించారు.. ఇందులో నా పాత్ర మొదటి నుంచి చివరి వరకు ఉంటుంది. విజయ్‌లాంటి స్టార్ హీరోతో ఒక మంచి సినిమాతో తమిళంలోకి అడుగుపెట్టినందుకు చాలా ఆనందంగాఉంది.



**అఖండ తర్వాత డిఫరెంట్‌గా ఉండాలని ఈపాత్ర చేశాను.. అలాంగే శంకర్‌గారి రామ్‌చరణ్ సినిమా చేస్తున్నాను. అందులో మరో డిఫరెంట్ క్యారెక్టర్.. డిఫరెంట్ క్యారెక్టర్ చేయాలనే ఆలోచన ఉంది..**

**విజయ్‌లో ఎలాంటి ప్రత్యేకతలు గమనించారు?**

ఇంతకుముందు కొన్నివేడుకల్లో కలిశాను.. కలిసి పనిచేయటం ఇదే తొలిసారి.. విజయ్ చాలా సైలెంట్‌గా ఉంటారు. ఎక్కువగా మాట్లాడరు. క్యారీవాన్ వాడరు.. సెల్‌ఫోన్ దగ్గర ఉండదు. ఒకసారి సెట్‌లో అడుగుపెడితే ప్యాకప్ చెప్పినంతవరకూ అక్కడ నుంచి కదలరు.. చాలా అంకితభావంతో పనిచేస్తారు.

**'వారసుడు' సంక్రాంతికి వచ్చే సినిమాలకు పోటీ అంటున్నారు?**

ఇపుడు సినిమాలన్నీ పాన్‌ఇండియాలా అయిపోయాయి.. మన తెలుగు సినిమాలు కూడ అక్కడ హిట్స్ కొడుతున్నాయి.. సంక్రాంతి సినిమాల పండగ కూడ.. అన్ని సినిమాలను ప్రేక్షకులు ఆదరిస్తారు. వారసుడు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.. పండగకి పండగ లాంటి సినిమా.

**మీకు, విజయ్ మధ్య సెంటిమెంట్, ఎమోషన్స్, పోటాపోటీ సీన్స్ ఉన్నాయా?**

ఉన్నాయి.. ఒక ఫ్యామిలీలో అన్నదమ్ముల మధ్య ఎలాంటి పరిస్థితులు , గొడవలు ఉంటాయో అలాంటి సీన్స్ ఉంటాయి.

**డైరెక్టర్ వంశీపైడిపల్లితో పనిచేయటం ఎలా అన్పించింది?**

వంశీ పైడిపల్లి చాలా క్లారిటీతో ఉన్న దర్శకుడు.. ఫిల్మ్ మేకింగ్‌లో చాలా పర్ఫెక్షన్ ఉంటుంది. ఎక్కడా రాజీపడకుండా తీస్తారు.

**'అఖండ' లో విలన్‌గా చేసిన తర్వాత మళ్లీ ఇపుడు ఫ్యామిలీ రోల్ చేస్తున్నారు.. ముున్ముందు ఇలాంటి పాత్రలు చేయటానికి ఆసక్తి చూపిస్తారా?**

అఖండ తర్వాత డిఫరెంట్‌గా ఉండాలని ఈపాత్ర చేశాను.. అలాంగే శంకర్‌గారి రామ్‌చరణ్ సినిమా చేస్తున్నాను. అందులో మరో డిఫరెంట్ క్యారెక్టర్.. డిఫరెంట్ క్యారెక్టర్ చేయాలనే ఆలోచన ఉంది.. కథ, క్యారెక్టర్ నచ్చితే కచ్చితంగా చేస్తాను.

**సంక్రాంతిని ఎలా సెలబ్రేట్ చేసుకుంటారు?**

సినిమాలు రిలీజ్ అవుతున్నాయి.. అన్నిసినిమాలు బాగా ఆడాలి.. అదే హ్యాపీ సంక్రాంతి



## గ్లామర్ రేంజ్ తగ్గేదేలే!

అందాల భామ రకుల్ ప్రీత్‌సింగ్.. ఒకవైపుసినిమాలు మరోవైపు ఫొటో షూట్స్‌తో ఫ్యాన్స్‌కు నిత్యం అందాల విందు వడ్డిస్తూ వస్తున్న సంగతి తెలిసిందే.. తన సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా ఎప్పటికప్పుడు అందంతో అట్రాక్ట్ చేసే ప్రయత్నం విదితమే.. ఇటీవల రకుల్ బీచ్‌లో ఎంజాయ్ చేస్తూ అందమైన ఫొటోలకు ఫోజులిచ్చింది. ఆ ఫొటోలను ఒకింత ఘాటుగానే అభిమానులతో పంచుకుంది.. అని స్టిల్స్ చాలా నాచురల్‌గా బ్యూటిఫుల్‌గా ఉన్నాయని కొందరునెటిజన్లు పాజిటివ్‌గానే స్పందిస్తున్నారు. అమ్మడు రేంజ్ అసలు ఏమాత్రం తగ్గలేదని అంటున్నారు. కెరీర్ పరంగాచూస్తూ రొటీన్‌గా కాకుండా కాస్త భిన్నమైన కథలను ఎంపిక చేసుకునే ప్రయత్నంలో ఉంది.. సక్సెస్‌లు, ఫెయిల్యూర్స్‌తో సంబంధం లేకుండా వరుసగా ప్రాజెక్టులను ఒకేచేస్తోంది. ఇదిలా ఉంటే అమ్మడు పూర్తిగా బాలీవుడ్‌కు పరిమితం అయ్యిందనే టాక్ కూడ విన్పిస్తోంది.

## సందీప్ కిషన్ మూవీ 'మైఖేల్'



ప్రామిసింగ్ హీరో సందీప్ కిషన్ తొలిసారి పాన్ ఇండియా చిత్రం మైఖేల్... రంజిత్ జయకోడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం పోస్టర్లు, టీజర్, ఇటీవల విడుదలై క్యూరియాసిటీని పెంచాయి.. సామ్ సిఎస్ సంగీతం అందించారు. తాజాగా చిత్రం విడుదల తేదీని మేకర్స్ ప్రకటిం చారు.. మైఖేల్ ఫిబ్రవరి 3న ప్రపంచ వ్యాప్తంగాఅనిన సౌత్ ఇండియన్ భాషలతో పాటు హిందీలో గ్రాండ్‌గా విడుదల కానుంది.. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో ప్రధాన నటీనటులందరినీ రా, రస్టిక్ లుక్స్ లో ప్రజెంట్ చేశారు. సందీప్ కిషన్ ముఖంపై గాయాలతో కన్పిస్తుండగా, విజయ్ సేతుపతి సిగరేట్ వెలిగిస్తూ కన్పించారు.. గౌతమ్ మీనన్, దివ్యాంశ కౌశిక్, వరలక్ష్మీశరత్‌కుమార్, వరుణ్ సందేశ్, అనసూయ భరద్వాజ్ కూడ పోస్టర్‌లోకన్పించారు. పోస్టర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది.. ఈచిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, కరణ్ సి ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి కలిసి భారీస్థాయిలో నిర్మిస్తున్నాయి.. ఇది ప్రముఖ డిస్ట్రిబ్యూటర్‌భరత్ చౌదరి, పుస్కూర్ రామ్మోహనరావు జాయింట్ ప్రొడక్షన్ వెంచర్, నారా యణదాస్ కె.నారంగ్ సమర్పకులుగా ఉన్నారు. స్టార్ డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్ విలన్‌గా నటిస్తున్నారు. వరలక్ష్మీశరత్‌కుమార్, వరుణ్ సందేశ్ కన్పించనున్నారు.


## 'భూతద్ధం భాస్కర్ నారాయణ'

పురుషోత్తం రాజ్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ , స్నే హల్ జంగాల, శశిధర్ కాశి, కార్తీక్ ముదుంబై సంయుక్తంగా మిలి యన్ డ్రీమ్స్ క్రియేషన్స్, మరియు విజయ సరాగ ప్రొడక్షన్స్ బ్యానర్లపై నిర్మించిన చిత్రం భూతద్ధం భాస్కర్ నారాయణ. డిఫరెంట్ కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలను చేస్తున్న యంగ్ హీరోశివ కందుకూరి ఈ సినిమాలో మెయిన్ లీడ్‌గా కన్పించబోతున్నారు. రీసెంట్‌గా ఈ చిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈచిత్రంలో శివ కందుకూరి సరసన రాశీసింగ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఓం నమశ్శివాయ అనే అద్భుతమైన బ్యాగ్రౌండ్ మ్యూజిక్‌తో స్టార్ట్ అయిన ఈ మోషన్ పోస్టర్ ఆసక్తిని రేకెత్తిస్తోంది..ఈచిత్రం ప్రస్తుతం ఎడిటింగ్ పనులు జరుపుకుంటోంది.. ఈచిత్రానికి శ్రీచరణ్ పాకాల, విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది..



## 'మన్మథరాజా' ట్రైలర్ విడుదల


మాక్ కింగ్స్ క్రియేషన్స్ పతాకంపై రోషన్, పూజ డే, అమీక్ష పవర్ హీరో, హీరోయిన్లుగా ఎండి అబిద్ దర్శకత ంలో ఎండి అహ్మద్ ఖాన్ నిర్మించిన చిత్రం మన్మథరాజా.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైన సందర్భంగా చిత్రం యూనిట్ ట్రైలర్ లాంచ్ వేడుకను నిర్వహించింది.. మాజీ ఎమ్మెల్యే నగేష్, అడిషనల్ డిఎస్పీ లక్ష్మణ్‌రావ , తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్, ఎంఎంఎస్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ దుబాయ్ వాజీద , డైరెక్టర్ ప్రసాద్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. అనంతరం అతిథులు మాట్లాడుతూ, ఈచిత్రం ట్రైలర్ చాలా బాగుందన్నారు. నిర్మాత ఎండి అహ్మద్‌ఖాన్ ఇంతకు ముందు చేసిన సినిమాలుహిట్ అయినట్టే ఇపుడు వస్తున్న ఈచిత్రం కూడ బిగ్ హిట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు.. ప్రతాని రామకృష్ణ



గౌడ్ మాట్లాడుతూ, ఈచిత్రం మంచి హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. తాజాగా సినిమా అడెంట్ అనే హాస్పిటల్‌ను ఓపెన్ చేయటం జరిగిందని, అందులో ఇండస్ట్రీలో ఉన్న ప్రతి టెక్నీషియన్స్‌కు కార్డులు ఇస్తామన్నారు. వాటి ద్వారా ఫ్రీ ట్రీట్మెంట్ ఇపి ్పస్తామన్నారు. దీన్నిఅందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత ఎండి అహ్మద్ ఖాన్, చిత్ర దర్శకుడు అబిద్, సంగీత దర్శకుడు త్రినాధ్ తదితరులు మాట్లాడారు.

## 'అల్లరి' నరేష్ 'ఉగ్రం'

'అల్లరి' నరేష్ హీరోగా విజయ్ కనకమేడల దర్శకత్వంలో రూపొందుతున్నచిత్రం ఉగ్రం.. నాంది వంటి సూపర్‌హిట్ తర్వాత ఈ ఇద్దరి క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్నరెండో చిత్రమిది.. ఇందులో అల్లరి నరేష్ ఫెరోషియస్ పాత్రలో కన్పించనున్నారు. ఈసినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది.. ఒక స్పెషల్ గ్లింప్స్ ద్వారా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటిం చారు.ఆ వీడియోలో నరేష్ బైక్ నడుపుతూ ఇంటెన్స్‌గా కన్పించారు.. బైక్‌ను ఆపి తుపాకీ తీసుకుని గట్టిగా అరుస్తూ ఎవరినో కాల్చటం ఆసక్తికరంగా ఉంది. వీడియో చివల్లో ఏప్రిల్ 14న విడుదల తేదీని ప్రకటించారు. నరేష్ తన తుపాకీని ఒకరిపై గురిపెట్టిన పోస్టర్‌ను కూడ విడుదల చేశారు.. వీడియో, పోస్టర్ నరేష్ పాత్ర యొక్క వైల్డ్ క్యారెక్టర్‌ను తెలియజేస్తున్నాయి.. షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది, ప్రొడక్షన్ నెం5గా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈసినిమాలో అల్లరి నరేష్ సరసన మిర్నా హీరోయిన్‌గా నటిస్తోంది. కొందరు ప్రముఖ నటీనటులు సినిమాలో నటిస్తున్నారు.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు..




## నవ్వుతోనే ఫొటోకు సగం అందం!

'మహానటి' కీర్తి సురేష్ అందమైన నవ్వుతో ముకుర్రాళ్లను చూపుతిప్పుకోనివ్వదనే సంగతి విదితమే. కెరీర్‌లో ఆమె రేంజ్ పెరుగుతున్నకొద్దీ గ్లామర్ డోస్‌ను కూడ అంతే మొత్తం పెంచుతూ ఉందనే టాక్ ఉంది.. మహానటి చిత్రం తర్వాత పలు లేడీ ఓరియెంటెడ్ మూవీస్‌లో నటించి ప్రేక్షకుల, అభిమానుల మెప్పు పొందింది.. సినిమా సినిమాకు ఈ బ్యూటీరేంజ్ పెరుగుతూ వస్తోంది. అంతేకాదు అడపాదడపా ఫ్యాషన్ షో ఈవెంట్స్‌లో అందాల విందు వడ్డిస్తూనే ఉంది. తాజాగా ఆమె న్యూఇయర్ సెలబ్రేషన్స్‌ను విదేశాల్లోజరుపుకుందని తెలుస్తోంది..దీనికి సంబంధించిన కొన్ని ఫొటోలువైరల్‌అయ్యాయి.. ఆమె నవ్వుతోనే ఆ ఫొటోకు సగం అందం వచ్చేసిందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. కెరీర్ పరంగా చూస్తే ప్రస్తుతం ఈ అమ్మడిచేతిలో చాలా సినిమాలున్నాయి. నాచురల్‌స్టార్ నాని మూవీ 'దసరా' రిలీజ్‌కు రెడీ అయ్యింది..



## చండీఘర్ చిన్నోడు... తెలుగు తెరకు సరికొత్త యంగ్ విలన్

సినిమా పరిధి ఇపుడు బాగా పెరిగింది.. తెలుగు సినిమా, ఇపుడు ఇండియన్ సినిమాగా ఎదిగింది.. దీంతో పలు భాషల నటీనటులు తెలుగు సినిమాల్లో నటించి ప్రేక్షకుల అభిమానం పొందాలని , మంచి పేరు తెచ్చుకోవాలని ఎంతో ఉత్సాహం చూపిస్తు న్నారు.. ఆ కోవలో తెలుగు సినిమాల్లో నటుడిగా తన అదృష్టాన్ని పరీక్షించుకోవటానికి వచ్చారు పంజాబీ పోరడు ప్రీత్ షేర్ గిల్. పంజాబ్ యూనివర్సిటీ నుంచి థియేటర్ ఆర్ట్స్‌లో ఎంఎ పట్టా పొందారు.. వార్నింగ్, ఎక్కో మీక్కే, నిడర్, ఖిడారి అనే నాలుగు పంజాబీ సినిమాల్లో యంగ్ విలన్‌గా నటించారు. అంతేకాదు రంగ స్థలం మీద 25 పంజాబీ నాటికలు, నాటకాలోల నటించి మంచి నటుడిగా పేరతెచ్చుకు న్నారు.. మిక్స్డ్ మార్షల్ ఆర్ట్స్‌లో జాతీయస్థాయిలోరెండు మెడల్స్ సంపాదించారాయన.. ఈ చండీఘర్ చిన్నోడికి కరాటేలో కూడప్రవేశం ఉంది.. ఇలా నటన, ఫైట్స్‌లో చక్కని శిక్షణ పొంది తనకు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవటానికి రెడీ అయ్యాడరు.. ప్రస్తుతం మదర్ ల్యాండ్ అనే వెబ్‌సిరీస్, ఒక హిందీ సినిమాలో నటిస్తున్న ప్రీత్ గిల్ తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు హైదరాబాద్ తెలుగు సినిమా రంగానికి వచ్చారు.. పలువురు దర్శకులను కలిశారాయన. దీంతో పలువురు దర్శక,నిర్మాతలు ప్రీత్ గిల్‌కు తమ సినిమాల్లో మంచి పాత్ర ఇవ్వటానికి సుముఖత వ్యక్తం చేశారు. తనకు ఇచ్చిన పాత్రకు తన నటనతో పూర్తిన్యాయంచేస్తానని ప్రీత్ గిల్ పేర్కొన్నారు.



## ఆంధ్ర, కర్ణాటక సరిహద్దుల్లో ఎమకథ: 'లవ్‌రెడ్డి'



గీతాన్స్ ప్రొడక్షన్స్,సెహెరి స్టూడియో, ఎమ్జీఆర్ ఫిలిమ్స్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం లవ్‌రెడ్డి. అంజన్ రామచంద్ర, శ్రావణి రెడ్డి హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఆంధ్ర, కర్ణాటక సరిహద్దుప్రాంతంలో జరిగే స్వచ్ఛమైన ప్రేమకథగా తెరకెక్కుతున్న ఈచిత్రంతో స్మరన్ రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతు న్నారు. హేమలతారెడ్డి, మదన్‌గోపాల్ రెడ్డి, ప్రభంజనం రెడ్డి, నాగ రాజు బీరప్ప సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. ఈచిత్రం గ్లిమ్స్‌ను దర్శకుడు ప్రశాంత్ వర్మ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. లవ్‌రెడ్డి గ్లిమ్స్ చాలా ఫ్రెష్‌గా ఉందన్నారు. నాకు కూడ ఒక లవ్ స్టోరీ చేయాలని అన్పిస్తోందన్నారు.. ఈ గ్లిమ్స్ చూస్తుంటే యంగ్ టీం కలిసి చేస్తున్న ఈసినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. డైరెక్టర్ స్మరణ్ మాట్లా డుతూ, ఒక స్వచ్ఛమైన ప్రేమకథ లవ్‌రెడ్డి అన్నారు. అన్నిసెక్షన్ ఆడియెన్స్‌కు కనెక్ట్ అయ్యేలా ఈసినిమా ఉంటుందన్నారు.. త్వరలో టీజర్ రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామన్నారు. ఈసినిమాకు సపోర్ట్‌చేస్తున్న నిర్మాతలకు, ఇతర టెక్నీషియన్లకు ముఖ్యంగా హీరో అంజన్ రామచంద్రకు కృతజ్ఞుతలు అని అన్నారు. హీరో అంజన్ రామచంద్ర మాట్లాడుతూ, లవ్‌రెడ్డి టైటిల్ లోగోను నందమూరి బాలకృష్ణగారు ఆవిష్కరించారని అన్నారు.సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. దర్శకుడు స్మరన్ కథను నడిపిన విధానం బాగుందన్నారు. ఒక మంచిసినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

# హిట్లర్‌ను తలపిస్తున్న జగన్ పాలన

## టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**నెల్లూరు జనవరి 3, ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్య అనంతరం ఎక్కడా లేనివిధంగా కొత్త కొత్త నిబంధనలతో జగన్ పరిపాలన హిట్లర్ పరిపాలనను తలపిస్తోందని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి బుధవారం ఒ ప్రకటనలో ఆరోపించారు. రోడ్లపై ర్యాలీలు, నిరసనలు, సభలు నిర్వహించకూడదని ఇలాంటి ఉత్తర్వులు గతంలో ఎక్కడా లేవన్నారు. అప్పట్లో గాంధీ మహాత్ముడు చేసిన పోరాటాలన్నీ రోడ్లపైనే జరిగాయన్నారు. ఇటీవల గుజరాత్ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఓటేసిన తర్వాత సెక్యూరిటీని పక్కన పెట్టి వేలాదిమంది ప్రజలతో కలిసి రోడ్డుపై నడిచారని గుర్తుచేశారు. జగన్ ప్రభుత్వం రోడ్లపై నిరసన, ధర్నా, సభలు నిర్వహించకూడదని జీవోని ఆయన పత్రికలో ప్రకటించడం దుర్మార్గమన్నారు. మీ ఇష్టమొచ్చినట్లు ఉత్తర్వులు ఇవ్వడానికి నువ్వు రచించిన రాజ్యాంగం కాదని ఆయన విమర్శించారు. గుంటూరు ఘటన దురదృష్టకరమని, ఘటన జరిగిన 10 నిమిషాలలో మంత్రి అక్కడకు వెళ్ళాడని, ఇప్పుడు అర్ధరాత్రి ఉత్తర్వులు ఇచ్చారన్నారు. వీటన్నింటి వెనుక వైసీపీ కుట్రలు దాగి ఉన్నాయనే అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఏ నాయకుడైనా ప్రజల మధ్యే తిరుగుతాడన్నారు. జగన్ రోడ్డుపైకి రావాలంటే దుకాణాలు మూసేసి, పరదాలు, బ్యారికేడ్లు, రోప్ పార్టీలతోపాటు బుల్లెట్ ప్రూఫ్ కార్లు ఉండాలన్నారు. చంద్రబాబు, లోకేష్‌లు ఎక్కడికి వెళ్ళినా ప్రజలు బ్రహ్మరథం పడుతుండడంతో ఇలాంటి నీచమైన జీవోలు ఇస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ నేతలకు వస్తున్న స్పందన చూసే అనవసరమైన నిబంధనలు ప్రవేశపెడుతున్నారని దుయ్యబట్టారు. ఈ దేశంలో నిరసనలు తెలపడం, సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించుకునే హక్కు ఏవరికైనా ఉందని ఆయన అన్నారు.



# వైకుంఠద్వార దర్శన ఏర్పాట్లు అద్భుతం

## -శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణా గవర్నర్ తమిళిసై

**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోనికి వైకుంఠద్వార దర్శనాలకు భక్తులకు ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని తెలంగాణారాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తెలిపారు. వైకుంఠ ఏకాదశి , ద్వాదశి పర్వదినాల్లో భక్తులను ఆకట్టుకునేలా పుణ్యక్షేత్రం తిరుమలను, స్వామివారి ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని గవర్నర్ తమిలిసై అభినందించారు. వైకుంఠద్వార దర్శనాల్లో మంగళవారం వైకుంఠ ద్వాదశిన మధ్యాహ్నం తెలంగాణా గవర్నర్ తమిళిసై కుటుంబసభ్యులతో తిరుమలకు చేరుకున్నారు. ఆలయ మహద్వారం వద్ద టిటిడి జెఇఓ వీరబ్రహ్మం,అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలో తొలుత వెంకన్నను దర్శించుకుని, ఆశీస్సులందుకున్నారు. అనంతరం పవిత్రమైన వైకుంఠద్వారంలో దర్శనం చేసుకుని అనుభూతిచెందారు.



# వైకుంఠద్వాదశిన శాస్త్రోక్తంగా చక్రస్నానమహోత్సవం

**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాల్లో భాగంగా రెండవరోజు మంగళవారం ఉదయం వైభవంగా చక్రత్తాళ్వార్‌కు చక్రస్నాన మహోత్సవం జరిగింది. వేకువజామున ఆలయం నుంచి మంగళవాయిద్యాలతో చక్రత్తాళ్వార్ ను ఊరేగింపుగా ఆలయానికి పక్కనేవున్న శ్రీవరాహస్వామి ఆలయంకు ఆనుకుని ఉన్న స్వామిపుష్కరిణి వద్దకు తీసుకువచ్చారు. ఇక్కడ ఆలయ వేదపండితుల వేదమంత్రోచ్ఛరణలతో శ్రీమలయప్పస్వామివారికి ఉభయదేవేరులకు పాలు,పెరుగు, నెయ్యి,తేనె కొబ్బరిజలం ఇత్యాది పవిత్రసుగంధద్రవ్యాలతో ఈ అభిషేకం చేశారు. అనంతరం చక్రస్నా సమయంలో భక్తులు, అర్చకులు, అధికారులు అందరూ పవిత్ర పుణ్యస్నానం చేశారు.

ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, జెఇఓ వీరబ్రహ్మం, అర్చకులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో వడ్డీకాసుల వానికి భారీగా ఆదాయం - రికార్డుస్థాయిలో రూ.7.68కోట్లు

**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** 2023 నూతన ఆంగ్ల సంవత్సరం ఆరంభంలో వడ్డీకాసులవాడి హుండీకి కానుకలు రికార్డుస్థాయిలో చేకూరాయి. ఇదివరకు టిటిడి చరిత్రలోనే నమోదుకాని విధంగా వైకుంఠద్వార దర్శనాల్లో భాగంగా 2023 నూతన ఆంగ్ల సంవత్సరం, జనవరి 2 వైకుంఠ ఏకాదశి పర్వదినాల్లో భారీగా భక్తులు తిరుమలకుచేరుకున్నారు. పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు తరలివచ్చి గోవిందుని ఆశీస్సులందుకుని కానుకలు సమర్పించారు. ఈ నేపథ్యంలో జనవరి 1న ఆంగ్లసంవత్సరం ఆరంభాన 53,101మంది భక్తులు దర్శనం చేసుకోగా కానుకలుగా హుండీలో సమర్పించిన ఆదాయం 7.68కోట్లు లభించింది. కాగా వైకుంఠ ఏకాదశిన వైకుంఠద్వారంలో 69,414మంది భక్తులు దర్శనం చేసుకున్నారు. గత ఏడాదిలో దేవదేవుని ఆదాయం ఏ నెలకు ఆనెల రికార్డులు సృష్టించింది. రెట్టింపవుతున్న భక్తులతో బాటు కానుకలు కూడా భారీగా చేకూరాయి. 1,4416కోట్లు గత ఏడాది హుండీ ఆదాయం లభించిన విషయం విదితమే. తాజాగా తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలోనే ఇదివరకు ఎన్నడూ లేనివిధంగా మొట్టమొదటిసారిగా జనవరి 2న హుండీ ఆదాయం 7.68కోట్లు చేకూరడం విశేషం.



# ఒక్కడు-విశ్వనాథ దృశ్య రూపక చిత్ర స్క్రిప్ట్ ఆవిష్కరణ

**జగ్గయ్యపేట, జనవరి 3, ప్రభాతవార్త :** కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ జీవిత విశేషాలతో పాటు వారి కావ్యాల పాత్రల తీరుతెన్నులతో కూడిన ఒక్కడు-విశ్వనాథ దృశ్య రూపక చిత్ర స్క్రిప్ట్‌ను విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ టిఎల్ఎన్ ఆచార్యులు, కెఆర్ఎల్ నరసింహారావు మంగళవారం ఆవిష్కరించారు. శారదా సాహితీ సమాఖ్య (కోదాడ) అధ్యక్షులు సుశర్మ ఆధ్వర్యంలో పట్టణశివారులోని గాయత్రి కాలనీలోగల అరవిందో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు కెఆర్ఎల్ నరసింహారావు నివాసంలో ఈకార్యక్రమం జరిగింది.

ఈసందర్భంగా సుశర్మ మాట్లాడుతూ విశ్వనాథ-ఒక కల్పవృక్షము అనే దృష్టితో రూపొందుతున్న ఈచిత్రం చరిత్రను, సాహితీ ప్రాభవాన్ని ప్రస్ఫుటింపజేస్తుందన్నారు.

# ప్రపంచానికి ఎంతోమంది మేధావులను అందించిన ఒయు

- రక్షణమంత్రి సాంకేతిక సలహాదారు డా.సతీష్‌రెడ్డి
- ఉస్మానియా వర్సిటీలో ఘనంగా ప్రారంభమైన గ్లోబల్ పూర్వవిద్యార్థుల మీట్



పరిశోధన అవార్డును అందజేస్తున్న డా. సతీష్‌రెడ్డి

**హైదరాబాద్ (తార్నాక), జనవరి 3, ప్రభాతవార్త:** ఉస్మానియా యూని వర్సిటీ అద్భుత ప్రతిభ కలిగిన ఎంతో మంది మేధావులను ప్రపంచానికి అం దించిందని రక్షణ మంత్రి సాంకేతిక సలహాదారు డా.సతీష్‌రెడ్డి పేర్కొ న్నారు. మంగళవారం ఒయులో గ్లోబల్ అలుమ్నీ మీట్ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అధ్యాపకులు, పరిశోధనలను ప్రోత్స హించే ఉద్దేశంతో ఒయు ప్రకటించిన వైస్‌చాన్స్‌లర్ ఉత్తమ పరిశోధనా అవార్డు ప్రదాన కార్యక్రమానికి డా.సతీష్‌రెడ్డి పాల్గొని ఉత్తమ పరిశోధనా అవార్డులను అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఒయు కేంద్రంగా ఎన్నో అంకుర సంస్థలు ఆవిర్భవించాలని ఆకాక్షించారు. ఒయుతో తనకు 35 యేళ్ల అనుబంధం ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ హోదాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు ఉస్మానియా పురోభివృద్ధికి వెన్న ముకగా నిలవాలని కోరారు. మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ సహా కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన విధానాలు శాస్త్ర, సాంకేతిక, పారిశ్రామిక రంగాల్లో వినూత్న మార్పులు తీసుకు వచ్చాయ న్నారు. దీని ఫలితంగా దేశీయ పరిజ్ఞానంతో ఆయుధాలు, యుద్ధ విమానాల తయారీ చేపట్టగలిగామన్నారు. ఉన్నత విద్యా సంస్థల్లో చదివిన 75 శాతం మంది మేధావులు గతంలో విదేశాలకు వలస వెళ్లేవారని, ప్రస్తుతం 75 శాతం మంది తిరిగి భారత్‌కు వస్తున్నారని వెల్లడించారు. 2022 నాటికి 75వేల అంకుర సంస్థలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. గ్లోబల్ అలుమ్నీ ద్వారా ఒయు విసి గ్లోబల్ మైండ్స్‌ను ఒక్కచోటకు చేర్చారని కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌ప్రొ. బీజే రావు అభినందించారు. అధ్యాపకులు భవిష్యత్తు సవాళ్లపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రపంచ విశ్వవిద్యాలయాలకు ఒయు ఏమాత్రం తీసిపోదని టెక్సాస్ విశ్వవిద్యాలయంలోని మెటాస్టాసిస్ రీసర్చ్ సెంటర్ డైరెక్టర్ ప్రొ. రఘు కల్లూరి పేర్కొన్నారు.

# స్త్రీ సాధికారతకు సావిత్రిబాయి పూలే ఎనలేని కృషి

## బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** సమాజంలో అణగారిన వర్గాల కోసం విశేష కృషి చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రి బాయి పూలే చరిత్రలో నిలిచిపోయారని బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ కొనియాడారు. సావిత్రి బాయి పూలే 192వ జయంతి సందర్భంగా మంత్రి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను అనుసరిస్తూ సావిత్రా బాయి పూలే స్త్రీ సాధికారత కోసం ఎనలేని కృషి చేశారని మంత్రి కొనియాడారు. ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం బహుజన సంక్షేమ కోసం విశేష కృషి చేస్తోందన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే పేరున 310 బీసీ గురుకులాలతోపాటు విదేశీ విద్యా స్కాలర్‌సిప్‌ను సైతం అందిస్తున్నామని మంత్రి గంగుల స్పష్టం చేశారు. జనాభాలో అత్యధిక శాతం ఉన్న వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నామని.. పూలే స్ఫూర్తిని ఇంక ముందూ కొనసాగిస్తామని మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు.

### దేశానికి మొదటి క్రాంతిదర్శిని సావిత్రిబాయి పూలే : కూనంనేని

'దేశపు మొదటి చదువులతల్లి క్రాంతి జ్యోతి, సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతిఒక్కరూ ఆచరించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదరిశ కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం మగ్దూమ్ భవన్‌లో సావిత్రి బాయి పూలే జయంతిని సీపీఐ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూనంనేని పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌పి రంగాచార్యులు, సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాష, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి తదితరులు పాల్గొ న్నారు.

# అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపు వ్యవహారంపై మండిపడిన త్రిసభ్యధర్మాసనం

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో పేదలకు ఇళ్ళ స్థలాల కేటాయింపు వ్యవహారంలో ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. రైతులు తాము రాజధాని అభివృద్ధికి ఇచ్చిన భూముల్లో పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడం వలన సామాజిక సమతుల్యత దెబ్బ తింటుందని, మురికివాడలు ఏర్పడే ప్రమాదం ఉందనే వ్యాఖ్యానాల నేపథ్యంలో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసారు. ఇందుకు సంబంధించి కొన్ని అంశాలపై గోప్యతను ఉంచడాన్ని హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం తీవ్ర ఆక్షేపణ తెలిపింది. నచ్చిన ధర్మాసనాన్ని ఎంచుకోవడం(బెంచిహంటింగ్) కోసం ఇలా చేస్తున్నారా ? అంటూ పిటిషనర్లపై మండిపడింది. రాజధాని ప్రాంతంలో ఇతర ప్రాంతాల పేదలకు ఇళ్ళ స్థలాలు కేటాయించేందుకు వీలుగా సీఆర్డీఏ చట్టాన్ని ఏపీ ప్రభుత్వం సవరించింది. ఈ అంశాన్ని పిటిషనర్లు తమ వ్యాఖ్యాల్లో లేవనెత్తారు, అమరావతి రాజధాని సమీకరణ రైతు సమాఖ్య, మరి కొందరు విడి, విడిగా హైకోర్టులో పిటిషన్లు వేసారు. వీటిపై హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం కీలక నిర్ణయం తీసుకుంది. ద్విసభ్య ధర్మాసనం ముందున్న ఆ వ్యాజ్యాలను సైతం తామే విచారిస్తామని త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. ఆ వ్యాజ్యాలను తమ ముందుంచాలని సీజే నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి27కి వాయిదా వేసింది. రాజధాని నగరాన్ని, రాజధాని ప్రాంతాన్ని ఆరు నెలల్లో అభివృద్ధి చేయాలంటూ ఇచ్చిన తీర్పును ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర అధికారులు ఉద్దేశంపూర్వకంగా ఉల్లంఘిస్తున్నారని, వీరి చర్యలను కోర్టు ధిక్కారంగా పరిగణించి. వారిని శిక్షించాలంటూ రాజధాని రైతులు దోనే సాంబశివరావు, తాటి శ్రీనివాసరావు మరి కొందరు దాఖలు చేసిన కోర్టు దిక్కార వ్యాజ్యాలపై విచారణను కుడా ఫిబ్రవరి27కి వాయిదా వేసింది. రాజధాని వ్యవహారంపై సుప్రీం కోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఈ అంశంపై తాము ఇప్పుడు విచారణ జరపడం సబబుకాదని స్పష్టం చేసింది.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, న్యాయమూర్తులు జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు, జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్‌రాయ్‌తో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది.

# నాయకుల అభిప్రాయాలు వేరైనా వైఎస్సార్సీ నాయకుడు జగన్ ఒక్కరే

## వైఎస్సార్సీ పరిశీలకులు, చిత్తూరు జెడ్పీ ఛైర్మెన్ శ్రీనివాసులు

**ఉరవకొండ, జనవరి 3 ప్రభాతవార్త:** పైస్థాయిలో నాయకులు ఎప్పుడూ ఒక్కటవుతారని కిందస్థాయిలో మనం గొడవ పడినపుడు ఒక్కటి కావడానికి గ్రామీణ ప్రాంతాల్లో అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని వైసీపీ పరిశీలకులు, చిత్తూరు జెడీ ్ర ఛైర్మెన్ శ్రీనివాసులు పేర్కొన్నారు. నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ తలారి రంగయ్యల అభిప్రాయాలు వేరుగా ఉన్నా పార్టీ ఒక్కటే, అధినేత ఒక్కరేనని దీన్ని దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరులోగల భగవతి కళ్యాణ మండపంలో జరిగిన సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో విస్తృతస్థాయి సమావేశానికి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అధ్యక్షతన వహించగా ఆయన హాజరై ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మరొకమారు ముఖ్యమంత్రి కావాలంటే ఉరవకొండలో వై.విశ్వేశ్వరరెడ్డి ఎమ్మెల్యే కావడం అవసరమన్నారు. నాయకులు ఎవరిలోనైనా నేను ఎమ్మెల్యే కావాలి, ఎంపీ కావాలని ఆశలు ఉండవచ్చని అయితే పై స్థాయిలో ఉన్నటువంటి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆ విషయాలను, చేర్పులు, మార్పులను చూసుకుంటారన్నారు. గ్రామీణ స్థాయిలో ఉన్నటువంటి మనం వైసీపీ కుటుంబ సభ్యులమని గుర్తుంచుకోవాలన్నారు. మనకు ఏకైక నాయకుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని ఆయన ఆదేశానుసారం పనిచేయాలిందేనని మనం పోట్లాడుకోవాల్సిన అవసరం లేదన్నారు. నాడు తల్లి విజయమ్మతో కలిసి జగన్మోహన్‌రెడ్డి పదవులకు రాజీనామాచేసి కాంగ్రెస్ నుండి బయటకువచ్చి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీను స్థాపించి పార్టీను అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. జగన్మోహన్‌రెడ్డి చెప్పిన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మీపైనే ఉందని ఆయన పేర్కొన్నారు.

# బాలికల చదువుకోసం అవమానాలు, బెదిరింపులు ఎదుర్కొన్న ధీర మహిళ సావిత్రిబాయిపూలే

## ఎస్ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షుడు ఎం సోమేశ్వరరావు

**జగ్గయ్యపేట, జనవరి 3, ప్రభాతవార్త :** మహిళలు చదువుకోవటం, ఉద్యోగం చేయటం, ఆస్తిలో సమానహక్కు కలిగివుండటం అనేవి నిషేధంగావున్న రోజుల్లో బాలికల చదువుకోసం అవమానాలు బెదిరింపులు ఎదుర్కొన్న ధీర మహిళ సావిత్రిబాయిపూలే అంటూ ఎస్ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎం సోమేశ్వరరావు అన్నారు. మంగళవారం సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను జగ్గయ్యపేట పట్టణంలోని జెడ్‌పి బాలికల, బాలుర హైస్కూళ్ళు, వాగ్ధేవి మహిళా కళాశాలల్లో ఎస్ఎఫ్ఐ నాయకులు ఘనంగా నిర్వహించారు.

ఈసందర్భంగా సోమేశ్వరరావు సావిత్రిబాయిపూలే జీవిత విశేషాలను వివరించి ఆమె అందించిన స్ఫూర్తి ప్రతి ఒక్కరికి శిరోధార్యం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్ నాగేశ్వరరావు, ఐద్వా డివిజన్ కార్యదర్శి ఎస్ నాగమణి, హెచ్ఎంలు ఏ మాధవీలత, ఎం వాణి, వాగ్ధేవి ప్రిన్సిపాల్ బుస్సా సురేష్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కె రాజు, ఉపాధ్యాయులు ఏ కృష్ణయ్య, హనుమంతరావు, ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకట్, రాజా, కళ్యాణి, ప్రత్యూష, ఎస్‌సి బాలికల వసతిగృహం వార్డెన్లు పాల్గొన్నారు.



జగ్గయ్యపేట జెడ్‌పి బాలికల హైస్కూలులో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థినులు.

# శాంతి స్థాపనలో భాగస్వాములు కావాలి

## యాదాద్రి భువనగిరి జిల్లా మహదేవపూర్‌లో బ్రహ్మకుమారి సైలెన్స్ రిట్రీట్ సెంటర్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము



**బీబీనగర్, జనవరి 3, ప్రభాతవార్త :** ప్రపంచ శాంతిస్థాపంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మహదేవ్‌పూర్‌లో భాగ్యవిధాతభవన్‌లోని బ్రహ్మకుమారి సైలెన్స్ రిట్రీట్ సెంటర్‌ను రాజస్థాన్ మౌంటబు నుండి వర్చువల్ విధానంలో రాష్ట్రపతి ప్రారంభించారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఉద్ఘాటన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం భారత ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తున్నదన్నారు. ప్రజల్లో ఆధ్యాత్మిక భావన జాగృతి అవుతుందని పేర్కొన్నారు. కరోనా నేపథ్యంలో ప్రపంచ దేశాలకు భారతదేశం ఆదర్శంగా నిలించిందన్నారు. మానసిక ప్రశాంతతకు కేరాఫ్‌గా బ్రహ్మకుమారి నిలయం కేంద్రాలు నిలుస్తున్నాయని అన్నారు. బ్రహ్మకుమారి సైలెన్స్ రిట్రీట్ కేంద్రాలు మానసిక ప్రశాంతతను పెంపొందించడమే కాకుండా మనుషుల్లో ఆధ్యాత్మిక భావాలను పెంపొందిస్తున్నాయని తెలిపారు. ప్రపంచస్థాయిలో పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మాట్లాడుతూ బ్రహ్మకుమారి సంస్థలు ప్రజల్లో శాంతి కలిగించే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. నిశబ్దం అనేది ఒక పవర్‌ఫుల్ ఆయుధమని అన్నారు. రిట్రీట్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన దృశ్యాలను తాను తిలకించానని ఒకచోట పులి, ఆవు బొమ్మలను ఏర్పాటుచేసి అవి నీళ్లు తాగే దృశ్యం తననెంతో ఆకట్టుకుందని, మనుషుల్లో ఒక మంచి భావన కలిగించేందుకు ఏర్పాటు చేసిన ఆ దృశ్యం ద్వారా శాంతి సందేశాన్ని అందించడం అభినందనీయం అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా, బ్రహ్మకుమారీస్ ప్రధాన చీఫ్ అడ్మినిస్ట్రేషన్ దాది రథన్ మోహిని, జైంట్ అడ్మినిస్ట్రేషన్ సంతోష్ దీదీ, ఢిల్లీ ఓంశాంతి రిట్రీట్ సెంటర్ డైరెక్టర్ ఆశ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ఎం.వి భూపాల్‌రెడ్డి, డిసిపి నారాయణరెడ్డి, ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జడ్పీటిసి గోలి ప్రణితా పింగల్‌రెడ్డి, ఎంపిటిసి బీమ్లా నాయక్, సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, ఎన్సిబిసి మాజీ ఛైర్మన్ జస్టిస్ వి.ఈశ్వరయ్య, రిట్రీట్ సెంటర్ ఎస్సార్ బికె రాహుల్, సునీత, వై.బాబ్జి, సరళ, సోమ్, కుల్దీప్, సవిత, శకుంతల, మంజు, సరోజ్, సుధా, నిర్మల, సరళ, రజిని, పుష్ప, లక్ష్మి, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్‌పి ఐఫోన్ హ్యాకింగ్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలి

## బిఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధుల డిమాండ్

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ ఐఫోన్ హ్యాకింగ్ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆపార్టీ అధికార ప్రతినిధులు వెంకటేష్‌చౌహాన్, సాంబశివగౌడ్,అరుణ క్విన్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం బిఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఒక ఐఏఎస్ అధికారిగా పనిచేసిన ప్రవీణ్‌కుమార్ ఫోన్‌ను ట్యాంపరింగ్ చేయడం బాధాకరమన్నారు. గతంలో గవర్నర్ తమిళిసై సైతం తన ఫోన్ హ్యాకింగ్ గురవుతుందనే ఆందోళన వ్యక్తం చేశారని గుర్తుచేశారు.

రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తున్నందుకే ఆర్ఎస్‌పికి భయపడి ఆయన ఫోన్‌ను హ్యాక్ చేస్తుందన్నారు. ఫోన్ హ్యాక్ వెనుక కేంద్ర ప్రభుత్వం ఉందా ? లేక రాష్ట్ర ప్రభుత్వం ఉందా ? అనేది తేల్చాలని డిమాండ్ చేశారు. లిక్కర్ స్కాంలో కెసిఆర్ కూతురు లేనప్పుడు ఫోన్ ఎందుకు పగులగొట్టారో సమాధానం చెప్పాలన్నారు. గోప్యంగా ఉంచాల్సిన సమాచారాన్ని దొంగిలించే కుట్రలు జరుగుతున్నాయని ఎన్నికలు దగ్గర పడ్డప్పుడే ఉద్యోగాల నోటిఫికేషన్లు గుర్తుకువస్తున్నాయని ఆరోపించారు. ప్రజాసమస్యలపై బిఎస్పీ పోరాటం కొనసాగుతుందని వారు పేర్కొన్నారు.

## ఐపిఎల్‌కుముందే 'ముంబయి ఇండియన్స్'కు షాక్

**ముంబయి:** క్యాష్‌రిచ్‌లీగ్ ఐపిఎల్2023 ప్రారంభానికిముందే ముంబయి ఇండియన్స్‌కు షాక్ తగిలింది. మినీవేలంలో భారీ ధరకు కొనుగోలుచేసిన ఆసీస్ ఆల్‌రౌండర్ కామెరూన్‌కు గాయం కావడంతో ఆతడు జట్టులోకి రావడం అనుమానంగానే ఉంది. దక్షిణాఫ్రికాతో ఆడిన టెస్టుసిరీస్‌లో యువ ఆల్‌రౌండర్ గ్రీన్ చేతివేలు విరిగింది. అయినా లెక్కచేయకుండా గ్రీన్ అద్భుతంగా రాణించాడు. మ్యాచ్‌ముగిసిన తర్వాతెక్స్‌రేతీస్తే వేలు ఎముక విరిగిందని తేలింది. ఫిబ్రవరిలో భారత్ వేదికగాజరిగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోను ఆడటం అనుమానమేనని తేలింది. అయితే ఆసిరీస్‌కు గ్రీన్‌కోలుకుంటాడని అంచనా. అనతికాలంలోనే జట్టులో కీలకసభ్యుడిగా ఎదిగిన గ్రీన్‌సేవలు ఈసిరీస్‌లో కీలకం అవుతాయని అందరూ భావించారు.



బిసిసిఐకి తాజాగా రాసిన లేఖలో గ్రీన్ కోలుకొని బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఆడితే తర్వాత కనీసం నాలుగు వారాలపాటు ఆతడు బౌలింగ్‌చేయడానికి వీల్లేదని వైద్యుల సూచనమేరకే ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దీనితో ఒకవేళ ఐపిఎల్‌లో ఆతడు ఆడినా టోర్నీ ఆరంభ దశంలో ఆతడు బౌలింగ్‌చేయడం వీలుపడదు. ఏప్రిల్ 13 తర్వాతమాత్రమే ఆతని బౌలింగ్‌సేవలు అందుబాటులోకి వస్తాయి. బిసిసిఐ సిఇఒ, ఐపిఎల్ సిఒఒ హేమంగ్ అమిన్‌నుంచి అన్ని ఫ్రాంచైజీలకు ఇమెయిల్ వచ్చింది. క్రికెట్ ఆస్ట్రేలియా అందించిన సమాచారం మేరకు కామెరనూన్‌గ్రీన్ ఈ టోర్నీమొత్తం అందుబాటులో ఉంటాడు. చఅయితే బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో నాలుగుటెస్టుమ్యాచ్‌ల్లో ఆడితే చివరిటెస్టు పూర్తయిన నాలుగు వారాలు బౌలింగ్ వీలుకాదని చివరి టెస్టుమ్యాచ్ మార్చి 9నుంచి 23వరకూ జరుగుతుందని తెలిపారు. క్రికెట్ ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్‌బోర్డుతోసహా అన్ని బోర్డులు కూడా ఇపుడు ఐపిఎల్‌లో తమ ఆటగాళ్ల వర్క్‌లోడ్‌ను పర్యవేక్షిస్తు కొత్తపాలసీలు తెచ్చాయి. అదేబాటలో బిసిసిఐకూడా నడిచింది.



# కోహ్లీ, రోహిత్‌తోనే వరల్డ్‌కప్ గెలవలేం!

## మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్

**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ,మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీలతోనే ప్రపంచకప్ గెలవలేమని దిగ్గజ ప్లేయర్ కపిల్‌దేవ్ అన్నాడు. ఇద్దరు లేదా ముగ్గురు ఆటగాళ్లపై ఆధారపడితే మెగా టోర్నీలు గెలవడం కష్టమన్నాడు. జట్టులో కనీసం నలుగురునుంచి ఐదుగురు మ్యాచ్ విన్నర్లు ఉండాలని ఆదిశగా టీమిండియా ప్రణాళికలు ఉండాలనిసూచించాడు. ఈ ఏడాది టీమిండియా సొంతగడ్డపై వన్డేప్రపంచకప్ ఆడుతుంటే వచ్చే ఏడాది టి20 ప్రపంచకప్‌సైతం సిద్ధం అవుతోంది. ఈ రెండుమెగా టోర్నీలకు బిసిసిఐ ఇప్పటికే 20 మందిని జట్టుగా కూర్చింది. కోహ్లీ, రోహిత్ లాంటి ఆటగాళ్ల నాయకత్వంలో భారత్ ఐసిసి టోర్నీల్లో దిగినా గడచిన 13 ఏళ్లుగా ఒక్క టైటిల్‌కూడా గెలవలేదు. ఈ క్రమంలోనే ఈసారి ఎలాగైనా విజేతగా నిలవలాని భావిస్తున్న టీమిండియా మేనేజ్‌మెంట్ అందుకు కావాల్సిన కసరత్తులుచేస్తోంది. వచ్చే వరల్డ్‌కప్‌లో గెలవాలంటే కోహ్లీ, రోహిత్‌లాంటి ఆటగాళ్లపై ఆధారపడకూడదని కపిల్ దేవ్‌సూచించాడు. వీరితోపాటు ఇద్దరుముగ్గురిపైనే ఆధారపడితే భారత్‌జట్టు వరల్డ్‌కప్ గెలిచే వీలులేదని కపిల్ స్పష్టంచేసాడు. జట్టులో ఐదారుగురు మ్యాచ్ విన్నర్లు ఉండేటట్లుటీమ్‌ను సిద్ధంచేయాలని మేనేజ్‌మెంట్‌కు సూచించాడు. ఒకవేళ కప్ గెలవాలని అనుకుంటే కోచ్, సెలక్టర్లు, జట్టుమేనేజ్‌మెంట్ కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాలని వ్యక్తిగతప్రయోజనాలుపక్కనపెట్టి జట్టుగురించి ఆలోచించాలని కపిల్‌దేవ్ చెప్పాడు. యువ ఆటగాళ్లతో జట్టును బిల్డప్‌చేయాలని సూచించాడు. ఇక బిసిసిఐ కూడా టి20ల పరంగా సీనియర్లను పక్కనపెట్టింది. హార్దిక్ పాండ్యా లీడర్‌షిప్‌లో యువఆటగాళ్లను పొట్టి ఫార్మాట్‌కు ఎంపికచేస్తోంది. వన్డేల్లోమాత్రం రోహిత్, కోహ్లీ, శిఖర్‌ధావన్ తదితరులు ఇప్పటికీ కీలకంగాఉన్నారు. టాపార్డర్‌లో ఈముగ్గురు కీలకంగాఉన్నారు. వరల్డ్‌కప్ గెలవాలంటే భారత్‌కుజడేజా, బుమ్రాకూడాముఖ్యం కానున్నారు.



## పంత్‌కారులో కిట్స్ అప్పగించిన టీనేజర్స్‌కు ప్రశంసలు

**డెహ్రాడూన్:** రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఉత్తరాఖండ్‌క్రికెటర్ రిషబ్‌పంత్‌ను ప్రమాదంలో రక్షించిన ఇద్దరు యువకులు ఆసుపత్రిలో పంత్‌ను పరామర్శించారు. పంత్‌ను రజత్,నిషూ అనే ఇద్దరు యువకులు డ్రైవర్‌తోపాటు కాపాడి ఆతడి కిట్స్, వస్తువులు, నగదు మొత్తం మంటలనుంచి సురక్షితంగా బయటికి తీసుకువచ్చారు. అంతేకాకుండా వారు స్వాదీనంచేసుకున్న సొమ్మును కూడా పంత్‌కుటుంబసభ్యులకు అందచేసారు. కారుప్రమాదానికి గురైనసమయంలో అక్కడే ఉన్న రజత్‌కుమార్,నిషుకుమార్‌లు వెంటనే స్పందించి కారునుంచి పంత్‌నుబయటకు తీసారు. తర్వాత అక్కడికి వచ్చిన బస్‌డ్రైవర్ సుశీల్‌కుమార్ అంబులెన్స్ ఏర్పాటుచేసి పోలీసులకు ఫోన్‌చేసారు. కారు కాలిపోతున్న సమయంలోక్రికెటర్ వస్తువులు నగదును ఇద్దరూ బయటకు తీసారు. కారునుంచి తీసిన నాలుగువేలను పోలీసులకునిజాయితీగా అందించారు. వీరిద్దరూ డెహ్రాడూన్ మాక్స్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న పంత్‌ను కూడా పరామర్శించారు. వీరి నిజాయితీకి పంత్‌కుటుంబసభ్యులు ఫిదా అయ్యారు.

## ఢిల్లీకేపిటల్స్ డైరెక్టర్‌గా గంగూలీ

### ఐపిఎల్ 2023లోకి బిసిసిఐ మాజీ బాస్ ఎంట్రీ

**న్యూఢిల్లీ:** బిసిసిఐ మాజీ అధ్యక్షుడు టీమిండియా దిగ్గజ మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ మళ్లీ ఐపిఎల్‌లోకి రీ ఎంట్రీ ఇవ్వనున్నాడు. వచ్చే సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్‌కు డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా సేవలందించనున్నాడు. ఇదే విషయమై ఢిల్లీ కేపిటల్స్ అధికారికంగాప్రకటించకపోయినా ఫ్రాంచైజీ వర్గాలు వెల్లడించినట్లు వార్తలు వెలువడ్డాయి. బిసిసిఐఅధ్యక్షుడిగా బాద్యతలు తీసుకోడానికి ముందు సౌరవ్ గంగూలీ ఢిల్లీ కేపిటల్స్‌కు హెడ్‌కోచ్, మెంటార్‌గా బాద్యతలు నిర్వహించాడు. ఇపుడు డైరెక్టర్ ఆఫ్‌క్రికెట్‌గా సేవలందించనున్నాడు. ఢిల్లీకేపిటల్స్ టీమ్‌తోపాటు ఆ ఫ్రాంచైజీకి చెందిన ఐఎల్‌టి20లోని దుబాయ్‌కేపిటల్స్, దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లోని ప్రిటోరియా కేపిటల్స్ టీమ్‌లకు కూడా డైరెక్టర్‌గా వ్యవహరించనున్నాడు. ఆయనతో చర్చలుజరుపుతున్నామని, ఫైనల్ అవుతున్నదని, త్వరలోనే అధికారిక ప్రకటన వస్తుందని మేనేజ్‌మెంట్‌ప్రతినిధి ఒకరు తెలిపారు. ఇపుడు ఇక రికీపాంటింగ్‌కోచింగ్, సౌరవ్‌గంగూలీ గైడెన్స్‌లో ఢిల్లీకేపిటల్స్‌టీమ్ పనిచేస్తుంది. కరోనా విపత్కర పరిస్థితుల్లోను ఐపిఎల్‌ను విజయవంతంగాపూర్తిచేసాడు. ఐపిఎల్ 2020, ఐపిఎల్ 2021, సీజన్లను దుబాయివేదికగా విజయవంతంగాపూర్తిచేసాడు.




2022లో కొత్తఫ్రాంచైజీలు తీసుకొచ్చి 2023: 27 ఐపిఎల్‌ప్రసార హక్కుల అమ్మకంద్వారా వేలకోట్ల ఆదాయాన్ని బిసిసిఐ ఖజానాలో నింపాడు. అయితే జట్టు మార్పులపరంగా గంగూలీ నిర్ణయాలు బెడిసికొట్టడంతో ఆతడిని అధ్యక్షపదవినుంచి తప్పించాల్సివచ్చింది.

## మళ్లీ చేతన్‌శర్మకే సెలక్షన్‌కమిటీ ఛైర్మన్‌గిరీ!



**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్‌లో టీమిండియా ప్రదర్శన పేలవంగా మారడంతో జట్టు ఎంపికపై విమర్శలు వెల్లువెత్తి సెలక్షన్ కమిటీనే మొత్తంమార్చాలని బిసిసిఐ నిర్ణయించింది. తర్వాతజరిగిన న్యూజిలాండ్ సిరీస్‌లోకూడా అర్హత కలిగిన అనేకమంది యువ ఆటగాళ్లకు సెలక్షన్‌కమిటీ ఛాన్స్ ఇవ్వలేదు. దీనితోపదవీకాలంపూర్తికాకముందే బిసిసిఐ సెలక్షన్‌కమిటీపై వేటువేసింది. కొత్త అధ్యక్షుడు రోజర్‌బిన్నీ కఠిననిర్ణయం తీసుకున్నారు. చీఫ్ చేతన్‌శర్మతోసహా మొత్తం కమిటీని రద్దుచేస్తున్నట్లుప్రకటించారు. అయితే బిసిసిఐ ఆశించినస్థాయిలో స్పందన రాకపోవడంతో ఈసారి కూడా చేతన్‌శర్మకే అప్పగించాలని బిసిసిఐ భావిస్తోంది. ఆతనితోపాటు హర్వీందర్‌సింగ్‌కూడా సెలక్షన్ కమిటీలోకొనసాగనున్నాడు. బిసిసిఐ సలహా కమిటీ ఈపదవులకోసం కొందరిని ఇంటర్వ్యూలుచేసింది. వీరిలో చేతన్‌శర్మ, హర్వీందర్‌సింగ్, అమయ్ ఖురేషియా, అజయ్‌రాత్రా, ఎస్‌ఎస్‌దాస్, ఎస్‌శరత్, కానర్ విలియమ్స్ తదితరులున్నారు. ఇంటర్వ్యూల అనంతరం సిఎసి తాము షార్ట్‌లిస్ట్‌చేసిన వారిపేర్లను బిసిసిఐకి అందించింది. చేతన్‌శర్మ స్థానం భర్తీచేయడంలోఫ్రంట్‌రన్నరనిభావించిన వెంకటేశ్‌ప్రసాద్ పేరులేదు. 2020లో చేతన్‌శర్మ నాయకత్వంలో సెలక్షన్ కమిటీ ఏర్పాటయింది. చేతన్‌శర్మ కమిటీని రద్దుచేసినా వచ్చేసారి కూడా ఆతడే సెలక్షన్ కమిటీ ఛీఫ్‌గా ఉండవచ్చన్న అంచనాలు జోరందుకున్నాయి.

# వాణిజ్యం

## యేడాదిలో 10% రూపాయి పతనం

**ముంబై, జనవరి 3:** రూపాయి గతేడాది ఎందుకంతగా పడిపోయిందని ఎన్నో పార్టీల నేతలు విమర్శలు కురిపించారు. నిజానికి మన కరెన్సీ విలువ క్షీణత అన్నది మన ఆర్థిక వ్యవస్థ బలహీనత వల్ల కాదని, కేవలం అమెరికా డాలర్ బలోపేతం కావడం వల్లేనని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా పార్లమెంటులో స్పష్టం చేశారు. అలాగే ఇతర కరెన్సీలతో పోలిస్తే రూపాయి బలపడినట్లు చెప్పారు. ఆసియా కరెన్సీల్లో డాలర్‌తో ఎక్కువగా నష్టపోయింది నమ రూపాయే. ఆర్థిక మంత్రి చెప్పినట్లు డాలర్ బలపడడం ఇందుకు ప్రధాన కారణం. దీనికి తోడు ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం కొనసాగుతోంది. రష్యాపై అమెరికా, యూరప్ దేశాలు ఆంక్షలు విధించడం, ఇంధన సరఫరాలు తగ్గడం, కమోడిటీల ధరలు పెరగడం ఇలాంటి అనిశ్చిత పరిస్థితుల్లో డాలర్‌లోకి పెట్టుబడులు పెరిగాయి. పైగా అమెరికా సెంట్రల్ బ్యాంకు వడ్డీరేట్లను గణనీయంగా పెంచుతూ వస్తోంది. సున్నా నుంచి 4.25 శాతానికి రేట్లు చేరాయి. ఫలితంగా అమెరికా డెట్ మార్కెట్లోకి పెట్టుబడులు కొంత మేర తిరిగి వెళ్లడం సహజం. భారత కేపిటల్ మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. ఒక యేడాదిలో ఇంత పెద్ద మొత్తం వెనక్కి వెళ్లిపోవడం కూడా రికార్డే. గతేడాది చైనా యువాన్, ఫిలిప్పీన్ పెసో, ఇండోనేషియా రూపయా 9శాతం నష్టపోయాయి. దక్షిణ కొరియా వాన్ 7శాతం, మలేషియా రింగిట్ 6శాతం చొప్పున క్షీణించాయి. కానీ మన రూపాయి 10 శాతం నష్టంతో ఓ దశలో 83.20కు పడిపోయింది. రూపాయికి ఇది జీవితకాల కనిష్టస్థాయి. అక్కడి నుంచి కొంత కోలుకుంది. రూపాయి విలువను కాపాడేందుకు ఆర్‌బిఐ కూడా కొంత ప్రయత్నించింది. అందుకే విదేశీ మారకం నిల్వలు 70బిలియన్ డాలర్ల మేర తరిగాయి. తిరిగి ఇప్పుడు ఇవి క్రమంగా పెరుగుతున్నాయి. దీనికి తోడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ కనుక రూపాయి క్షీణత మరింత కాలం కొనసాగదని, డాలర్‌తో 80 వద్ద స్థిరపడుతుందన్నఅంచనాను నిపుణులు వ్యక్తీకరిస్తున్నారు.





## రెండో రోజూ స్టాక్ సూచీలకు లాభాలే

**ముంబై, జనవరి 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ లాభాల్లోనే ముగిసాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు కాసేపటికే కాస్త కోలుకుని లాభాల్లోకి మళ్లాయి. గరిష్టాల వద్ద అమ్మకాల సెగతో మధ్యాహ్నం తిరిగి నష్టాల్లోకి జారుకున్నాయి. మళ్లీ కొనుగోళ్ల మద్దతుతో పుంజుకుని ఇంట్రాడే గరిష్టాలకు చేరాయి. ఇలా రోజంతా ఊగిసలాట మధ్య సాగిన సూచీల పయనం చివరకు సెన్సెక్స్ 126.41 పాయింట్లు లాభపడి 61,294.20 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 35.10 పాయింట్లుపెరిగి 18,232.55 పాయింట్ల వద్ద నిలిచింది. యాక్సిస్ బ్యాంకు, టైటాన్ కంపెనీ, టిసిఎస్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంకు, విప్రో, నెస్లే ఇండియా వంటి షేర్లు పుంజుకున్నాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి, ఏసియన్ పెయింట్స్, టాటా స్టీల్, ఎన్‌టిపిసి, మారుతీ సుజుకీ, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.83 వద్ద నిలిచింది. రిలయన్స్ నావల్ కొనుగోలుకు ఎన్‌సిఎల్‌టి నుంచి అనుమతి లభించిన నేపథ్యంలో స్వాన్ ఎనర్జీ షేరు ధర మంగళవారం 6.55శాతం పెరిగి రూ.331.10వద్ద స్థిరపడింది. జోమాటో సిటిఒ, సహ వ్యవస్థాపకుడు గుంజన్ పాటిదార్ రాజీ నామా చేసిన నేపథ్యంలో సంస్థ షేర్లు 2.49 శాతం క్షీణించి రూ.58.80 వద్ద నిలిచింది.




## అదానీ-అంబానీ మధ్య ఎస్‌కెఎస్ 'పవర్'

**ముంబై, జనవరి 3:** దేశంలో ఏ కంపెనీని కొనాలన్నా, అమ్మాలన్నా అది తప్పకుండా అదానీ, అంబానీలను దాటాల్సిందే అన్నంత పోటీ నడుస్తోంది. రంగం ఏదైనా అవకాశాలను మాత్రం అంబానీ, అదానీలే అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. దిగ్గజ వ్యాపారవేత్తలైన గౌతమ్ అదానీ, ముఖేష్ అంబానీల మధ్య మరో ఆసక్తికర పోటీ నెలకొంది. ఈ రెండు వ్యాపారవేత్తలకు చెందిన కంపెనీలతో సహా మొత్తం ఏడు కంపెనీల ఛత్తీస్‌గఢ్‌కు చెందిన పవర్ కంపెనీ ఎస్‌కెఎస్ పవర్ జనరేషన్ కోసం బిడ్ చేశాయి. ఇదే సమయంలో అంబానీ-అదానీలతో పాటు ప్రభుత్వం కూడా ఈ కంపెనీని దక్కించుకునేందుకు ఆసక్తిచూపుతోంది. బ్యాంకు ఆఫ్ బరోడా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా పవర్ కంపెనీకి రూ.1,890 కోట్లకుపైగా రుణాన్ని అందించాయి. దీనికి ముందు అంబానీ, అదానీలు కూడా ల్యాంకో అమర్‌కంటక్ పవర్ కోసం వేలంలో పోటీపడ్డాయి. బ్యాంకులకు సంబంధించిన మూలాల ప్రకారం మొత్తం ఏడు బిడ్లు వచ్చాయని తెలుస్తోంది. తాజా బిడ్డింగ్ ప్రక్రియలో కంపెనీని దక్కించుకోవడానికి అదానీ, అంబానీ, ఎన్‌టిపిసిలతోపాటు టోరెంట్ పవర్, జిందాల్ పవర్, శారదా ఎనర్జీ అండ్ మినరల్స్, సింగపూర్‌కు చెందిన వాంటేజ్ పాయింట్ అసెట్ మేనేజ్‌మెంట్ కూడా ఎస్‌కెఎస్ జనరేషన్ కంపెనీ కోసం బిడ్ చేశాయి. కంపెనీకి చెందిన 600 మెగావాట్ల బొగ్గు ఆధారిత పవర్ ప్లాంట్ వర్కింగ్ కండిషన్లో ఉంది. దీనిని దక్కించుకునేందుకు మొత్తం 23కంపెనీలు ఆసక్తి చూపాయి. చివరి బిడ్ల సమర్పణకు గడువును బ్యాంకులు ఇప్పనటికి 4 సార్లు పొడిగించాయి. దీన్ని ముందుకు తీసుకెళ్లాలని కొందరు బిడ్డర్లు డిమాండ్ చేయడమే ఇందుకు కారణం. ఎన్‌టిపిసి తన సొంత బోర్డు, ప్రభుత్వం నుంచి అనుమతి పొందడానికి మరింత సమయం అవసరమని పేర్కొంది. ఎస్‌కెఎస్ కార్పొరేట్ దివాలా, పరిష్కార ప్రక్రియ ఏప్రిల్‌లో ప్రారంభమైంది. ప్రభుత్వ యాజమాన్యంలోని ఎన్‌టిపిసి ప్రస్తుతం 300 మెగా వాట్ల సామర్థ్యం ఉన్న రెండు యూనిట్లను నడుపుతోంది. ఆర్థిక సంక్షోభం కారణంగా హాంకాంగ్‌కు చెందిన అగ్రిట్రేడ్ రిసోర్సెస్ కంపెనీ దీన్ని ఆపరేట్ చేయడంలో విఫలమైంది. ఈ కారణంగా విఫలమవడంతో గత యేడాది ప్రారంభంలో కంపెనీని మూసివేయాల్సి వచ్చింది. ఈ పవర్ కంపెనీని అగ్రిట్రేడ్ 2019లో కొనుగోలు చేసింది.



## ఎన్‌డిటివి షేరుకు రూ.48 డివిడెండ్




**న్యూఢిల్లీ, జనవరి 3:** న్యూఢిల్లీ టెలివిజన్ ఓపెన్ ఆఫర్‌లో షేర్లు విక్రయించిన వారికి అదానీ గ్రూప్ గుడ్‌న్యూస్ అందించింది. ఒక్కో షేరుపై రూ.48.65 చొప్పునన చెల్లించనున్నట్లు ప్రకటించింది. ఎన్‌డిటివి వ్యవస్థాపకులు రాధికా, ప్రణయ్ రాయ్‌లకు చెందిన మెజారిటీ వాటాలను ఒక్కో షేరుకు రూ.342.65 చొప్పున చెల్లించి అదానీ గ్రూప్ దక్కించుకున్న విషయం విదితమే. ఇప్పుడు అంతే మొత్తాన్ని ఓపెన్ ఆఫర్‌లో షేర్లు విక్రయించిన వారికి చెల్లించాలని అదానీ గ్రూప్ నిర్ణయించింది. ఎన్‌డిటివిలో రాధికా, ప్రణయ్ రాయ్‌లకు చెందిన 27.26 శాతం వాటాలను ఇటీవల అదానీ గ్రూప్ కొనుగోలు చేసింది. ఇందులో భాగంగా ఒక్కో షేరుకు రూ.342.65 చొప్పున మొత్తం 1.75 కోట్ల విలువైన షేర్లకుగానూ రూ.602.30 కోట్లను రాధికా, ప్రణయ్ రాయ్‌లకు చెల్లించింది. అయితే గతంలో ఎన్‌డిటివిలో 26శాతం వాటాల కొనుగోలు చేసి అదానీ గ్రూప్ ఓపెన్ ఆఫర్ ప్రకటించింది. ఆ సమయంలో ఒక్కో షేరుకు 294 రూపాయల చొప్పున చెల్లించింది. ఓపెన్ ఆఫర్ ధరకు, ప్రమోటర్లకు చెల్లించిన ధరకు మధ్య వ్యత్యాసం ఉండడంతో భవిష్యత్‌లో చిక్కులు తలెత్తకుండా అదనపు చెల్లింపులకు తాజాగా ముందుకొచ్చింది. ఓపెన్ ఆఫర్‌లో దాదాపు 50లక్షలకు పైగా షేర్లను అదానీ గ్రూప్ కొనుగోలు చేసింది.

## చైనాను ఢీ కొడుతున్న టాటా, రిలయన్స్

**చైనా, జనవరి 3:** ప్రపంచ భౌగోళిక రాజకీయాలు, ఇతర ఉద్రిక్తతల నేపథ్యంలో కొన్ని దేశాల కు కంపెనీలు దూరంగా జరుగుతున్నాయి. ఈ నిర్ణయాలు మరికొన్నింటికి అదృష్టాన్ని తెచ్చి పడుతున్నాయి. రెండేళ్ల కిందట చైనా నుంచి చాలా కంపెనీలు వెళ్లిపోవాలని నిర్ణయించిన సమయంలో అవి వియత్నాంను ఎంచుకున్నాయి. దీంతో 2022లో ఆ దేశ జిడిపి 8.02శాతానికి పెరుగుతుందని అంచనా. 1997 తర్వాత ఈ స్థాయి వృద్ధి ఇదే తొలిసారి. ప్రపంచవ్యాప్తంగా టెలికం రంగం చాలా వేగంగా విస్తరిస్తోంది. కొత్త జనరేషన్ హైస్పీడ్ సర్వీసులతో చాలా దేశాలు ముందుకు సాగుతున్నాయి. ఈ క్రమంలో చైనాలో తయారైన టెలికం పరికరాలపై ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత రావడంతో ఈ విభాగంలో భారీ శూన్యత ఏర్పడింది. ఈ నిర్ణయంతో రిక్సన్ భారీ వ్యాపారాన్ని పొందుతోంది. 5జి పరికరాలకు ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకూ డిమాండ్ పెరుగుతోంది. ఈ క్రమంలో డిమాండ్‌కు తగినట్లుగా సరఫరా లేకపోవడంతో, భారత దేశంలో తయారైన 5జి పరికరాలకు గ్లోబల్ మార్కెట్‌లో భారీ అవకాశం ఉంది. టెలికం రంగంలో పెద్ద పోటీగా ఉన్న చైనాకు ప్రపంచం చెక్ పెడుతుండగా ఈ ప్రయాణంలో భారత్‌కు చాలా అవకాశాలు వచ్చాయి. 5జి టెలికం పరికరాల సరఫరా అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు టాటా గ్రూప్, రిలయన్స్ జియో అగ్రగామిగా మారాయి. టాటా గ్రూప్ అభివృద్ధి చేసిన 4జి ఆర్కిటెక్చర్‌ని ఉపయోగించడం ద్వారా బిఎస్‌ఎన్‌ఎల్ మార్కెట్లో తన వేగాన్ని పెంచింది. ఇదే సమయంలో జియో కూడా తన సొంత 5జి సాంకేతికతను మరింతగా అభివృద్ధి చేస్తోంది. చైనాకు ప్రత్యామ్నాయంగా మారేందుకు భారత దేశానికి అమెరికా సహాయం చేయగలదని ప్రొఫెసర్ ఏజే బాల్‌రాజ్ అభిప్రాయపడ్డారు. దేశంలో 4జి నెట్‌వర్క్‌ను ప్రవేశపెట్టడానికి దేశంలోని అతిపెద్ద ఐటి సేవల సంస్థ అయిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌తో బిఎస్‌ఎన్‌ఎల్ ఒప్పందం కుదుర్చుకున్న సంగతి విదితమే. ఈ డీల్ విలువ దాదాపు 16వేల కోట్ల రూపాయలుగా ఉంది. దీని ద్వారా టాటా గ్రూప్ సొంత సాంకేతికతను అభివృద్ధి చేసే పనిలో ఉంది. ఇందుకోసం టాటాలకు చెందిన టిసిఎస్ ప్రభుత్వ సంస్థలైన సి-డాట్, ఐటిఐ 4జి నెట్‌వర్క్, పరికరాలను అభివృద్ధి చేయడానికి కలిసి పనిచేస్తున్నాయి.

## భారత్‌పే సిఇఒ సుహైల్ సమీర్ రాజీనామా

**న్యూఢిల్లీ, జనవరి 3:** ఫిన్ టెక్ దిగ్గజం భారత్‌పేలోని పరిణామాలు మరోసారి చర్చకు దారితీశాయి. గత సంవత్సరం సహ వ్యవస్థాపకుడు అష్నీర్ గ్రోవర్‌ను తొలగించినప్పటి నుంచి కంపెనీ కార్యకలాపాలను పట్టించుకోలేదనే కారణంగా సిఇఒ సుహైల్ సమీర్‌ను తొలగించేందుకు ఆ సంస్థ యాజమాన్యం సిద్ధమైంది. సిఇఒ పదవి నుంచి తప్పించి సమీర్‌కు చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ ఈ పదవిని కట్టబెట్టనుంది. జనవరి 7 నుంచి సిఎఫ్‌ఒ బాధ్యతలు చేపట్టనున్నట్లు భారత్‌పే ప్రకటించింది. ఇక ప్రస్తుత సిఎఫ్‌ఒ నలిన్ నేగీ తాత్కాలిక సిఇఒగా విధులు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా భారత్‌పే బోర్డు ఛైర్మన్ రజనీష్ కుమార్ మాట్లాడుతూ, సమీర్ తన అద్భుతమైన సహకారం అందించినందుకు, వివిధ సవాళ్లను అధిగమించడంలో కంపెనీకి సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నేగి గతేడాది ఆగస్టులో భారత్‌పేలో చేరారు. గతంలో ఆయనకు సుమారు 10 సంవత్సరాల పాటు ఎస్‌బిఐ కార్డ్‌లలో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌గా పని చేసిన అనుభవం ఉంది. భారత్‌పే సంస్థలో గత కొద్దికాలంగా జరుగుతున్న వరుస ఘటనలతో నెలల వ్యవధిలో అనేక మంది సీనియర్ స్థాయి ఉద్యోగులు రాజీనామాలు చేశారు. వారిలో ఇటీవల చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ విజయ్ అగర్వాల్, పోస్ట్‌పే హెడ్ నెహుల్ మెల్హోత్రా, లెండింగ్-కన్స్యూమర్ ప్రొడక్ట్స్ చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ రజత్ జైన్ సహా ముగ్గురు సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు కంపెనీకి రాజీనామా చేశారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.